


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 90, పేజీలు : 12 వెల : 6.50


'మహా' మార్కెట్ కమిటీ ఎన్నికల్లో చతికిలబడ్డ బిఆర్ఎస్

ఎన్సీపి నాయకునికే మహారాష్ట్ర సిఎం పీఠం!

9లో

# ప్రతి పేదకు ఆస్తిహక్కు


- గ్రామ, పట్టణ, నగరప్రాంత పేదలకు సొంతింటి పథకం
- ప్రభుత్వ సహకారంతో ఇళ్ల నిర్మాణం
- ప్రజా దర్బార్ల ద్వారా వినతులు ఇచ్చే అవకాశం : సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆస్తిహక్కును కల్పించాలన్న సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పేదలకు ఉచిత నివేశన స్థలాలు, ఇళ్లు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసింది. పేదలకు అయిదు లక్షల ఇళ్ల నిర్మాణ పూర్తి చేసి అందివ్వనున్నది, ప్రభుత్వ సహకారంతో నిర్మించే ఇళ్లపై వారికే ఆస్తి హక్కు సిఎం జగన్ కల్పిస్తామని తెలిపారు. పేదవాడికి సొంతిల్లు ఉండాలనే సిఎం లక్ష్యం నెరవేరే దిశలో ప్రణాళికయుత్తం పనులు కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే అర్బన్ ప్రాంత పేద, సామాన్య మధ్యతరగతి వర్గాల కుటుంబాలకు సొంత నివేశనస్థలం, ఇంటి సదుపాయాన్ని కల్పించే దిశలో ఎపి ప్రభుత్వం చర్యలను చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో మాదిరిగానే పేద, సామాన్య. మధ్య తరగతి వర్గాలకు ఇళ్ల సదుపాయాలను కాలనీలు నిర్మించాలని భావిస్తోంది.

గ్రామీణ ప్రాంతాల్లో గాని, పట్టణాల్లోగాని గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిత్యం అర్జీలు తీసుకుంటారు. అందులో నివేశనస్థలాలు, ఇళ్ల నిర్మాణం వంటి అంశాలను కీలకంగా తీసుకుంటారు. నిర్దిష్ట కాల వ్యవధిలో ఆ సమస్య పరిష్కరిస్తారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలన్నారు. నిర్ణీత సమయంలోగా ఇంటి పట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదే నన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు. ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్లు కేటాయిస్తామన్నారు. వార్డు/గ్రామ సచివాలయాలు, కాల్ సెంటర్లు, వెబ్ అప్లికేషన్, మొబైల్ యాప్, ప్రజా దర్బార్లు ద్వారా గాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వెబ్‌లింకు ద్వారా 1902 కాల్‌చేసి లేని పక్షంలో గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే ≫2

## కోట్లాది భారతీయులను చేరువ చేసిన 'మన్ కి బాత్'




ప్రజల మనసుల్లోని భావాలు చెప్పే వేదిక

వేలాది లేఖలను చదవగలిగిన ఓ పవిత్ర సందర్భం

మన్ కి బాత్ నాకు ఓ తపస్సు

100వ ఎపిసోడ్‌లో ప్రసంగించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** మన్‌కీబాత్ కార్యక్రమంలో కోట్లాదిమంది సామాన్యులకు చేరువకాగలిగానని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంతో వేలాదిగా వచ్చిన సందేశాలను కూడా చదవగలిగానని, సామాన్యుల మనసులోని మాటలను అర్థంచేసుకోగలిగానని ప్రధానిపేర్కొన్నారు. ప్రతినెలా చివరి ఆదివారం చేపట్టే మన్‌కీబాత్ కార్యక్రమం 100వ ఎపిసోడ్‌లో ప్రధానిమోడీ ప్రసంగించారు. ఈ కార్యక్రమం ప్రారంభం కాకముందువరకూ తనలో ఏదో శూన్యం ఆవహించేదని, మన్ కీ బాత్‌తో అదికాస్తా దూరంఅయ్యాయని, కోట్లాది భారతీయుల మనసులోని భావాలను తెలుసుకోగలిగానని ఆయన అన్నారు. ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, తనవరకూ ఇది ఒక నమ్మకం, విశ్వాసంతో కూడిన పవిత్ర యాత్ర అని పేర్కొన్నారు. మన్‌కీబాత్ ఒక తపస్సులాంటిదని ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తానని అన్నారు. భారతీయుల సానుకూల ధృక్పథం, ప్రజల ఆలోచనా ధోరణుల వేదిక మన్‌కీబాత్ అని అన్నారు. వేలాదిగా వచ్చిన లేఖలే ఇందుకు నిదర్శనమని అన్నారు. కోట్లాది భారతీయుల మనసుల్లోనిమాటకు ప్రతిరూపమే మన్‌కీబాత్ కార్యక్రమమని, వారి మనసుల్లోని ≫2

## చెన్నకేశవ కాదు.. క్యాష్ కేశవ!



ఆదివారం ఎమ్మిగనూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న లోకేష్

వందల ఎకరాలు కబ్జా చేశాడు: బహిరంగ సభలో లోకేష్ ఫైర్

**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు అధికార పార్టీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి కాదు..క్యాష్ కేశవ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ సభలో ఎద్దేవ చేశారు. ఆదివారం నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రం 85వ రోజున ఎమ్మిగనూరులో సాగింది. సాయంత్రం 5గంటలకు వీవర్స్ కాలనీ క్రీడా మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి నాలుగు బ్రాంచ్‌లు ఏర్పాటు చేసుకున్నాడని మొదటి బ్రాంచ్‌లో ఆయనే ఎండి, రెండవ బ్రాంచ్‌లో తన కుమారుడు, మూడవ బ్రాంచ్‌లో తన అల్లుడు, నాలుగవ బ్రాంచ్‌లో తన అనుచరులు ఎండి అని ఆరోపించారు. సామాన్యంగా వయస్సు పెరిగే కొద్ది డబ్బుపై వ్యామోహం తగ్గుతుంది, కాని ఎమ్మెల్యే వయస్సుతో పాటు డబ్బులు కూడ లాగేస్తున్నాడని తెలిపారు. ప్రశాతంగా ఉన్న ఎమ్మిగనూరును భూ కబ్జాలు, కమీషన్లు, దాడులు చేసే ప్రాంతంగా తయారు చేశాడన్నారు. తన సొంత ఊరులో వంద ఎకరాల భూమిని కబ్జా చేసి దోచుకున్నాడని ఆరోపించాడు. ఆదేవిధంగా దేవుడి భూమిని కూడ వదలడం లేదని అవినీతిని బట్టబయలు చేశాడు.

నందవరం మండలంలో నాగలదిన్నె గ్రామంలో స్మశాన భూమిని కూడ వదల్లేదు. ఎమ్మిగనూరు పట్టణంలో అభివృద్ధి పనుల కోసం టెండర్ వేయాలన్నా 10శాతం వాటా లేనిదే ఏ పని జరగడం లేదన్నారు. అదేవిధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేయాలన్నా ముందుగా క్యాష్ కేశవ కుమారుడికి కప్పం కడితేనే ఇక్కడ వెంచర్లు వేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. టిడిపి ప్రభుత్వ హయంలో ఎమ్మిగనూరు అభివృద్ధిలో నెంబర్ వన్‌గా ఉంటే.. ప్రస్తుతం అధికార పార్టీ అవినీతిలో నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. అదేవిధంగా ఎమ్మిగనూరు మునిసిపాలిటీలో ఉండాల్సిన 5కోట్ల నిధులను మింగేశాడు క్యాష్ కేశవ, దీంతో మునిసిపాలిటీకి కరెంట్ బిల్లు కట్టే పరిస్థితి లేదన్నారు. అదేవిధంగా వీవర్స్ కాలనీ మైదన స్థలాన్ని కూడ కబ్జా చేసి అందులో షెడ్లు వేయడం కళ్లారా చూస్తున్నాం అని పేర్కొన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి, జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియా, బిటి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఎర్రకోట గ్రామంలో యువగళం ప్లెక్సీలను ఎమ్మెల్యే అనుచరులు తగలబెట్టినట్లు సమాచారం.

ఆదివారం బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డిపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెన్నకేశవ కాదు..క్యాష్ కేశవ అని ఎద్దేవ చేయడంతో ఎమ్మెల్యే అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్లెక్సీలను తగలబెట్టినట్లు సమాచారం.

## విశాఖ, కాకినాడ,తిరుపతి, కడపలో జీవ వైవిధ్య పార్కులు

**విజయవాడ,ఏప్రిల్30 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని 13జీవ వైవిధ్య (బయోడైవర్సిటీ) పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రతి ఉమ్మడి జిల్లాలకు ఒక బయోడైవర్శిటి పార్కు ఏర్పాటు చేసే దిశలో చర్యలను వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పూర్వరంగాన్ని సిద్ధం చేసింది. జీవ వైవిధ్య పార్కులు ద్వారా ఆహ్లాదకర వాతావరణంతో పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రభుత్వ భావిస్తోంది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా విశాఖ, కాకినాడ, తిరుపతి, కడపలో జీవ వైవిధ్యపార్కులు ఏర్పాటు చేస్తోంది.

ఈ బయో డైవర్శిటీల ద్వారా ప్రజల్లో పర్యావరణం పట్ల ఆసక్తిని పెంచడమే కాకుండా పరిరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందువలన మొత్తం 13 ఉమ్మడి జిల్లాల ప్రజలకు ప్రయోజనం కలిగించే దిశలో ఆలోచన చేస్తోంది. 26 జిల్లాల్లో తొలిదశలో విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, కడపలో నాలుగు పార్కుల్ని ఏర్పాటు చేయడానికి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించనున్నది. అందుకు అనుగుణంగా రాష్ట్ర జీవ వైవిధ్య మండలి ప్రణాళిక రూపొందించింది. వీటి ఏర్పాటుకు ఇప్పటికే ≫2

## 'రైల్వే వీక్' అవార్డుల ప్రక్షాళన

భారీగా తగ్గిన పురస్కారాలు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే 170 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో, రైల్వే శాఖ ఏటా నిర్వహించే రైల్వే వారోత్సవ వేడుకలు ఈ ఏడాదిలో ఒక వేడుక కూడా నిర్వహించకనే ఏప్రిల్ మాసం కాస్త ముగిసిపోయింది. మనదేశంలో 1853 ఏప్రిల్ 16 నాటి పాలకులు ముంబై-థానేల మధ్య 34 కిలోమీటర్ల రైలు మార్గంలో తొలి రైలు సర్వీసు ప్రారంభించారు. స్వాతంత్ర్యానంతరం 1952 ఏప్రిల్ నుంచి రైల్వే రవాణా వ్యవస్థను భారత ప్రభుత్వంలో విలీనంచేశారు. గత 67 సంవత్సరాల నుంచి రైల్వే శాఖ, జాతీయ స్థాయిలో, జోనల్, డివిజన్ స్థాయిల్లో ప్రతి ఏటా ఏప్రిల్ 10 నుంచి 16ల మధ్య రైల్వే వారోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ, ప్రతిభా సామర్థ్యాలను కనబర్చిన సిబ్బందికి ప్రోత్సాహకంగా నగదు అవార్డులతోపాటూ, ప్రశంసా పత్రాలను అందజేయడం అనాధిగా వస్తున్న సంప్రదాయం.

**రైల్వే వారోత్సవాల ప్రక్షాళన..**

ఈ ఏడాది నుంచి రైల్వే వారోత్సవ వేడుకలకు నిర్వహణకు సంబంధజంచి భారీగా మార్పులు, చేర్పులు చేసి ప్రక్షాళన చేశారు. గతంలో రైల్వే బోర్డు అవార్డులో ఇస్తున్న స్వర్ణ పతకానికి బదులుగా ఈ ఏడాది నుంచి వెండి పతకాన్ని అందజేస్తారు.

అలాగే జాతీయస్థాయిలో, జోనల్ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబర్చిన సిబ్బందికి మంజూరు చేసే, ఇచ్చే రోల్ ఓవర్ షీల్డ్ విధానాన్ని యదావిధిగా కొనసాగిస్తూనే విధి నిర్వహణలో మృతి చెందిన రైల్వే కార్మికుడి కుటుంబానికి మాత్రం రూ.50వేల నగదుతోపాటు ప్రశంసా పత్రతాన్ని బాధిత కార్మికుడి కుటుంబానికి అందజేశారు. అదే విధంగా అన్ని విభాగాల ప్రిన్సిపల్ పిహెచక్షడి, వర్క్‌షాపులు, యూనిట్ కార్యాలయాల్లో నిర్వహించే రైల్వే వారోత్సవాల వార్షిక వేడుకలను, గ్రూప్ అవార్డులను నిలిపి వేశారు.

**తాజాగా అవార్డు వివరాలు :**

గత ఏడాది వరకు మంజూరు చేసిన జాతీయ రైల్వే అవార్డుకు, అతి విశిష్ట రైల్వే పురస్కార్‌గా పేరు మార్చారు. జాతీయ స్థాయిలో ప్రధానం చేసే అవార్డుకు.. సెంట్రల్ రైల్వే జోన్‌కు-24, ఈస్ట్రన్ రైల్వేకు-26, తూర్పు మధ్య రైల్వే-21, తూర్పు తీర రైల్వేకు-12, నార్దన్ రైల్వే-33, నార్త్ సెంట్రల్ రైల్వే-16, ఈశాన్య రైల్వేకు-12, ఉత్తర సరిహద్దు రైల్వే-14, నార్త్ ఫ్రంటైర్ రైల్వే(సి)-01, ఉత్తర పశ్చిమ రైల్వే-12, సదరన్ రైల్వే-20, దక్షిణ మధ్య రైల్వే-20, ఆగ్నేయ రైల్వే-20, ఆగ్నేయ మధ్య రైల్వే-12, నైరుతి రైల్వే-09, పశ్చిమ రైల్వే-23, పశ్చిమ సెంట్రల్ రైల్వే-14, మెట్రో రైల్వే-01, సిఎల్‌డబ్ల్యూ, బిఎల్‌డబ్ల్యూ, ఐసిఎఫ్, ఆర్‌సిఎఫ్‌లకు రెండేసి చొప్పున, అలాగే పిఎల్‌డబ్ల్యూ, ఆర్‌డబ్ల్యూపి, ఆర్‌డబ్ల్యూఎఫ్, ఎంసిఎఫ్, కోర్, ఆర్‌డిఎస్‌ఓ, నెయిర్, డబ్ల్యూఓలకు ఒక్కొక్కటి చొప్పున జాతీయ స్థాయిలో మొత్తం వంద పురస్కారాలను కేటాయించారు.

## తెలంగాణలో కొత్త సచివాలయం ఆరంభం

కొత్త సెక్రటేరియట్‌లో కీలక ఫైళ్లపై తొలి సంతకాలు చేసిన సిఎం, మంత్రులు



కొత్త సచివాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్30:** రాజధాని నడిబొడ్డున హుస్సేన్‌సాగర్‌తీరాన ఠీవీగా రాజసం ప్రదర్శిస్తున్న సమీకృత సచివాలయ భవనం ప్రారంభమైంది. అత్యంత అట్టహాసంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర పాలనా సౌధాన్ని ప్రారంభించారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలోపాల్గొన్న సిఎంకెసిఆర్... మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. కొత్త సచివాలయం ప్రారంభం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు, సచివాలయ ప్రారంభం నాచేతుల మీదుగా ప్రారంభించడం గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంపై కొందరు అవాకులు, చెవాకులు పేలారని, పునర్నిర్మాణ కాంక్షను జీర్ణించుకోలేని పిచ్చివాళ్లు కొందరు కారుకూతలు కూశారని, కొన్ని పిచ్చివాంతులు కూడా చేసుకున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణమంటే మొత్తం కూలగొట్టి మళ్లీ కడతరా? మొత్తం తెలంగాణనే కూలగొట్టి మళ్లీ కడుతారా అని విపరీతమైనటువంటి దుర్మార్గమైనటువంటి కొందరు కురుచ వ్యక్తులు, మరుగుజ్జులు చిల్లర వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త సచివాలయం తెలంగాణ పునర్నిర్మాణానికి నిలువెత్తు సాక్ష్యమని పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధితో ప్రగతి పథంలో సాగుతున్న తెలంగాణయే పునర్‌నిర్మాణానికి నిదర్శమని స్పష్టం చేశారు. అద్భుత ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రూ.3,00,017లతో తలసరి ఆదాయం దేశంలో నంబర్ వన్‌లో ఉండటమే తెలంగాణ ≫2

## స్వామి సేవ.. దొంగ బుద్ధి!



వెంకన్న పరకామణిలో 900 యుఎస్ డాలర్లు కరెన్సీచోరీ

కెమెరాలకు దొరికిపోయిన కాంట్రాక్టు ఉద్యోగి

**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు పవిత్రంగా మొక్కుబడుల కానుకలు సమర్పించే హుండీ లెక్కింపు చేపట్టే పరకామణి భవనంలో సేవచేస్తూ చేతివాటంతో 900 యుఎస్ డాలర్లు కాజేసిన కాంట్రాక్టు ఉద్యోగి నిఘా నేత్రాలకు దొరికిపోయాడు. శనివారం సాయంత్రం జరిగిన ఈ ఉదంతం ఆదివారం ఉదయం బయటకు పొక్కింది. స్వామివారిచెంత భక్తిభావంతో విశ్వాసంగా సేవచేయాల్సిన కాంట్రాక్టు ఉద్యోగి ఏకంగా అత్యంత భద్రత వలయంలో సాగే పరకామణిలో విదేశీ కరెన్సీ యుఎస్ డాలర్‌లు 9నోట్లను కాజేసి ఎవరికీ అనుమానం రాకుండా మలమార్గం వద్ద దాచేశాడు.

విధులు ముగించుకుని వెలుపలకు వెళుతున్న అతనిని పరకామణి విజిలెన్స్ విభాగం అధికారులు పట్టుకున్నారు. తిరుమలలో నూతన పరకామణి భవనం అత్యంత భద్రత నడుమ పూర్తిగా నిఘానేత్రాల వలయంలో ఉంది. చీమచిటుక్కుమన్నా తక్షణం కనిపెట్టే సిసికెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ ద్వారా 24గంటలూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షిస్తారు. ఇలా శనివారం విధుల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగి సివి రవికుమార్ దొంగతనం వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే..... తిరుమలలోని పెద్దజీయంగారిమఠంలో కాంట్రాక్టు విధానంలో గుమస్తాగా సేవలందిస్తున్న సివి రవికుమార్ గత ఐదునెలలుగా పరకామణిలెక్కింపుసేవలో పాల్గొంటున్నాడు. ఎప్పటిలాగే శనివారం ఉదయం కూడా పరకామణి విధులకు హాజరయ్యాడు. మధ్యాహ్నం సమయంలో విదేశీ కరెన్సీలను లెక్కిస్తూ చేతి వాటం చూపాడు. ఏకంగా 900 యుఎస్ డాలర్లు (మన దేశంలో రూపాయి విలువ 72వేల రూపాయలతో సమానం)కరెన్సీ నోట్లను కాజేశాడు. వాటిని ఎవరికీ అనుమానం రాకుండా మలమార్గంవద్ద దాచేశాడు. సాయంత్రం 4గంటల ప్రాంతంలో విధులు ముగించుకుని బయటకు వస్తుండగా విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మలమార్గం వద్ద దాచుకున్న యుఎస్ డాలర్లను నోట్లను గుర్తించారు. అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. శనివారం రాత్రి 11గంటలకు పరకామణి ఏవిఎస్‌ఓ వై.సతీష్ కుమార్ తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి కేసు నమోదు చేశారు. కాగా పరకామణిలో చోరీ చేసి పట్టుబడిన కాంట్రాక్టు ఉద్యోగి గతంలోనూ ఇలాంటి ≫2

## పంజాబ్‌లో గ్యాస్ లీక్ 11 మంది మృతి

2లో




## ఇక మూడోదశ ఉద్యమం

ఎపిజెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం కోసం తమ ఉద్యమం దశల వారిగా కొనసాగుతునే ఉంటుందని ఎపిజెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వరరావు మీడియాకు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికి రెండు దశల ఉద్యమం పూర్తయిందన్నారు. ఎపిలో ఉన్న 13లక్షల మంది ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఎపిజెఎసి తరపున రెండు దశల్లో ఈ ఉద్యమం నిర్వహించామన్నారు. మూడో దశఉద్యమంలో ఉద్యోగ సంఘాలతో పాటు కార్మిక సంఘాల నేతలతో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి ముందు రోజు రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం చర్చలకు పిలిచిందన్నారు. ఈ భేటీలో ఏ అంశం తేలకపోవడంతో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించామన్నారు. కార్మికసంఘాలు ఈ సమావేశంలో తమకు పూర్తి మద్దతు తెలిపాయన్నారు. ఇకపై తాము సమస్యలు పరిష్కా ≫2




లుధియానాలో గ్యాస్ లీకయిన ప్రాంతంలో సహాయకచర్యలు చేపడుతున్న సిబ్బంది

# పంజాబ్‌లో గ్యాస్ లీక్
# 11 మంది మృతి

**లుధియానా, ఏప్రిల్ 30:** పంజాబ్‌లో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. లుధియానాలోని గియాస్‌పుర పారిశ్రామిక ప్రాంతంలో గ్యాస్ లీకైన ఘటనలో 11మంది చనిపోయారు. మరో నలుగురు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ప్రస్తుతం వారు అస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. లీకైన గ్యాస్ ఏమిటన్నది ఇంకా నిర్ధారించలేదు. గ్యాస్ లీక్ గురించి తెలియగానే జాతీయ విపత్తు స్పందన దళాలను(ఎన్‌డిఆర్‌ఎఫ్) సంఘటనా స్థలానికి తరలించి సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంలో పలువురు గ్యాస్‌లీక్ ఘటనల పట్ల అవగాహన ఉన్న నిపుణులు ఉన్నారు. వారు అక్కడి శాంపిళ్లను తీసుకొని పరిశీలిస్తున్నారు.

ఈ దుర్ఘటనపై పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, అస్వస్థకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారికి రూ.50 వేల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యమంత్రి బల్బీర్‌సింగ్ తెలిపారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# దొంగ బుద్ధి!

≫ నేరాలు చేశాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. దేవుని సేవకు వచ్చి దొంగతనం చేయడంతో నిందితుడ్ని తిరుమల పోలీసులు అరెస్టు చేశారు.

**పకడ్బందీనిఘాతో రక్షణవలయంలో పరకామణి:** దేశవిదేశాల నుంచి తరలివస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కోర్కెలు తీరిన తరువాత ముడుపులను స్వామివారి హుండీలో సమర్పిస్తుంటారు. ఇలా రోజువారీగా 80వేలమంది వరకు భక్తులు సమర్పించుకునే కానుకలు సరాసరి 4కోట్ల రూపాయల వరకు చేకూరుతుంది. ఇందులో దేశీయ కరెన్సీ నోట్లు, చిల్లరనాణేలతోబాటు విదేశీ కరెన్సీ నోట్లు, చిల్లరనాణేలు ఉంటాయి. వీటన్నిటినీ వేరుచేసి లెక్కించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేకంగా అధునాతన పూర్తిస్థాయిలో రక్షణవలయంలో పరకామణి భవనం నిర్వహిస్తోంది. సిసి కెమెరాల నిఘా ఏర్పాటుతో ఆలయంలోపల నుంచి హుండీలు పరకామణి తరలించడం, ఆ తరువాత లెక్కింపు, ఉద్యోగులు, సిబ్బంది, సేవకుల కదలికలు అనుక్షణం గమనిస్తుంటారు. ఎక్కడ చిన్నపాటి నాణెం తీసుకున్నా సిసికెమెరాలు గమనించి కమాండ్ కంట్రోల్‌కు సమాచారం అందిస్తుంది. వెంటనే విజిలెన్స్ సిబ్బంది అప్రమత్తమై తనిఖీలు చేపడతారు. ఇలా శనివారం రవికుమార్ అనే కాంట్రాక్టు ఉద్యోగి యుఎస్ డాలర్లు 900నోట్లను అపహరించడం, ఆపై కెమెరాలకు దొరికిపోయి పట్టుబడటం జరిగిపోయింది. దీనిపై తిరుమల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి పేదకు ఆస్తిహక్కు

≫ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. అప్పటితో ఆస్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలన్నారు. నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు. ఇది ప్రభుత్వ కృతనిశ్చయంగా వెల్లడించారు. ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. వెబ్‌లింకు ద్వారా 1902 కాల్‌చేసి లేని పక్షంలో గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల కేటాయిస్తారు. ఈ విషయంలో సంబంధిత అధికారులతో సిఎం జగన్మోహనరెడ్డి ఇంటరాక్ట్ అవుతూ వారి పలు కీలకాదేశాలు ఇస్తున్నారు. ఇళ్ల నిర్మాణం, స్థలాల కేటాయింపుపై ఇందుకోసం పట్టణాలు నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్థలం సేకరించాలన్నారు. ఒకే కుటుంబానికి ఒక ప్లాటు వంతున ఎంఐజీ -1లో 150 గజాలు. ఎంఐజీ-2లో 200గజాలు, ఎంఐజీ-3లో 240 గజాలు కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలు, కాల్ సెంటర్లు, వెబ్ అప్లికేషన్, మొబైల్ యాప్, ప్రజా దర్బార్ల ద్వారాగాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలోనే సిఎం జగన్ అధికారులతో నవరత్నాలు పథకాల అమలుపై అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. నవరత్నాల్లో ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. నాడు, నేడు పనులకు సంబంధించి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణలోగాని, ఇతరత్రా ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుందామన్నారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు, కొత్తగా నిర్మాణం అవుతున్న ఆస్పత్రులు, బోధనాస్పత్రుల నిర్వాహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఎవరైనా ఆస్పత్రులకు వెళ్లేటప్పుడు ఎలాంటి సదుపాయాలు, సౌకర్యాలు కోరుకుంటామో అవన్నీ కుడా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదవాడికి లభ్యం కావాలన్నారు. బెడ్‌షీట్ల దగ్గర నుంచి, శానిటేషన్ సహా అన్ని అంశాల్లోను ఉత్తమ ప్రమాణాలు పాటించాలన్నారు. పేషెంట్‌కు ఇచ్చిన గది, పడక దీంతో పాటు ఆస్పత్రి వాతావరణం, రోగులకు అందిస్తోన్న బోజనం ఈ మూడు అంశాల్లో మార్పులు కచ్చితంగా కనిపించాలని తెలిపారు. ఎక్కడా కూడా అపరిశుభ్రత అన్నది కన్పించకూడదన్నారు. ఇందుకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన విధానాలపై ఎస్‌ఓపీలను తయారు చేయాలని తెలిపారు. విత్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి, వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు, ఎరు వులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.

ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు. ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నా యనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు, సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే, మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారుస. లోక్‌సభా నియోజకవర్గానికి ఒకటి చొప్పున రాష్ట్రంలో 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం భూములను గుర్తించాలన్నారు. ఉద్యాన పంటలు, పండ్ల ఉత్పత్తులకు గిరాకిని పెంచే దిశలో ప్రభుత్వం ఈచర్యలు చేపట్టింది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక యూనిట్ చొప్పున ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇళ్ళ పట్టాలతో సహా అన్ని సంక్షేమ కార్యక్రమాలు లబ్దిదారులకు అందించే కార్యక్రమం నిరంతర ప్రక్రియ కావాలన్నారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామాల్లో అత్యవసర వైద్యచికిత్సలను, తరుణవ్యాధులతో పాటు సాధారణ రుగ్మతలకు వైద్య అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసారు. ఒక ఇంటి నుంచి కూతవేటు దూరంలో వైద్యసేవలు అందుబాటులో ఉండాలన్నది ఆయన ఆలోచన. అందుకు అనుగుణంగా ప్రతి గ్రామసచివాలయానికి అతి దగ్గర్లో విలేజీ క్లినిక్కులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.




ఆదివారం న్యూఢిల్లీలో మన్ కి బాత్ 100వ ఎపిసోడ్‌ను ప్రదర్శించిన కార్యక్రమానికి హాజరైన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా తదితరులు

# సచివాలయం ఆరంభం

≫ పునర్మిర్మాణమని పేర్కొన్నారు. పునర్మిర్మాణమంటే చెరువులన్నింటినీ పునరుద్ధరించి... ఎండ కాలంలో కూడా మత్తెడులు దూకే చెరువులే పునర్మిర్మాణానికి భాష్యం అని తెలిపారు. చెక్‌డ్యామ్‌లు, మంజీరా, మానేరు, హల్దీ, గూడవెల్లి వగైరా ఉపనదుల మీద నిర్మించిన చెక్‌డ్యామ్‌లు ఏప్రిల్, మే నెలల్లో కూడా మత్తెడులు దుంకడమే కళ్లుండి చూడలేని కబోధులకు పునర్మిర్మాణానికి భాష్యం అని చెప్పారు.

అనాటి సమైక్యరాష్ట్రంలో గోదావరి నదిలో రాగి నాణెం వేద్దామంటే నీళ్లు ఎక్కడున్నాయో వెతుక్కొని బ్రిడ్జిమీద నడిచి ఎక్కడో ఉన్న చిన్నపాటి గుంతలో రామగుండం దగ్గర రూపాయి బిల్లులు వేసే దుస్థితి అని పేర్కొన్నారు. తెలంగాణ ఇంజనీర్లు చేసినటు వంటి అద్భుతమైనటువంటి ఇంజనీరింగ్‌మ మార్వెల్ ఇన్ ది వరల్డ్... మల్టీ పర్పస్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కాళేశ్వరం ప్రాజెక్టుస్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఇరిగేషన్ సెక్రటరీ రజత్‌కుమార్ ఇంజనీరింగ్ బృందం ఆధ్వర్యంలో ఈ రోజు శిఖరాయమానంగా ప్రపంచానికి తలమానీకంగా వెలిగిందని, ఇదీ పునర్మిర్మాణమని పేర్కొన్నారు. లక్షల ఎకరాల పంట చేలల్లో ఆ పొలాలు వెదజల్లుతున్న హరిత క్రాంతి ప్రభలే తెలంగాణ పునర్మిర్మాణమని పేర్కొన్నారు.

ఈ రెండో యాసంగి పంటలో దేశంలో ఉన్న వరి పైరు 94లక్షల ఎకరాలు... అందులో 56లక్షల ఎకరాలు ఒక్క తెలంగాణలోనే ఈ రెండో పంటలో పంట పండుతున్నదని, ఆ పొల్లాల్లో కనిపిస్తున్న హరిత క్రాంతే తెలంగాణ పునర్మిర్మాణమని తెలిపారు. వలసలు వెళ్లిన పాలమూరు బిడ్డలు వెనక్కి రావడం పునర్మిణ్మాణమే అన్న కెసిఆర్, ఆచారణాత్మక విధానాలతో 33 జిల్లాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఐటీలో బెంగుళూరును దాటి తెలంగాణ దూసుకుపోతుందని, పదేళ్లలో ఒక చిన్న అల్లర్లు కూడా లేకుండా శాంతిభద్రతలు కాపాడామని పేర్కొన్నారు. యాదాద్రి.. భూలోక వైకుంఠంగా విరాజల్లుతోందని, యాదాద్రి పునర్నిర్మాణం తెలంగాణ పునర్నిర్మాణంలో భాగమే అన్నారు.

తెలంగాణ పునర్మిర్మాణమంటే... ఒక కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల, సీతారామ ప్రాజెక్టు అన్నారు, కరెంటు వెలుగులతో విరాజిల్లుతున్న తెలంగాణయే పునర్మిర్మాణమం, కంటి నిండా కునుకు తీస్తూ నిద్రబోతున్నవంటి మా తెలంగాణ రైతన్న దర్పణమే తెలంగాణ పునర్మిర్మాణమన్నారు. గ్రామాలు, పట్టణాలు ఎంత అద్భుతంగా అలరారుతున్నాయో ఎన్ని అవార్డులు గ్రామాలు సొంతం చేసుకుంటున్నాయో అందరికీ తెలిసిందేనన్నారు. దేశంలోనే ఆల్‌టైమ్ రికార్డుగా హరిత శోభను వెదజల్లుతూ పునర్జీవనం అవ్వడమే తెలంగాణ పునర్మిర్మాణమని తెలిపారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఏంవస్తయో.. ఆదిలాబాద్ గోండ్లుగూడేలలో కూడా అదే నీళ్లు అందిస్తున్న మిషన్ భగీరథ తెలంగాణ పునర్మిర్మాణమేననన్నారు. తెలంగాణ అవతరించిన తర్వాత కూడా పునర్మిర్మాణంలో అంకితభావంతో అడుగేసిన సందర్భంలో కొందరు అర్భకులు, తెలంగాణ భావాన్ని అర్థాన్ని, పునర్మిర్మాణకాంక్షను జీర్జించుకోలేనటు వంటి కారుకూతలు కూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొత్తలో అంతకు ముందు చాలా వాదవివా దాలు, వాదోపవాదాలు, అనేక చర్చలు పెట్టారని పేర్కొన్నారు. తెలంగాణ సాధించిన ప్రగతి శిఖరాయమానంగా, శోభాయమానంగా నిలబడి ఉన్నటు వంటి మన పరిపాలనా భవనం, సచివాలయం ఇందులో ప్రతి ఒక్కరి కృషి ఇమిడి ఉందన్నారు. ఇక్కడ సెక్రటేరియట్ ఎంత అద్భుతంగా ఉందో, తెలంగాణ పల్లెలుకూడా అంతే అద్భుతంగా అలరారుతున్నాయన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేసి ఒక అద్భుతమైన తెలంగాణను రూపొందించుకున్నామన్నారు. సెక్రటేరియట్ వెలుగులకు ధీటైన తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దినటువంటి ప్రతి ప్రజాప్రతినిధికి, మంత్రులు, ఎమ్మెల్యేలు మొదలు కొని సర్పంచ్‌లవరకు చీఫ్ సెక్రటరీనుంచి అటెండర్లు, డ్రైవర్ల వరకూ అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

## వారం - వర్జ్యం

**1-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
ఏకాదశి రా.08-27; పుబ్బ సా.04-28
వర్జ్యం రా.12-15 ల 01-58
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

| SINGAM KUIL BLUE SUNDAY DrawDate on:30/04/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:184 | DAY - KUIL SERIES Dr No:184 |
| 1st Prize Rs.100000/- 255647 | 1st Prize Rs.100000/- 127293 |
| 2nd Prize Rs.7000/- 01997 | 2nd Prize Rs.7000/- 90849 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19916 22481 32443 52292 52324 | 15915 22818 44847 46082 47746 |
| 57667 74108 76396 84940 98158 | 53720 64279 64741 92170 92474 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0602 0793 0929 1125 1321 1581 3615 | 0445 1337 1802 3138 7135 7289 8035 |
| 8471 8758 9396 | 8152 8754 8918 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0058 1152 1286 4728 5532 5979 6432 | 1045 2279 2342 3074 4519 5466 5776 |
| 7379 7631 7887 | 6067 7626 8175 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 1174 3476 4643 6322 7755 9392 | 0007 1083 2831 4000 6196 7394 8964 |
| 0089 1328 3522 4772 6338 7767 9395 | 0167 1116 2965 4467 6297 7520 9034 |
| 0140 1593 3528 4817 6676 7937 9444 | 0298 1258 2979 4663 6342 7694 9170 |
| 0176 1812 3571 4948 6685 8352 9446 | 0377 1577 3004 4725 6514 7775 9268 |
| 0192 1869 3671 5061 6761 8386 9574 | 0379 1704 3075 5113 6519 7956 9320 |
| 0244 1897 3865 5308 6783 8423 9854 | 0598 1747 3110 5145 6618 8068 9414 |
| 0407 2373 3892 5372 6797 8468 9878 | 0653 2124 3454 5191 6641 8432 9419 |
| 0594 2403 3921 5566 6804 8598 9936 | 0773 2133 3694 5451 6723 8454 9673 |
| 0650 2444 4067 5735 6805 8837 9953 | 0861 2281 3826 5565 6820 8552 9761 |
| 0753 2596 4068 5820 7149 8852 9961 | 0880 2410 3827 5595 7094 8603 9809 |
| 0862 2668 4091 5971 7194 8901 | 0943 2458 3869 5869 7169 8612 |
| 0944 2839 4149 6026 7371 9069 | 0950 2475 3920 5920 7206 8716 |
| 1019 3213 4243 6054 7411 9095 | 0961 2483 3937 5956 7255 8739 |
| 1026 3343 4314 6167 7506 9184 | 1001 2566 3943 5977 7296 8812 |
| 1121 3348 4439 6285 7539 9207 | 1034 2607 3989 6140 7328 8846 |

| ROSA DEAR SILVER SUNDAY DrawDate on:30/04/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:184 | DAY - DEAR SERIES Dr No:184 |
| 1st Prize Rs.100000/- 739384 | 1st Prize Rs.100000/- 487929 |
| 2nd Prize Rs.7000/- 34560 | 2nd Prize Rs.7000/- 26479 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18167 22237 44298 48337 51241 | 00145 06788 07705 27963 29658 |
| 53932 55725 66911 88610 96555 | 34165 78831 83089 88532 98526 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1354 1423 2218 4181 4497 5802 6104 | 1086 1497 2219 2337 3358 4573 5004 |
| 7843 9414 9861 | 7211 8289 8649 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0433 0981 1768 2681 5409 6083 6645 | 2304 4278 4658 5797 6585 7125 7220 |
| 7584 8917 9504 | 7826 8575 9780 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0003 1603 3249 4168 5472 7009 8870 | 0045 1141 3456 5080 7030 8296 9141 |
| 0018 1734 3394 4416 5473 7022 8910 | 0058 1317 3457 5167 7129 8324 9177 |
| 0060 1779 3420 4643 5520 7152 8958 | 0183 1566 3603 5280 7154 8401 9214 |
| 0338 2103 3439 4730 5628 7179 9022 | 0318 1579 3675 5433 7358 8443 9370 |
| 0432 2139 3513 4837 5708 7246 9154 | 0338 1897 3716 5514 7395 8497 9409 |
| 0483 2226 3547 4951 5764 7341 9198 | 0398 2418 3806 5647 7444 8525 9416 |
| 0589 2535 3553 5035 6327 7346 9204 | 0405 2586 4002 5912 7585 8551 9564 |
| 0627 2552 3607 5057 6436 7717 9419 | 0469 2657 4170 5978 7598 8679 9643 |
| 0828 2617 3766 5100 6440 8040 9615 | 0687 2697 4254 6155 7699 8761 9674 |
| 1054 2624 3845 5219 6483 8044 9637 | 0698 2720 4418 6157 7823 8797 9823 |
| 1123 2895 3920 5221 6635 8152 | 0828 2721 4558 6301 7846 8807 |
| 1145 3007 3954 5334 6700 8359 | 0830 2741 4632 6402 7853 8847 |
| 1378 3112 4021 5345 6730 8664 | 0910 2927 4674 6514 7984 8857 |
| 1382 3232 4137 5377 6755 8706 | 0960 3239 4713 6895 8140 9034 |
| 1397 3244 4150 5442 6934 8830 | 1122 3401 4845 6995 8272 9041 |

| THANGAM VAIRAM EFFORT SUNDAY DrawDate on:30/04/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:184 | DAY - VAIRAM SERIES Dr No:43 |
| 1st Prize Rs.100000/- 542631 | 1st Prize Rs.50000/- 659815 |
| 2nd Prize Rs.7000/- 12420 | 2nd Prize Rs.7000/- 72673 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00570 20731 23661 27804 33919 | 22682 29900 49087 51747 55185 |
| 36849 61312 67729 70691 85954 | 68977 71083 74292 83724 92298 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0676 1836 3388 3612 4180 5507 6343 | 0367 1608 2040 2974 3599 4154 5676 |
| 6916 8733 9536 | 6323 7026 7799 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1563 4454 5407 5963 5994 6334 6843 | 0013 1451 1644 2360 3422 5102 7399 |
| 7084 7231 8735 | 8145 8718 9793 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1869 3345 4749 6375 7795 9452 | 0058 1441 2763 4930 6684 7994 9215 |
| 0068 1990 3410 4972 6446 7825 9498 | 0090 1446 2808 5139 6802 7996 9246 |
| 0328 2125 3588 5034 6644 7957 9570 | 0117 1516 3035 5422 6847 8234 9256 |
| 0485 2167 3765 5036 6786 8002 9578 | 0142 1664 3232 5578 6877 8355 9371 |
| 0498 2228 3857 5052 6794 8090 9598 | 0480 1787 3670 5678 6908 8414 9574 |
| 0606 2398 3862 5067 6802 8141 9664 | 0516 1828 3790 5765 6923 8478 9619 |
| 0625 2430 3971 5110 6839 8353 9720 | 0559 1913 3801 6090 7082 8492 9792 |
| 0689 2456 3997 5299 6899 8391 9739 | 0676 1968 4034 6132 7183 8592 9819 |
| 0705 2778 4046 5384 6913 8394 9784 | 0805 2043 4137 6142 7373 8602 9836 |
| 0709 2825 4174 5625 7162 8504 9942 | 0935 2044 4332 6202 7588 8641 9868 |
| 0906 2829 4361 5992 7282 8650 | 1088 2222 4420 6223 7707 8882 |
| 0939 2896 4398 6086 7405 8685 | 1282 2486 4613 6355 7709 9012 |
| 1049 3131 4577 6185 7537 8900 | 1377 2576 4829 6444 7737 9023 |
| 1075 3203 4653 6191 7609 9116 | 1384 2690 4836 6504 7932 9113 |
| 1293 3254 4744 6219 7712 9400 | 1417 2748 4918 6545 7961 9155 |

| NALLANERAM MANI EFFORT SUNDAY DrawDate on:30/04/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:184 | DAY - MANI SERIES Dr No:43 |
| 1st Prize Rs.50000/- 958604 | 1st Prize Rs.50000/- 885538 |
| 2nd Prize Rs.7000/- 37080 | 2nd Prize Rs.7000/- 67967 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 35224 40363 42911 47089 59048 | 16952 26188 27013 28144 40556 |
| 73612 74008 93084 96854 99739 | 41634 42941 59998 80781 87772 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0187 0940 3461 5266 5344 5845 6952 | 0579 1641 2419 4125 4689 5112 5347 |
| 7925 8197 9433 | 6544 8245 9508 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0649 0689 1269 6621 7244 7271 8916 | 0087 0726 2768 3733 6013 6926 7209 |
| 9066 9549 9956 | 8274 9470 9754 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0017 1566 2860 4209 5634 6702 8977 | 0059 1840 3231 5037 6784 8105 9552 |
| 0159 1676 2864 4231 5654 6980 9061 | 0118 1956 3303 5163 6856 8258 9584 |
| 0263 1746 2948 4241 5828 7394 9158 | 0292 2030 3556 5329 6881 8307 9586 |
| 0358 1750 2963 4682 5849 7476 9180 | 0387 2068 3622 5468 6941 8409 9616 |
| 0501 1958 3058 4806 5874 7640 9358 | 0596 2149 3671 5515 7075 8534 9618 |
| 0566 1961 3063 4867 5979 7779 9464 | 0600 2158 3677 5564 7435 8666 9656 |
| 0909 2011 3268 5068 6094 7976 9630 | 0741 2315 3709 5721 7493 8676 9711 |
| 0948 2116 3360 5084 6110 8163 9825 | 0787 2335 3740 5952 7545 8744 9886 |
| 0997 2194 3384 5173 6222 8228 9855 | 0931 2650 3884 5957 7618 9017 9911 |
| 1149 2405 3424 5196 6229 8254 9959 | 0995 2770 4029 6109 7719 9095 9936 |
| 1324 2495 3493 5199 6240 8322 | 1012 2846 4244 6255 7721 9152 |
| 1364 2570 3575 5255 6253 8394 | 1034 2859 4435 6279 7788 9224 |
| 1425 2646 3668 5282 6378 8632 | 1089 3035 4583 6507 7895 9320 |
| 1452 2679 3698 5346 6523 8809 | 1171 3053 4800 6568 7908 9342 |
| 1536 2856 4194 5519 6550 8838 | 1257 3229 4890 6720 7926 9391 |

| KUMARAN VISHNU THUNDER SUNDAY DrawDate on:30/04/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:184 | DAY - VISHNU SERIES Dr No:184 |
| 1st Prize Rs.50000/- 472501 | 1st Prize Rs.50000/- 748403 |
| 2nd Prize Rs.7000/- 66308 | 2nd Prize Rs.7000/- 34805 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11927 42824 47443 55120 66443 | 28711 30515 42854 59344 62088 |
| 71825 81868 84401 92455 93304 | 62233 64279 79771 81098 90055 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0863 1055 3378 3585 4747 4781 4875 | 0475 1803 2181 3459 4354 7485 7695 |
| 6877 7374 8588 | 7775 7932 9733 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0074 1343 2605 3535 4574 5084 5383 | 0666 1637 1673 2660 2876 2999 3495 |
| 5414 8349 9226 | 7107 7120 9491 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1780 3014 4513 6289 7962 9168 | 0030 1007 3139 4283 6234 7472 9485 |
| 0344 1872 3048 4710 6398 8019 9283 | 0076 1061 3287 4483 6281 7503 9597 |
| 0551 2076 3265 4866 6409 8098 9329 | 0079 1064 3411 4553 6321 7551 9719 |
| 0595 2079 3310 4884 6537 8122 9397 | 0250 1178 3418 4954 6396 7605 9796 |
| 0659 2150 3420 5098 6575 8166 9400 | 0294 1198 3476 5016 6583 7821 9804 |
| 0740 2215 3424 5105 6755 8195 9568 | 0344 1304 3529 5128 6592 7942 9806 |
| 0879 2296 3495 5121 6849 8265 9616 | 0356 1553 3551 5156 6808 7948 9869 |
| 0925 2320 3497 5213 7117 8273 9621 | 0542 1675 3615 5167 6820 7968 9878 |
| 1180 2367 3758 5399 7149 8397 9785 | 0652 1752 3681 5218 6881 7997 9885 |
| 1420 2472 3830 5499 7174 8481 9840 | 0692 1899 3717 5399 7015 8016 9959 |
| 1526 2602 4002 5646 7311 8624 | 0758 2096 3735 5488 7158 8658 |
| 1542 2641 4031 5723 7439 8687 | 0772 2139 3827 5569 7205 9203 |
| 1611 2669 4209 5952 7469 8901 | 0774 2209 3933 5721 7321 9312 |
| 1678 2856 4220 5976 7558 8927 | 0787 2882 4167 5935 7374 9359 |
| 1745 2888 4488 6254 7791 8980 | 0869 2971 4271 6055 7454 9379 |

| SWARNALAXMI LION RUBY SUNDAY DrawDate on:30/04/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:184 | DAY - LION SERIES Dr No:43 |
| 1st Prize Rs.50000/- 351745 | 1st Prize Rs.50000/- 126426 |
| 2nd Prize Rs.7000/- 73845 | 2nd Prize Rs.7000/- 61784 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16434 27937 38228 38628 49136 | 15492 26945 37261 48184 48990 |
| 51262 62522 73348 84237 95599 | 59808 61358 72379 83766 94601 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0391 1140 1590 3945 4538 7230 8467 | 1138 1226 1247 3972 4648 6104 6550 |
| 8517 9387 9428 | 9090 9402 9469 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0697 1328 1400 2535 3232 3304 6739 | 0616 3189 4380 5241 5618 5829 6115 |
| 8080 8960 9418 | 6846 7049 7881 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 1743 3003 4936 6228 7898 8942 | 0078 1331 2786 3878 5293 6820 9179 |
| 0189 1773 3041 5107 6340 8076 8994 | 0173 1332 2887 3911 5307 6992 9188 |
| 0221 1887 3070 5166 6523 8136 9052 | 0367 1536 2906 3975 5338 7046 9306 |
| 0254 1902 3201 5169 6534 8179 9070 | 0391 1672 3036 4075 5363 7165 9448 |
| 0559 1913 3233 5235 6714 8189 9224 | 0401 1700 3058 4183 5398 7572 9510 |
| 0615 2032 3478 5345 6720 8192 9599 | 0412 1811 3084 4197 5461 7596 9625 |
| 0631 2082 3623 5363 6736 8239 9679 | 0510 1839 3174 4266 5702 7598 9835 |
| 0661 2206 3702 5384 6789 8282 9807 | 0699 1915 3249 4342 6253 7720 9840 |
| 0952 2234 3888 5506 7103 8288 9911 | 0754 1945 3255 4367 6364 8197 9875 |
| 1122 2238 4273 5623 7232 8335 9962 | 0766 1981 3282 4445 6416 8441 9884 |
| 1172 2240 4315 5871 7351 8384 | 0858 2242 3390 4476 6424 8529 |
| 1303 2380 4338 5956 7444 8398 | 0895 2246 3395 4869 6513 8547 |
| 1522 2423 4414 6109 7509 8511 | 1029 2490 3399 4921 6585 8627 |
| 1547 2834 4924 6159 7570 8644 | 1056 2630 3486 5000 6651 8696 |
| 1636 2893 4929 6190 7637 8853 | 1140 2638 3814 5240 6793 9071 |

# చేరువ చేసిన 'మన్ కి బాత్'

≫ భావాలను వెల్లడించేందుకు సరైన వేదికగా నిలిచిందన్నారు. స్వచ్ఛ్‌భారత్, ఖాదీ, ఆజాదికా అమృత్ మహోత్సవ వంటి అంశాలను మన్‌కీబాత్‌లోప్రస్తావించగలిగానని, ప్రజా ఉద్యమాలుగా మారాయని ఆయన గుర్తుచేసారు. నెలవారీ రేడియో ప్రసారం రాజకీయాలకు అతీతంగా కొనసాగిందని పేర్కొన్న ప్రధాని ఈ ప్రత్యేక కార్యక్రమంతో తాను నిరంతరం ప్రజలకు చేరువగా ఉన్నానన్న భావన కలిగించిందని పేర్కొన్నారు. 100వ ఎపిసోడ్‌లోకూడా ప్రధాని కొందరు శ్రోతలతో టెలిఫోన్ సంభాషణలు కూడాచేసారు. 2014 అక్టోబరు మూడవ తేదీప్రారంభించామని, పవిత్ర దినం విజయదశమిరోజు ప్రారంభించిన ఈ మన్‌కీబాత్ దుర్గామాత ఆశీస్సులతో ఆరంభం అయిందని మోడీ అంటూ దేశప్రజల సానుకూలధృక్పథానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. గుజరాత్‌లోని ఆర్‌ఎస్‌ఎస్‌నేత అయిన లక్ష్మణ్‌రావు ఇనామ్‌దార్ తనకు ఎప్పుడూ చెపుతుంటేవారని ఇతరుల మంచి లక్షణాలను ఆరాధించాలని, గౌరవించాలని, శతృవులయినా సరే వారి లక్షణాలను గౌరవించాలని చెపుతుండేవారని, మన్‌కీబాత్‌లో కూడా తానుప్రజలనుంచి ఎన్నో మంచి అంశాలను నేర్చుకోగలిగానని మోడీ అన్నారు. గుజరాత్‌ముఖ్యమంత్రిగా ఉన్న కాలంనుంచే తనకు సామాన్య ప్రజలను కలుసుకోవడం వారితో మాట్లాడటం అలవాటని అన్నారు. అయితే 2014లో ఢిల్లీకి వచ్చినతర్వాత ఇదంతా విభిన్న వాతావరణంగా కనిపించిందని, ఇక్కడ పనివిధానం కూడా వేరుగా ఉందని, బాధ్యతలు వేరుగా ఉన్నాయని, పరిస్థితులకు అనుగుణంగాను, భద్రతా కారణాలపరంగాను కొన్ని పరిమితులకు లోబడి పనిచేయాల్సి వస్తోందన్నారు. తొలినాళ్లలో తనకు కొంత శూన్యత ఆవహించినా రానురాను క్రమేపీ అలవాటుపడినట్లు మోడీ చెప్పారు. మొక్కలు నాటడం, స్వచ్ఛత, నిరుపేదలను విద్యావంతులుచేయడం వంటి స్ఫూర్తిదాయక ప్రతినిధులను కలుసుకోగలిగానన్నారు. మన్‌కీబాత్‌లో తానుప్రస్తావించిన ప్రముఖులందరూ దేశ హీరోలేనని వారివల్లనే ఈమన్‌కీబాత్ ఇప్పటికీ సజీవంగా నిలుస్తున్నదన్నారు.

మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌ను దేశవ్యాప్తంగా నాలుగు లక్షల ముఖ్యకూడళ్లలో వీక్షించేవిధంగా బిజెపి చర్యలుచేపట్టింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఇందుకు సంబంధించి అన్న ఏర్పాట్లుచేసారు. 100వ ఎపిసోడ్ చరిత్రలో నిలిచిపోయేవిధంగా జెపినడ్డా ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులందరూ వినేలా ఏర్పాట్లుచేసారు. అన్ని రాష్ట్రాల రాజ్‌భవన్లు, బిజెపి కార్యాలయాలు, మిత్ర పక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని సిఎంల నివాసాల్లోకూడా వందవ ఎపిసోడ్‌ను వినిపించారు. రాజ్‌భవన్‌లకు పద్మ అవార్డుల గ్రహీలను కూడా ఆహ్వానించారు. ఐక్యరాజ్యసమితిప్రధాన కార్యాలయంలో భారత కాలమానంప్రకారం ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రసారం అయ్యేటట్లు కూడా ఏర్పాట్లుచేసారు. లండన్‌లోని భారత రాయబార కార్యాలయంలోకూడా మన్‌కీబాత్‌నుప్రసారంచేసారు. అమెరికాలోని న్యూయార్క్, వాషింగ్టన్ ప్రవాసభారతీయులు ఎక్కువ ఉన్న నగరాల్లోకూడా మన్‌కీబాత్‌ప్రత్యక్షప్రసారం ఏర్పాట్లుచేసారు. కేంద్రమంత్రి అమిత్‌షా ముంబయినుంచి, రాజ్‌నాథ్‌సింగ్ ఢిల్లీనుంచి జెపినడ్డా కర్ణాటకనుంచి ప్రజలతోపాటు భాగస్వాములయ్యారు. పార్టీ పాలన సాగిస్తున్న రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు ఇతర ప్రముఖులతోకలిసి మన్‌కీబాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీవ వైవిధ్య పార్కులు

≫ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం లభించింది. విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీ క్యాంపస్‌లో 6 ఎకరాలు, కాకినాడలోని ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ క్యాంపస్‌లో 7.5 ఎకరాలు, తిరుపతిలోని తుడా పరిధిలో ఉన్న వెంకటాపురంలో 6 ఎకరాలు, కడప నగరంలో ఏపిఐఐసికి చెందిన 6 ఎకరాలను ఇప్పటికే పార్కుల కోసం కేటాయించారు. ఆ భూములను త్వరలో జీవవైవిధ్య మండలికి అప్పగించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భూమి అప్పగించిన వెంటనే పార్కుతో పాటు మ్యూజియం ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పార్కుకు రూ.కోటి, మ్యూజియానికి రూ.50లక్షల చొప్పున జీవ వైవిధ్య మండలి మంజూరు చేయనుంది. ఏపి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ పర్యవేక్షణలో వీటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. మిగిలిన జిల్లాల్లోను పార్కులు, మ్యూజియంల ఏర్పాటుకు అవసరమైన భూమిని కేటాయించాలని జీవవైవిధ్య మండలి ఇప్పటికే కోరింది. కర్నూలు, అమరావతి, అనంతపురం జిల్లాల్లోను త్వరలో భూమిని కేటాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# మూడోదశ ఉద్యమం

≫ రమయ్యే వరకు నల్లబ్యాడ్జీలు ధరించే ఉంటామని, మే8వ తేదిన ఉపాధ్యాయులపై అక్రమ కేసులు ఉపసంహరించాలని గ్రీవెన్స్‌లో కలెక్టరు వినతి పత్రం అందజేస్తామన్నారు. 9వ తేది నుండి ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తాన్నారు. మొదటి సదస్సును శ్రీకాకుళం నుండి ప్రారంభిస్తామన్నారు. ఈ సదస్సుకు విజయనగరం, శ్రీకాకుళం, మన్యం జిల్లా ఉద్యోగులు హజరవుతారన్నారు. మే12 నుంచి 19వ తేది వరకు ఉద్యోగుల ఆవేదన చెబుతామనే కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఉన్న 175 మంది ఎమ్మెల్యేలకు, 25 మంది ఎంపీలకు వినతి పత్రాలు అందిస్తామన్నారు. రెండో ప్రాంతీయ సదస్సు అనంతపురం, మూడో ప్రాంతీయ సదస్సు ఏలూరులో నిర్వహిస్తామన్నారు. మే 30వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ఒక రోజు నిరాహరదీక్ష చేపడతామన్నారు, నాలుగోవ ప్రాంతీయ సదస్సును గుంటూరులో నిర్వహిస్తామన్నారు. 53 రోజుల నుండి ఉద్యమం చేస్తున్నా, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం న్యాయబద్ధంగా రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులపై అక్రమకేసులు పెడుతున్నారన్నారు. ఇకపై ఇటువంటి అణచివేత చర్యలను సహించమన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ఖర్చులు అధికం. భాగస్వామ్య వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది.

**వృషభం:** వృత్తి ఉద్యోగాల్లో ప్రతికూలతలుంటాయి. ఓర్పుతో ఉండండి.

**మిథునం:** గృహ రుణాలు లభిస్తాయి ఉత్సాహంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ముఖ్యమైన పనులు పూర్తి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** ఖర్చులు అధికం. ఆరోగ్య సమస్యలుంటాయి. చర్చలు వాయిదా.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** జాయింటు వ్యవహారాలు సానుకూలం. ఆర్థిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** అకారణంగా ఆందోళన చెందుతారు. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** వాహన ప్రాప్తి. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**మీనం:** మొండి బాకీలు వసూలవుతాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్



## అశ్వవాహనంపై పెళ్లిమండపానికి శ్రీనివాసుడు

### రెండోరోజు వేడుకగా పద్మావతి పరిణయం

**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమలకొండపై నారాయణగిరి ఉద్యానవనంలో శాస్త్రోక్తంగా సాంప్రదాయంగా జరుగుతున్న పద్మావతిపరిణయోత్సవాల్లో రెండవరోజు ఆదివారం సాయంత్రం ఏడుకొండలవాడు అశ్వవాహనంపై కల్యాణవేదికకు చేరుకున్నారు. సాయంత్రం అమ్మవార్లు బంగారు తిరుచ్చిపై, స్వామివారు అశ్వవాహనంపై ఛత్రచామర మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా నారాయణగిరిఉద్యానవనంలోని కల్యాణమండపానికి వేంచేశారు. ఇక్కడ ఆలయ అధికారులు, అర్చకులు వేదోక్తంగా స్వామివారికి,అమ్మవార్లకు నూతన వస్త్రాలను ధరింపజేశారు. పూలమాలలు మార్చుకుని పూలబంతులను వేసుకున్నారు. చివరగా ప్రసాద వితరణ చేశారు. ఊంజల్‌మండపంలో ఉభయదేవేరులతో మలయప్పవయ్యారంగా ఊగి భక్తులను కటాక్షించారు. ఈ వేడుకల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. వైశాఖమాసంలో ఏకాదశి ఘడియలకు ముగిసేలా మూడు రోజులు వైభవంగా పద్మావతి పరిణయం జరిపించడం ఆనవాయితీ. అనంతరం రాత్రి అక్కడ నుంచి తిరిగి స్వామివారు ఆలయానికి చేరుకున్నారు.

## పరీక్షల్లో ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య



ఉదయ్‌కుమార్ గౌడ్(ఫైల్)

**కోడుమూరు,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలోని కెవిఆర్ జూనియర్ కళాశాలకు చెందిన ఇ.ఉదయ్‌కుమార్ గౌడ్ (17) ఆదివారం తెల్లవారు జామున ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల ప్రకటించిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉదయ్‌కుమార్ ఫెయిల్ అయ్యాడు. ఇంటర్‌లో సిఇసి గ్రూపు చదువుతున్నాడు. మొదటి, ద్వితీయ శ్రేణిల్లో చదువుతున్నా పరీక్షల్లో వరుసగా ఉత్తీర్ణత సాధించ లేక పోయాడు. దీంతో పరీక్షల్లో రాణించలేదని తీవ్ర మనస్తాపానికి లోనయ్యాడు. దీని అవమానంగా భావించిన ఆ విద్యార్థి నేటి తెల్లవారు జామున ఇంట్లో ఎవరులేని సమయంలో ఉదయ్‌కుమార్ ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు అనిల్‌గౌడ్, సువర్ణమ్మలు ఇంట్లో ఫ్యానుకు వేలాడుతున్న ఉదయ్‌ని చూసి నిర్ఘాంతులయ్యారు. అలాగే వారు ఉంటున్న ఐదుగురుతో పాటు ఉదయ్ తోటి స్నేహితులు అంతా వెంటనే అక్కడికి వచ్చి నిన్నటి వరకు అందరితో పలకరించిన ఉదయ్ ఉదయమే శవమై కనిపించడంతో తీవ్రంగా విలపించారు. పరీక్షల్లో పాస్ కాక పోయిన అదే పరీక్షలను మళ్లీ కట్టుకొని పరీక్షలు రాయమని చెప్పామని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు పోలీసులువెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం శవం పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వేగవంతంగా తిరుపతి రైల్వేస్టేషన్ అప్‌గ్రేడేషన్ పనులు



**తిరుపతి,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం, యాత్రాస్థలం తిరుపతినగరంలో అంతర్జాతీయ స్థాయిలో రైల్వేస్టేషన్‌గా రూపాంతరం చెందనుంది. స్మార్ట్‌సిటీగా అడుగులు పడుతుంటే అదే స్థాయిలో తిరుపతి రైల్వేస్టేషన్‌ను 300 కోట్ల రూపాయల అంచనాతో అప్‌గ్రేడేషన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. వేగంగా జరుగుతున్న ఈ విస్తరణ పనులు 2025 ఫిబ్రవరినాటికి పూర్తిచేయాలని లక్ష్యంతో ప్రాజెక్టు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే తిరుపతి యాత్రా స్థలం ప్రాధాన్యత, ప్రత్యేకత అవసరాల దృష్ట్యా రోజుకు 50వేలమంది వరకు యాత్రికులు 70 వరకు వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుండి నడిచే రైళ్లలో చేరుకుంటున్నారు. రైళ్ల సంఖ్య పెరగడం, ప్రయాణీకుల సంఖ్య రెట్టింపవడంతో తిరుపతి రైల్వేస్టేషన్ విస్తరణ, నవల సదుపాయాలు, యాత్రికులకు సౌకర్యాలు కల్పించే దిశగా కేంద్రప్రభుత్వం దృష్టి సారించింది. ప్రత్యేకంగా 300 కోట్ల రూపాయల నిధులు మంజూరుచేసింది.

ఇప్పటికే తిరుపతినగర నడిబొడ్డున ఉన్న రైల్వేస్టేషన్ ప్రాంగణానికి దక్షిణంవైపుగా కొత్తస్టేషన్ భవనాలు రానున్నాయి. జియోటెక్నికల్ సర్వే పూర్తిచేయడం, క్యాంప్ ఆఫీసు ఏర్పాటు, కాంక్రీట్ ల్యాబ్, స్టోరేజ్ షెడ్లు, రాబోయే స్టేషన్ భవనాల కోసం పునాదుల పనులు పూర్తయ్యాయి. వందశాతం బేస్మెంట్ పనులుపూర్తయ్యి, మిగిలిన పనులు వేగంగా సాగుతున్నాయి. గ్రౌండ్‌ఫ్లోర్ నుండి రెండవ అంతస్తు వరకు పిల్లర్ల నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయి. రోజుకు 24లక్షల లీటర్లసామర్థ్యంతో మురుగునీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణం పనులు 30శాతం పూర్తయ్యాయి. ఈ పనుల నిర్మాణంలో మరింత నాణ్యత, అప్రమత్తత పాటించేలా తిరుపతిరైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దక్షిణమధ్యరైల్వేజనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ కూడా ఈపనులను ఇటీవలే పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. తిరుపతి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుండటంతో మోడల్ రైల్వేస్టేషన్‌గా అప్‌గ్రేడేషన్ పనులు నిర్ణీత గడువులోపు పూర్తిచేస్తామని సత్యనారాయణ తెలిపారు.

## నడికుడి - శ్రీకాళహస్తి రైలు మార్గానికి 86.95 కోట్లు నిధులు

### విజయవాడ డివిజన్‌లో భారీగా ఫుట్ ఓవర్‌బ్రిడ్జిలు

### 63.92 కోట్లతో గుంటూరు, తెనాలితో సహా 8 బ్రిడ్జిలు నిర్మాణం

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** నడికుడి - శ్రీకాళహస్తి కొత్త బ్రాడ్‌గేజ్ లైన్ పనుల్లో భాగంగా స్టేషన్ భవనాల నిర్మాణానికి 86.95 కోట్ల నిధులు కేటాయిస్తూ దక్షిణమధ్య రైల్వే నిర్ణయించింది. ఈ రైలుమార్గంలో పనులు చేపట్టేందుకు టెండర్లను కూడా ఆహ్వానించింది. దేగలకొండ క్రాసింగ్‌స్టేషన్, దర్శి క్రాసింగ్ స్టేషన్, రాజంపల్లె, మల్లవరం, పొదిలి, గౌతువారిపల్లె, గార్లపేట, కనిగిరి క్రాసింగ్‌స్టేషన్‌లలో పనులు చేపట్టేందుకు 86.95 కోట్లతో తాజాగా టెండర్లు పిలిచారు. ఈ నిధులతోనే ఫ్లాట్‌ఫాం, పెన్సింగ్‌వాల్, సబ్‌వే, కాంపౌండ్‌వాల్ పనులను కూడా చేపడతారు. అలాగే అమృత్‌భారత్ ప్రాజెక్టు కింద 63.92 కోట్ల వ్యయంతో ఫుట్ ఓవర్‌బ్రిడ్జిలను విజయవాడ డివిజన్‌లో నిర్మించాలని నిర్ణయించారు. అలాగే అనకాపల్లె, నడదవోలు, తాడేపల్లెగూడెం, తెనాలి, సింగరాయకొండ, గుంతకల్ డివిజన్‌లో కడప, గుంటూరు డివిజన్‌లో రేపల్లె, దొనకొండల్లో 63.92 కోట్ల వ్యయంతో ఫుట్ ఓవర్‌బ్రిడ్జిలను నిర్మిస్తారు. ఈ పనులకు కూడా తాజాగా దక్షిణమధ్య రైల్వే టెండర్లు పలిలిచింది. అమృత్‌భారత్ ప్రాజెక్టు, రైల్వే అభివృద్ధి పనులకు వరంగా మారింది.

# ప్రజలను జాగృతం చేసిన 'మన్‌కీ బాత్'

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



ఆదివారం మన్‌కీబాత్ ప్రత్యేక ప్రదర్శనకు వచ్చిన అతిథులను ఉద్దేశించి మాట్లాడుతున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:**సామాన్యులను అనేక అవసరంశాలపై ప్రధాని నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా నేరుగా మాట్లాడి, చైతన్యపరిచారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు.మన్‌కీబాత ప్రధానిని ప్రజలకు దగ్గరకు చేసిన ఒక మంచి కార్యక్రమన్నారు.ప్రజల మనోభావాలను విశ్లేషించుకునేందుకు ప్రధాని ఈ కార్యక్రమాన్ని మహత్తరంగా నిర్వహించారన్నారు. ఆదివారం రాజ్‌దర్బర్ హాల్‌లో ప్రధాని 100వ మన్‌కీబాత్ ప్రత్యేక ప్రదర్శన జరిగింది.పరిమిత సంఖ్యలో ఎంపిక చేసిన అతిథులు ఈ కార్యక్రమానికి ఆహ్వానించబడ్డారు.ఈ ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ మన్‌కీబాత్ ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించడంలో ప్రధాని నరేంద్రమోడీ సఫలమయ్యారన్నారు.ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా జరుగుతుందన్నారు. దేశం ఇప్పుడు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్ళను ఎలా అధిగమించాలో ప్రధాని వివరిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ప్రధాని నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమం చాలా మందికి వ్యాక్సినేషన్ విషయంలో అవగాహన కలిగించిందన్నారు.ప్రజలకు ఏ విషయాలపై అవగాహన,జాగృతం అవసరమో అవే అంశాలపై ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడటం సంతోషించదగిన విషయం అన్నారు.తాను సైతం తన ఆలోచనలకు మన్‌కీబాత్ ద్వారా మరింత పదును పెట్టగలిగానన్నారు.ఈ కార్యక్రమం 100 ఎపిసోడ్‌లు పూర్తి చేసుకోవడం సంతోషమన్నారు.

# స్వచ్ఛ తిరుమలలో అందరూ శ్రమదానం!

### చీపుర్లు పట్టి, చెత్తబుట్టలు ఎత్తి కార్మికులుగా ఉద్యోగులు

**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఎప్పుడూ హడావిడిగా తిరుగుతూ...కార్లలో ప్రయాణిస్తూ,ఏసి గదుల్లో ఉంటూ భక్తులకు సేవలందించడంలో క్రిందిస్థాయి సిబ్బంది చేత పనిచేయించుకునే అధికారులు,ఉద్యోగులు అందుకు భిన్నంగా ఆదివారం ఉదయం 7గంటల సమయంలో చేతుల్లో చీపుర్లు పట్టారు. మరో చేతిలో





చెత్తబుట్టలు ఎత్తుకుని కార్మికులుగా అవతారమెత్తారు. ఇంకేముంది తిరుమలకొండపై పూర్తిగా పద్మావతి విచారణ కార్యాలయాలు, ఎంబిసి గదుల కేటాయింపు ప్రాంతాలు,కాటేజీలు పరిసరాలు, వెంకన్న ఆలయం పరిసరాలు, సిఆర్ఒ ,రాంభగీచా ప్రాంతాలు, పిఏసిల వద్ద రోడ్లు, కాటేజీల గదుల వద్ద చెత్తాచెదారం ఊడుస్తూ కనిపించారు. సామాన్యభక్తులు బసచేసే గదులను శుభ్రం చేశారు. ఈ శ్రమదానంలో ఏకంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం,సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, డిప్యూటీ ఇఒలు, సూపరింటెండెంట్‌లు, ఉద్యోగ సంఘాల నాయకులు,ఉద్యోగులు ఒకరేమిటి అధికారుల నుంచి అటెండర్‌ల వరకు దాదాపు ఐదువేలమంది చీపుర్లుచేతబట్టారు. తిరుమలఅంతటా శుభ్రం చేశారు. మురికికాలువలను శుభ్రం చేసి, ఇరుక్కుపోయిన చెత్తను,చెదారాలను తొలగించారు. ఇదంతా తిరుమలలో పారిశుధ్యకార్మికులుగా పనిచేసిన సులభ్‌కాంట్రాక్టుకు చెందిన 3వేలమంది ఏకంగా నిరవధిక సమ్మెచేయడంతో శ్రీవారి భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పరిశుభ్రంగా ఉండేలా చేశారు. శ్రీవారి భక్తులే ఉద్యోగులకు భగవంతులుగా భావించే టిటిడి అధికారులు, ఉద్యోగులు తిరుమలలో అన్ని ప్రాంతాలను, స్థానికులుండే బాలాజీనగర్ వీధులను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములై సొంత ఇంటి పనిలా కార్యోన్ముఖులయ్యారు. అంతేగాక తిరుమలలో పారిశుధ్య నిర్వహణ కోసం ఇప్పటికే ఐదు ఏజెన్సీలకు వర్కుఆర్డర్ ఇచ్చామని, వీరు వివిధ జిల్లాలు,రాష్ట్రాల నుండి కార్మికులను సమీకరించి తీసుకు వస్తున్నారని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. వీరికి కనీస వేతనాలు, అన్ని సౌకర్యాలు కల్పించడంతోబాటు శ్రీవారి దర్శనం, సబ్సిడీపై లడ్డూప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుం టు న్నామన్నారు. ప్రస్తుతం భక్తులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా టిటిడి అధికారులు, ఉద్యోగులు, శ్రీవారిసేవకులు పారిశుధ్య పనుల్లో పాల్గొంటున్నామని చెప్పారు. కష్ట సమయంలో టిటిడి యాజమాన్యానికి సహకరించిన ఉద్యోగులకు, మీడియా మిత్రులకు, మీడియా యాజమాన్యాలకు, శ్రీవారి సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా తిరుమలలో పారిశుధ్యం నిర్వహణకు కార్మికులుగా మారి శ్రమదానం చేసిన అధికారులు, ఉద్యోగుల విషయం ఇప్పుడు రాష్ట్రంలోనేగాక ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ఒక మేల్కొలుపుగా మారింది. టిటిడిలో అధికారులు, సిబ్బంది, ఉద్యోగుల సేవలను వేలాదిమంది భక్తులు అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో రాజీలేదు :సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయంలో ఎలాంటి పరిస్థితులున్నా వాటితో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రజలకు మేలుచేసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అహరహం శ్రమిస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసి కాలనీలో ఎంపి నిధులు రూ.70 లక్షలతో చేపడుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్ర భవన నిర్మాణానికి ఆదివారం ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివద్ధి క్రమంలో చిల్లకల్లు రోడ్డులో దాదాపు రూ.3 కోట్ల టిటిడి నిధులతో కళ్యాణ మండపం నిర్మిస్తున్నామని, అలాగే కోదాడ రోడ్‌లో 74 సెంట్లజిల్లాపరిషత్ స్థలంలో షాదీఖానా ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోవుండగా నిర్లక్ష్యం చేసిన ప్రజల అవసరాలను గుర్తించి వాటిని ప్రాధాన్యతా క్రమంలో నిర్మాణాత్మకంగా చేపడుతున్నామని అన్నారు.

**పద్మశాలీల కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయిస్తాం:** జగ్గయ్యపేట పట్టణంలో పెద్ద సంఖ్యలోవున్న పద్మశాలీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలను అందిస్తుందని, వారు కోరిన విధంగా కమ్యూనిటి భవనానికి 25 సెంట్ల స్థలాన్ని ఏర్పాటుచేస్తామని ప్రభుత్వవిప్ ఉదయభాను వాగ్దానంచేశారు. ఆదివారం సంఘ నాయకులు ఉదయభానును కలుసుకుని వినతిపత్రం సమర్పించి శ్మశాన స్థలంలో అవసరాలను గుర్తించి వాటి నిర్మాణానికి రూ.35 లక్షల నిధులు మంజూరుచేయించాలని కోరారు. స్పందించిన ఉదయభాను తక్షణమే రూ.20 లక్షల నిధులు మున్సిపాల్టీ ద్వారా కేటాయిస్తామని, అందకు అవసరమైన అంచనాలను రూపొందించాలని మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రకు సూచించారు. కమ్యూనిటీ భవన ఏర్పాటుకు చిల్లకల్లు మార్గంలో స్థలం ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తానన్నారు. ఉదయభాను సానుకూల స్పందనపై సంఘ నాయకులు కృతజ్ఞతలు



ఎంఎల్ఏ సామినేని ఉదయభానుకు వినతి పత్రం అందజేస్తున్న జగ్గయ్యపేట పద్మశాలీ సంఘ నాయకులు

తెలిపారు.

కాగా ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, పద్మశాలీ సంఘ అధ్యక్షులు వెలిమేటి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి భారత జగన్, సంఘ ప్రతినిధులు నక్కా రాములు, మేకా వెంకటేశ్వర్లు, చెరుపల్లి నాగరాజు, గోసిక శ్రీనివాసరావు, కర్నాటి రాజేశ్వరి, బొడ్డు వెంకటలక్ష్మి, అల్లి రవిచంద్, మెటికల శ్రీనివాసులు, అల్లి లక్ష్మీకిషోర్, యలదండి శ్రీనివాసరావు, సంగెపు రాజశేఖర్, కుప్పడపు సురేష్, పొట్టాబత్తిన రఘునాధ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్ రాయల్స్‌పై ముంబయి ఇండియన్స్ విక్టరీ

### ఆరు వికెట్ల తేడాతో రాజస్థాన్ ఓటమి

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 43వ మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. రాజస్థాన్ రాయల్స్‌తో ముంబయి ఇండియన్స్ తలపడిన మ్యాచ్ ఆద్యంతంరక్తికట్టించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన రాజస్థాన్ రాయల్స్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 212 పరుగులు భారీ స్కోరు నమోదుచేసింది. రాయల్స్ యంగ్ ఓపెనర్ యశస్విజైస్వాల్ 62 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. 124 పరుగులుచేసి మూడో యువ బ్యాటర్‌గా నిలిచాడు. మొత్తం 16 ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లు సాధించి ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేపట్టిన రాజస్థాన్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 212పరుగులుచేసింది. కాగా లక్ష్యఛేదనలో ముంబయి ఇండియన్స్ నాలుగు వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసి ఫ్యాన్స్ ఉత్కంఠ మధ్య మ్యాచ్‌ను గెలిచింది. నిర్ణీత 20 ఓవర్లలో మూడు బంతులు మిగిలి ఉండగానే ముంబయి ఇండియన్స్ విజయం సాధించింది. ఇక రాజస్థాన్ టీమ్‌లో జైశ్వాల్ తప్ప మిగిలినవారు ఎవ్వరూ కూడా కనీసం చెప్పుకోదగిన స్కోరునమోదుచేయలేకోయారు. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో అర్షద్‌ఖాన్ మూడు వికెట్లుతీస్తే పియూష్ చావ్లా రెండు జోఫ్రా ఆర్చర్ రిలే మెరాడిత్‌లు చెరొక వికెట్‌తీసారు. ఐపిఎల్ 2023సీజన్‌లో ఇప్పటికే కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ 104, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ హ్యారీబ్రూక్ 100 సెంచరీలుసాధించారు. ఇపుడు అదేకోవలోకి యశస్విజైశ్వాల్‌చేరాడు. రాయల్స్ కెప్టెన్ సంజుశాంసన్ ముందు బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దాంతో జైశ్వాల్‌తో కలిసి ఇన్నింగ్‌న ప్రారంభించిన జోస్‌బట్లర్ 18 పరుగులు మాత్రమేచేసాడు. తర్వాత వచ్చిన కెప్టెన్ సంజుశాంసన్ 14, దేవదత్ పడిక్కల్ రెండు, జేసన్ హోల్డర్ 11 సిమ్రాన్ హెట్మెయిర్ ఎనిమిది, ధ్రువ్‌జురేల్ రెండు వరుసగా తక్కువ స్కోర్లకే క్రీజును వీడివెళ్లారు. ఒక ఎండ్‌లో వికెట్లు పడుతున్నా చివరివరకూ పట్టుదలతోక్రీజులో నిలిచిన జైస్వాల్‌మరింత దూకుడుగా ఆడి జోఫ్రా ఆర్చర్‌కి బ్యాక్‌టుబ్యాక్ సిక్సర్లు బాదాడు. సహచరులనుంచి లభించిన కొద్దిపాటిసాయంతోనే రాజస్థాన్‌కు అత్యంత మెరుగైన స్కోరును అందించాడు. జైశ్వాల్ ఈమ్యాచ్‌లో అత్యంత పిన్నవయసులోనే సెంచరీచేసిన నాలుగోప్లేయర్‌గా నిలిచాడు. 21 ఏళ్ల 123రోజుల జైశ్వాల్ కంటే ముందు మనీశ్‌పాండే టాప్‌లో ఉన్నాడు. మనీశ్ 19 ఏళ్లవయసులోనే శతకం బాదాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడకుండానే సెంచరీ బాదేసిన ఐదో ప్లేయర్‌గా కూడా జైస్వాల్ నిలతిచాడు. అలాగే ముంబయి పై రాజస్థాన్ టీమ్‌చేసిన అత్యధిక స్కోరు ఇదేకావడం గమనార్హం.



# కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం!

### ఎన్నికల పరిశీలకుడిగా పిసిసి కోఛైర్మన్ చిట్టిబాబు



**తిరుపతి,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్రప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అభ్యర్థులను గెలిపిస్తారని ఆంధ్రప్రదేశ్ పిసిసి ఎస్సీ సెల్ విభాగం కో ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు ఆకాంక్షించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని జోస్యం చెప్పారు. కర్నాటక ప్రజలకు మాయమాటలు చెబుతున్న బిజెపికి ఘోరపరాజయం తప్పదని అన్నారు. తిరుపతికి చెందిన పిసిసి ఎస్సీ సెల్ కో ఛైర్మన్ చిట్టిబాబును కర్నాటక ఎన్నికలకు దేవనహళ్ళి ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా నియమిస్తూ ఏఐసిసి ఎస్సీ విభాగం ఛైర్మన్ రాజేష్ లిలోతియా ఉత్తర్వులు ఇచ్చారు. బిజెపి కేంద్రంలో, కర్నాటలో అధికారం చేపట్టిన తరువాత పేదల సంక్షేమాన్ని,ముఖ్యంగా దళితులను విస్మరించిందని ఆరోపించారు. కేవలం బడా కార్పొరేటర్లకు అండగా నిలిచి వారికి అనుకూలంగా నిర్ణ యాలు తీసుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. కాంగ్రెస్‌పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ, అభిమానం చూసి తట్టుకోలేక పార్టీ జాతీయనాయకుడు రాహుల్‌గాంధీపై కక్షసాధింపు చర్యలకు ఉపక్ర మించిందని వాపోయారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్‌డీజిల్ ధరలు పెంచి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. దీనిపర్యవసానంగా కర్నాటక ఎన్నికల్లో బిజెపి ఓటమిని మూటగట్టు కోనుందని చిట్టిబాబు జోస్యం చెప్పారు. దేవనహళ్ళిలో అన్ని వర్గాల ప్రజలను కలుకునిపనిచేసి కాంగ్రెస్ గెలుపు సునాయాసమయ్యేలా విస్తృత ప్రచారం చేస్తామని అన్నారు. పిసిసి ఎస్సీ విభాగం ఛైర్మన్ సాకేశంకర్, మాజీ ఛైర్మన్ కొరివి వినయ్‌కుమార్ సహకారంతో కర్నాటక ఎన్నికల్లో తెలుగు ఓటర్లను కాంగ్రెస్ ఆకట్టుకుంటుందన్నారు.



షేక్ కరిముల్లాను సత్కరిస్తున్న నిర్వాకులు

## ప్రేమతత్వమే సాహిత్యం అంతిమ లక్ష్యం కావాలి

### ఆంధ్రప్రదేశ్ ముస్లిం రచయితల సంఘం వ్యవస్థాపకుడు, కవి షేక్ కరిముల్లా

**గుంటూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు సాహిత్యంలో ఎన్నో రకాల వాదాలున్నప్పటికీ అంతిమంగా కవుల లక్ష్యం మనిషితనం, మానవత్వమేనని సుప్రసిద్ధకవి, ఆంధ్రప్రదేశ్ ముస్లీం రచయితల సంఘం వ్యవస్థాపకుడు షేక్ కరిముల్లా అన్నారు.నవ్యాంధ్ర రచయితల సంఘం, డాక్టర్ పట్టాభి కళా పీఠం ఆధ్వర్యంలో ఆదివారం బ్రాడీపేట సర్వీసు హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో శ్రీశ్రీ జయంతి -మేడే సందర్భంగా 'కవిమిత్రుల కలయిక-కవి సమ్మేళనం' కార్యక్రమం జరిగింది.. ముఖ్యఅతిథిగా కరిముల్లా మాట్లాడారు. ప్రేమను ,ప్రేమతత్వాన్ని మించి గ్రంథం కానీ మత గ్రంథం కానీ లేదన్నారు. ఎదుటి వ్యక్తి యొక్క మనసుని ముక్కలు చేయటం ప్రేమతత్వం కాదన్నారు. నేడు సాహిత్యరంగంలో ప్రేమతత్వం కంటే ఇగోయిజమే ప్రధానపాత్ర పోషిస్తోందన్నారు. ముక్కలవుతున్న సమాజాన్ని కలిపి కుట్టాల్సిన సాహిత్యరంగమే దురదృష్టవశాత్తూ కులాలుగా మతాలుగా చిలికిపోతున్న విపత్కర పరిస్థితులను చూడాల్సి వస్తోందన్నారు.. కవులు, రచయితలు కులాల దగ్గర మతాల దగ్గర ఆగిపోకూడదని అన్నారు. సర్వమానవ సౌభ్రాతృత్వమే సాహిత్యం అంతిమ లక్ష్యం కావాలన్నారు. శ్రీశ్రీ కలలుగన్న సామ్యవాదం అదేనన్నారు.. సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ, తెలుగు భాష అంతరించిపోతున్న తరుణంలో కవులు, రచయితలు భాషకోసం ఉద్యమాలు చేయాల్సి ఉందన్నారు.. సాహిత్యకార్యక్రమాలకు విద్యార్థులు రాలేకపోతున్నారని అన్నారు. కాబట్టి రచయితల సంఘాలు విద్యార్థుల దగ్గరకే కార్యక్రమాలను తీసుకెళ్లాలన్నారు.. శ్రీశ్రీ బంధువు, రచయిత,కవి డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ, శ్రీశ్రీ అనే రెండక్షరాలు సమసమాజ నిర్మాణానికి ఎక్కుపెట్టిన రెండు బాణాలు అన్నారు. సమాజాన్ని నిరంతరం కాపలా కాసేరక్షణ కవచాలని అన్నారు. కార్యక్రమంలో 'కాలంసాక్షిగా' షేక్ అబ్దుల్ హకీమ్ రాసిన అబాబీలు నూతన కవితా ప్రక్రియ పుస్తకాన్ని సుప్రసిద్ధ కవయిత్రి షేక్ బషీరున్నీసాబేగం సమీక్షించారు.. తొలుత బండికల్లు జమదగ్ని స్వాగతం పలికిన సభకు నవ్యాంధ్ర రచయిత సంఘం గుంటూరుజిల్లాశాఖ అధ్యక్షుడు డాక్టర్ తూములూరి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్టు బండారు సురేష్ శ్రీశ్రీ రాసిన 'కవితా ఓ కవితా' పూర్తి కవితను చూడకుండా చదివి సభికుల్ని ఆశ్చర్యపరిచారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో షేక్ బషీరున్నీసాబేగం, తాటికోల పద్మావతి, పింగళి భాగ్యలక్ష్మి, విజయ్ గోలి, అనిల్ దార్వేముల, బషీర్, ఖాదర్ బాషా, అబ్దుల్ హకీం జానీ తదితర కవులు శ్రీశ్రీగురించి, శ్రీశ్రీ సాహిత్యం గురించి కవితలు విన్పించారు. అనంతరం ముఖ్యఅతిథి షేక్ కరిముల్లాను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# ఆదిరెడ్డి కుటుంబానికి టిడిపి అండగా నిలుస్తుంది

### కాకినాడ జిల్లా పార్లమెంటు టిడిపిఅధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, హరీష్ బాలయోగి

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఆదిరెడ్డి అప్పారావు, వాసు కుటుంబానికి అన్ని విధాలా తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని కాకినాడ జిల్లా పార్లమెంటు టిడిపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్, అమలాపురం పార్లమెంటు టిడిపి ఇంచార్జి హరీష్ బాలయోగి అన్నారు. ఆదిరెడ్డి భవానిని పరామర్శించి అధైర్యపడవద్దని అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం సిఐడీ కార్యాలయం వద్దకు చేరుకుని పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నేతలు ఆదిరెడ్డి అప్పారావు, వాసులది అందరికీ తెలిసిన చిట్‌ఫండ్ వ్యాపారమేనని రాజమండ్రిలో బలమైన నాయకుడుగా ఆదిరెడ్డి కుటుంబం నిలుస్తుండటంతో చూసి ఓర్వలేక అక్రమ అరెస్టులు చేసారని విమర్శించారు. అరెస్టులతో ప్రజాభిమానాన్ని విడదీయలేరని దుయ్య బట్టారు. సీఎం జగన్ అభివృద్ధిని ప్రక్కన పెట్టి ప్రతిపక్ష నేతల అరెస్టులతోనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని డైరక్షన్ అంతా సజ్జలతోనే నడుస్తోందని జగన్ రెడ్డికి హోంమంత్రికి పాలనతో సంబంధం లేదని అంతా సజ్జలమయం అన్నారు. చంద్రబాబు, లోకేష్ సభలకు వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేకే అక్రమ అరెస్టులతో భయపెట్టాలని జగన్‌రెడ్డి ఆలోచన అని ఆరోపించారు. నవీన్ వెంట కాకినాడ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కోర్పు సాయితేజ, తదితరులు ఉన్నారు.



వార్త

అర్హత లేనివారే
పొగడ్తలంటే అత్యాశపడతారు.
-ప్లూటార్క్

# తెగని వివాదం 'డోక్లాం'

భారత్, చైనా,భూటాన్ దేశాలమధ్య కీలకంగా ఉన్న డోక్లాం ఇపుడు మూడు దేశాలమధ్య కేంద్ర బిందువుగా మారింది. ఐదేళ్లక్రితం ఇదే ప్రాంతంలో భారత్, చైనా సైన్యం మధ్య 72 రోజులపాటు నెలకొన్న ఉద్రిక్తతలు, ప్రతిష్టంభన ఆపై ఇరుసేనలు వెనుదిరిగిన సంఘటన ఇప్పటికీ అంతర్జాతీయ చిత్రపటంపై కొనసాగుతూనే ఉంది.ఇపుడు ఆ ప్రాంతం స్వాధీనంకోసం భూటాన్‌తో ఉన్న సరిహద్దు ఒప్పందంపై పరిష్కారంచేసుకోవాలంటూ భూటాన్‌పై చైనా ఒత్తిడిని పెంచుతోంది.ఈ ఒత్తిడివల్ల ఇపుడు భూటాన్ భారత్‌ను ఒప్పించాల్సి వస్తోంది.అయితే అందుకు భారత్ అంగీకరించే అవకాశం ఎంతమాత్రంలేదు. ఎందుకంటే డోక్లాం ఉన్న ప్రాంతం ఈ మూడుదేశాలకు కీలకమైన ప్రాంతంలో ఉంది.ఈ ప్రాంతంనుంచి ఎవ్వరైనాసరే సిలిగురి కారిడార్ మీదుగా భారత్‌లోకి సులువుగా ప్రవేశించవచ్చు. ఇప్పటికే భారత్‌ను నలువైపులా దిగ్బంధం చేయాలన్న కుట్రలతో నిలువెల్లా కసరత్తులు చేస్తున్న డ్రాగన్ ఇపుడు డోక్లాం సరిహద్దు ప్రాంతంపైనే ఎక్కువ ఫోకస్‌పెట్టిందంటే అటు భూటాన్, ఇటు భారత్‌కు అంతర్గత భద్రత ముప్పు ఎదురవుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. ఇప్పటికే భూటాన్, భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌ప్రాంతాలు తమవేనని చెపుతున్న చైనా మేమే వాటికి స్వయంప్రతిపత్తిని కల్పించామని కల్లబొల్లి వాదనలు వినిపిస్తోంది. దక్షిణచైనా భూభాగంలోనిదే అరుణాచల్‌ప్రదేశ్ అంటూ అంతర్జాతీయ వేదికలపై వల్లె వేస్తోంది. అయినా కూడా భారత్ ఇస్తున్న ప్రతిఘటనలతో చైనా అవకాశం కోసం నక్కిఉంటోంది. ఇపుడు సరిహద్దు ఒప్పందం జరగాలంటే భూటాన్ భారత్‌ను ఒప్పించాల్సి ఉంటుంది. అత్యంత మిత్రదేశంగా కొనసాగుతున్న భూటాన్‌కు లక్షల మిలియన్ డాలర్ల ఆర్థిక సైనిక సాయం అందిస్తున్న భారత్ డోక్లాం సరిహద్దు చైనాకు వెళుతుందంటే ససేమిరా అంగీకరించదన్నది తెలిసిందే. అందుకోసమే ఇపుడు భూటాన్‌పైనే ఒత్తిడిపెంచి చాపకిందనీరులా డ్రాగన్ తన కుయుక్తులను ప్రయోగిస్తోంది. డోక్లాంకు సమీపంలోనే భారత్‌లోని ఈశాన్య ప్రాంతంలో కీలకమైన సిలిగురి కారిడార్ ఉంది.ఈ సరిహద్దును వదిలేస్తే భారత్‌కు అంతర్గతముప్పు ఎదురవుతుంది.భారత ప్రధాన భూభాగాన్ని ఈశాన్య రాష్ట్రాలతో కలిపేలా 22 కిలోమీటర్ల నిడివికలిగిన ఈ కారిడార్‌పైనే ఇపుడు డ్రాగన్ దృష్టి మళ్లించింది. అందుకోసమే ఇపుడు భూటాన్‌పై సరిహద్దు పరిష్కారంకోసం ఒత్తిడిని పెంచుతోంది. సరిహద్దుసమస్య అనేది మూడుదేశాల సమస్య అని, రెండు పెద్దదేశాలు కలిసివస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుందని ఇటీవలే భూటాన్‌ప్రధాని లోటే త్సేరింగ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. 50ఏళ్లనుంచి చైనా భూటాన్‌ల మధ్య ఈ చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి.అంతేకాకుండా చైనా తమభూభాగంలోకి రాలేదంటూ వెనకేసుకు వచ్చిన భూటాన్‌ప్రధాని వ్యాఖ్యలు భారత్‌ను కలవరపెట్టాయి. చైనాకు దగ్గరవుతున్నట్లుగా ఆయన వ్యాఖ్యలున్నాయి. దీనితో డోక్లాం ట్రైజంక్షన్ పరంగా భూటాన్ తన వాదనలను బలంగా వినిపించడంలేదని భారత్‌లోని విదేశాంగ నిపుణులుసైతం పేర్కొంటున్నారు.గతంలో కూడా 1996లో చైనా భూటాన్‌ల మధ్య సరిహద్దుం ఒప్పందం దాదాపుగా ఖరారయినట్లే భావించారు. డోక్లాం పరంగాభారత్ జోక్యంతో ఆ ఒప్పందం ఆనాడు నిలిచిపోయింది. భూటాన్ పరిసరాల్లో 3488 కిలోమీటర్ల సరిహద్దు ఉందని భారత్ చెపుతోంటే రెండువేల కిలోమీటర్ల సరిహద్దు ఉందని చైనా వాదిస్తోంది. ఇరుదేశాల సరిహద్దు లద్దాక్ నుంచి మొదలై అరుణాచల్‌ప్రదేశ్‌వరకూ ఉంది. అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా తమ పరిధిలోని దక్షిణ టిబెట్ అని ఈప్రాంతంపూర్తిగా మాదేనంటూ చెపుతున్న చైనాతరచూ వాదనలకు సైతం దిగుతోంది.1949లోనే భారత్ భూటాన్‌లు ప్రత్యేక ఒప్పందంపై సంతకాలుచేస్తూ భారత్ భద్రత అంశాలను కూడా వీటిలో చేర్చారు. 2007లో చేసిన సవరణ ఒప్పందం భూటాన్‌కు విదేశాంగవిధానం, సైనిక కొనుగోళ్లపరంగా స్వేచ్ఛను పొందుపరిచారు. భూటాన్ బలగాలకు భారత సైనికులు ఇప్పటికీ శిక్షణ ఇస్తూనే ఉంటారు.ఆదేశ ప్రధాన మిలిటరీ కేంద్రం డోక్లాంకు 20 కిలోమీటర్లదూరంలోని 'హా' పట్టణంలోనే ఉంది. డోక్లాంపై భారత్ చూసీచూడనట్లుంటే భూటాన్ చైనాతో ఒప్పందానికి సై అంటుంది అందువల్ల అలాంటి ఒప్పందానికి ఆస్కారమే లేదని భారత్ ఇప్పటికీ చేస్తున్న వాదనలను అలాగే కొనసాగిస్తే తప్ప మన అంతర్గత భద్రత మరింత పటిష్టం కాబోదని స్పష్టంఅవుతోంది. అందువల్ల డోక్లాం నిర్వహణ అనేది భూటాన్‌కే వదిలేస్తే చైనా పరం అయిపోతుందన్నది నగ్నసత్యం అందుకోసమే అక్కడ భారత్ తన బలగాలను మొహరించింది.ఆనాడు భూటాన్ సైనిక మద్దతు కోరడంవల్లనే డోక్లాం ట్రైజంక్షన్‌లో భారత్ సైనికులు తమ సాహసాన్ని ప్రదర్శించగలిగారు. తూర్పు లడక్‌లో కూడా ఇదేపరిస్థితిని చైనా తెచ్చినప్పటికీ శిక్షణ పొందిన మన వీర జవాన్ల సాహసంతో డ్రాగన్ మూకలు వెనుదిరగక తప్పలేదు. ఓపక్క తైవాన్ మరోపక్క అరుణాచల్‌ప్రదేశ్ ఇపుడు భూటాన్ ఇలా సరిహద్దులను చెరిపేసే ప్రక్రియకు చైనా అత్యంత ప్రాధాన్యతనిస్తుండటం పొరుగుననే ఉన్న భారత్‌లాంటి దేశాలకు ప్రమాదమే. నిత్యం ఇప్పటికీ సరిహద్దు వివాదాలతో రెండు దేశాలు పరస్పరం వాదులాడుకుంటున్న నేపథ్యంలో ఇపుడు డోక్లాం జంక్షన్ కోసమే సరిహద్దు వివాదంపై ఒప్పందానికిపట్టుబడుతున్న చైనా ఆ జంక్షన్ సాధించుకున్నదంటే అటు భూటాన్, ఇటు భారత్‌కు సైతంఎంతోముప్పు కలుగుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.అదేజరిగితే ఈశాన్యప్రాంతంలోని సిలిగురి కారిడార్‌కు మరింతగా భద్రతపెంచుకోవాలి.సైనిక బలగాలను మరింతగా మొహరించాలి. అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దుప్రాంతంలో భారత్‌మరింతగా బలగాలను మొహరించి అంతర్గతభద్రతను మరింతగా కట్టుదిట్టం చేసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

నిరంతరం ఎదుటివారి మెప్పుకోసం తాపత్రయపడేవాడు తన సహజగుణాలు, మనశ్శాంతి కోల్పోతాడు.



ఖాండేకర్

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు

### చెప్పడానికేనా నీతులు?

**అవినీతి** అంతం మా పంతం అంటూ 2014లో అధికారంలోకి వచ్చింది బిజెపి. అప్పటి నుంచి ఈ మాట చెబుతూ కాంగ్రెస్ పార్టీతో ఒక ఆటాడుకుంటూ వినోదిస్తోంది. దాన్నో అవినీతి పార్టీగా ముద్ర వేయడంలో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీని బలహీనపరచి మరో విజయం సాధించింది. క్రమక్రమంగా వివిధరాష్ట్రాల్లో అధికారంలోఉన్న ప్రాంతీయ పార్టీలను కూడా బలహీనపరిచే ప్రయత్నాలను మొదలు పెట్టింది. వాటినే అవినీతి పార్టీలంటూ ప్రచారం చేస్తోంది. ఏదో ఒక సాకు చూపుతూ ప్రతిపక్ష ప్రభుత్వాలకు చెందిన మంత్రులను, ఎమ్మెల్యేలను,ఎంపిలనుఇబ్బందులకు గురిచేస్తోంది. అరెస్టులు చేయిస్తోంది.అయితే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి జోలికి మాత్రం వెళ్లడం లేదు. ఆయన్ని పల్లెత్తు మాట అనటంలేదు.అరవింద్ కేజ్రీవాల్‌లాగా ధిక్కార ధోరణిని ప్రవర్తించి ఉంటే జగన్ పని ఎప్పుడో అయిపోయి ఉండేది. ఆయనమరోసారి కటకటాల వెనక్కి వెళ్లవలసి వచ్చేది. అదానీ, అంబానీలే కాదు జనగన్ లాంటి కోటీశ్వరులెందరో మోడికి స్నేహితులు. ఇదే జగన్‌కు క్షేమం.

-మిథునం, హైదరాబాద్

### బస్సుల కొరతను తీర్చాలి

**తెలంగాణ** బార్డర్ గ్రామాలలో బస్సుల కొరత అధికంగా వేధిస్తున్నది. ఉమ్మడిగా ఉన్నప్పుడు తెలంగాణ బార్డర్ గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ బస్సులు ఎక్కువ సంఖ్యలో తిరిగేవి. తెలంగాణ ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ బస్సులు బార్డర్ గ్రామాలలో తిప్పడంలేదు.ఇక తెలంగాణబస్సులు తిరుగుతున్నప్పటికీ అవి అరకొరగానే తిరుగుతున్నాయి. సాయంత్రం ఐదు దాటితే బస్సుల కొరకు చాలా సేపు పడిగాపులు కాయాల్సి వస్తుంది. బార్డర్‌గ్రామాలలో బస్సులకొరతను అధిమించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### మరమ్మతులు చేపట్టాలి

**శ్రీకాకుళంజిల్లా** మత్స్యలేశంలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆర్అండ్‌బి బంగ్లా శిథిలావస్థకు చేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చే పర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ బంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు.తర్వాత కాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్‌హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఈ రహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### గంజాయి ముప్పు!

**రాష్ట్రంలో** గంజాయి రవాణా,వినియోగం గణనీయంగా పెరుగుతున్న వైనం ఆందోళన కలిగిస్తున్నది. ఈ గంజాయి అక్రమ రవాణా, అమ్మకాల్లో పలువురు అధికార పార్టీ నేతలు పట్టుబడుతున్న వార్తలు నిత్యం పత్రికల్లోవస్తున్నాయి. మరోవైపు ఇలా పట్టుబడిన గంజాయి,రవాణా వాహనాలు పోలీసు అధికారులు దుర్వినియోగం చేస్తున్న వైనాలు వెలుగుచూస్తున్నాయి. రాష్ట్రంలో తగినంత మంది పోలీసు సిబ్బంది లేకపోవడం, ఉన్న సిబ్బందిరాజకీయ ఒత్తిళ్లకు లొంగి పనిచేయడంతో అసాంఘిక, అక్రమ, చట్టవిరుద్ధ కార్యక్రమాలను అదుపు చేయడం, సాధ్యం కాదని స్పష్టమవుతుంది. ఉపాధి,ఉద్యోగ అవకాశాల్లేక యువత పెడదారి పట్టడం కూడా సమస్యను తీవ్రం చేస్తున్న వైనం పాలకులు గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సామాన్యులు బలి

**ప్రభుత్వం** పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు వాటిని స్థాపించిన అధినేతలు సంక్షేమం పేరు చెప్పి శాశ్వత అధికారం కోసం ఎన్నికల్లో ఉచిత పథకాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఏర్పాటుకి తమ బెర్తును ముందే ఖాయం చేసుకుంటున్నారు. అమాయక జనానికి పచ్చనోట్లను ఎరగావేసి తమ సమీప ప్రత్యర్థిని ఓడించడానికి పరోక్షంగా రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళా ప్రజాబలంతో గెలిచిన అభ్యర్థులను అదే ప్రజాధనాన్ని ఎరగా వేసి, ఫిరాయింపుల పేరుతో తమ పార్టీలో కలుపుకుని ప్రజాస్వామ్యాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ వేదికగా ఖూనీ చేస్తూ ఎన్నికలను అపహాస్యం చేస్తున్నారు.సామాన్యులు పన్నులు కట్టే బానిసలుగా మాత్రమే మిగిలిపోతున్నారు. ఇప్పటి ఎమ్మెల్యేలు, ఎంపిలు తాము ప్రజాప్రతినిధులమని ఎప్పుడో మరచిపోయారు.అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘనలు.రాజకీయ ముసుగులో జరుగుతున్న ఆర్థిక ఉగ్రవాదం. ఇప్పటికైనా మేలుకోకపోతే శాశ్వతంగా కట్టుబానిసలుగా మిగిలిపోవాల్సిందే.

-బి.రెడ్డి, వెంపల్లి

### పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు

**ఇటీవల** విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నారు అనితెలుస్తోంది. కొన్ని కళాశాలలు మార్కులు ఎక్కువ రావాలని విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్నాయి. కొంతమంది అధ్యాపకులు విద్యార్థులను తమ తోటి విద్యార్థుల ముందే కొట్టి వారిలో నిరాశ కలిగిస్తున్నారు. ఇటువంటి కళాశాలల నుండి వేరే కళాశాలలకు మారడం మంచిది. అంతేగాని ఆత్మహత్య పరిష్కారం కాదు.

-ఎస్.కె.యాకుబ్ పాషా, ఖమ్మం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సర్కారు చదువులపై చిన్నచూపెందుకు?

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12శాతం నిధులు విద్యకు కేటాయించగా సాధించుకున్న స్వరాష్ట్రం లో అందుకు భిన్నంగా కేవలం ఆరుశాతం కంటే తక్కువ నిధు లను ఖర్చు చేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేసే కుట్ర పూరిత చర్యలకు పాల్పడుతుంది. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యకు తగినంత నిధులు కేటాయించకపోతే ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోలేకపోతే పేద, మధ్యతరగతి బలహీనవర్గాల ప్రజలు విద్యకు దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు. భవిష్యత్ తరాలకు మేలైన శాస్త్ర,సాంకేతిక, ప్రజాస్వామిక, లౌకిక విలువలతో కూడిన ప్రభుత్వ విద్యను సాధించుకునే విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రస్తుతం అందరిపై ఉంది.**

కామగోని శ్రావణ్

ఆధునిక ప్రపంచం మొత్తం విద్యారంగంలో శాస్త్రా, సాంకేతికతను అందిపుచ్చుకొని ముందుకు దూసుకెళ్తున్న తరుణంలో భారత విద్యావ్యవస్థపై మనం సమాలోచన చేయవలసిన సమయమిది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థపై తీసుకునే అనైతిక చర్యల వలన ప్రభుత్వ విద్యారంగ వ్యవస్థ ప్రమాణాలు రోజురోజుకూ దిగజారుతున్నాయనడంలో సందేహం లేదు.అమృత్ మహోత్సవాల్లతో విద్యకు ఒరిగిందేమీలేదు. 75 సంవత్సరాల మన స్వతంత్ర భారతదేశ అక్షరాస్యత రేటు కేవలం 77శాతం మాత్రమే. ప్రపంచ దేశాల అక్షరాస్యతతో మన భారతదేశ స్థానం 95వ ర్యాంకులో ఉన్నామంటే సంపూర్ణ అక్షరాస్యతను సాధించడంలో మనం ఎంత వెనుకబడి ఉన్నామో అర్థమవుతుంది. గతేడాది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 75 సంవత్సరాల భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా సంవత్సరకాలం పాటు ఆజాదీకా అమృత్ మహోత్సవాలు అలాగే వార్ ఘర్ తిరంగా పేరుతో ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కానీ ఈ 75 సంవత్సరాల భారత స్వతంత్ర్యంలో మన విద్యావ్యవస్థలో సాధించిన విజయాలు పురోగతి గూర్చి ఒకసారి మనకు మనం అంతర్మథనం చేసుకోవాలి. విద్యావ్యవస్థ ఏమేర మార్పు చెందింది, ఎంతవరకు శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుంది అనే విషయంపై లోతుగా చర్చించాలి. 2014 ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ భారత విద్యావ్యవస్థను అభివృద్ధి చేస్తామని మేఖాలే విద్యావిధానానికి బదులుగా నూతన అధ్యయనాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కానీ అందుకు పూర్తి విరుద్ధంగా యూనివర్సిటీలలో భూతవైద్యం, సంస్కృతం, పురాణాల వంటి కోర్సులను ప్రవేశపెట్టడం, యుజీసీని నిర్వీర్యం చేస్తూ ఆర్‌జెఎన్‌ఎఫ్ ఫెలోషిప్లను రద్దు చేయడం, కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో అధ్యాపక పోస్టులు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. అవి పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వ గణాంకాలతో చెప్పింది.కానీ ఖాళీలను భర్తీ చేయడంలో తీవ్ర జాప్యం చేస్తుంది. మరోపక్క పాఠ్యాంశాలలో భారత స్వతంత్ర అమరవీరుల చరిత్రను తొలగించడం, స్వాతంత్ర పోరాటంతో సంబంధం లేని వార్లను స్వాతంత్ర్య పోరాట యోధులుగా కీర్తిస్తూ పాఠ్యాంశాలలో చేర్చడం జరుగుతుంది. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో ఒక నూతన విద్యావిధానాన్ని రూపొందించి దీనిపై ఎలాంటి చర్చకు తావులేకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఏకపక్షంగా వ్యవహరించి ఆమోదించుకుంది.ఈ నూతన జాతీయ విద్యావిధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆయా రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కనీసం ఎన్ఈపిపై సరైన మార్గదర్శకాలు విడుదల చేయకుండా నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలుపరచాలని



కేంద్రం ముక్తకంఠంతో నొక్కి చెప్పడంపై ఆయా రాష్ట్రాలు నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలుపరచడంలో తర్జనభర్జన పడుతున్నాయి. కర్ణాటక సోషల్ స్టడీస్‌లో భగత్‌సింగ్‌కు సంబంధించిన పాఠ్యాంశాలను తీసివేయడం, సిబిఎస్ఈ పదవ తరగతి పాఠ్య ప్రణాళికలో డార్విన్ జీవ పరిణామం సిద్ధాంతాన్ని తొలగించడం భవిష్యత్తులో ఇంకా ఎలాంటి చర్యలకు పాల్పడుతారోనని మేధావులు విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల విద్యావ్యవస్థ నుండే విద్యార్థులు మెదళ్లలో మతతత్వపు విషబీజాలు ఎక్కించే ప్రయత్నాలు చాపకింద నీరులా ముమ్మరంగా జరుగుతున్నాయి. 65 సంవత్సరాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కల నెరవేరి స్వరాష్ట్రంలో మా బతుకులు బాగుపడతాయని అనుకున్న ప్రజల ఆకాంక్ష కలగానే మిగిలిపోయింది. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి తెరాస అధినేత ప్రస్తుత సిఎం కెసిఆర్ తెలంగాణ వస్తే కార్పొరేట్ విద్యావ్యవస్థను మూసివేస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థపై సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేజీ నుండి పిజి ఉచిత నిర్బంధ విద్యను అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ దాదాపు 17 వేలపై చిలుకు ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలకు సరిపడా నిధులు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేస్తూ మరోపక్క ప్రైవేట్ యూనివర్సిటీలకు ఎర్రతివాచీలను పరుస్తున్నారు. రాష్ట్రంలోని యూనవర్సిటీలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా వాటికి సరైన నిధులు కేటాయించకపోవడం వలన విద్యావ్యవస్థ, విద్యాప్రమాణాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ విద్య సమస్యల పుట్టగాఉన్నా మరోపక్క ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల్లో ఆకాశాన్ని తాకే ఫీజులు ఉండడంతో పేద, మధ్య బలహీనవర్గాలు చదువుకు దూరం అయ్యే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో సగానికిపైగా రెసిడెన్షియల్ పాఠశాలలు అరకొర వసతులతో కూడిన అద్దెభవనాలలో నడుస్తున్నాయి. వాటికి పూర్తిస్థాయి భవనాలు ఎప్పటికీ అందుబాటులోకి వస్తాయో కూడా తెలియని పరిస్థితి ప్రస్తుతం ఉంది. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాల్సి ఉన్నా కేవలం 0.38 శాతం నిధులనే కేటాయించి కేంద్రప్రభుత్వం చేతులు దులిపేసుకుంది. కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్రాలు తమబడ్జెట్లో 30శాతం నిధులు విద్యకు ఖర్చు చేయాల్సి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12శాతం నిధులు విద్యకు కేటాయించగా సాధించుకున్న స్వరాష్ట్రంలో అందుకు భిన్నంగా కేవలం ఆరుశాతం కంటే తక్కువ నిధులను ఖర్చు చేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేసే కుట్రపూరిత చర్యలకు పాల్పడుతుంది. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యకు తగినంత నిధులు కేటాయించకపోతే ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోలేకపోతే పేద, మధ్యతరగతి బలహీనవర్గాల ప్రజలు విద్యకు దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు. భవిష్యత్ తరాలకు మేలైన శాస్త్ర,సాంకేతిక, ప్రజాస్వామిక, లౌకిక విలువలతో కూడిన ప్రభుత్వ విద్యను సాధించుకునే విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రస్తుతం అందరిపై ఉంది. ●

# జిన్‌పింగ్ నోట శాంతి వచనాలు!

కనుమ ఎల్లారెడ్డి

నవ్వు కుందురంటే ఇదే. రష్యా ఉక్రెయిన్ యుద్ధ పరిష్కారానికి చైనా ముందుకు రావడం ఆహ్వానించదగ్గదే. అయితే హఠాత్తుగా శాంతియుత ధోరణిలో జిన్‌పింగ్ మాట్లాడడం సమంజసంగా లేదు. శాంతి చర్చలు జరగాలని, ఇరు పక్షాలకు అంగీకారమయ్యే విధానాలతోనే ఇది ముగింపు దశకు చేరుకోగలదని భారత్ ఎప్పుడో ఉటంకించింది. తగుదునమ్మా అంటూ చైనా ఇప్పుడు శాంతి అనే మాట పలకడం నివ్వెరపరుస్తోంది. ఒకపక్క భారత్ సరిహద్దులో, మరోపక్క అరుణాచల్‌ప్రదేశ్‌లో సమస్యలు సృష్టించి అక్కడ గ్రామాలకు పేర్లు మారుస్తూ పలు సమస్యలు సృష్టించింది. దీనికి భారత్ ధీటుగా స్పందించే సరికి వెనక్కు తగ్గింది. ఇప్పుడేమో మేము ఎప్పుడూ శాంతిపక్షమే అని అనడం దేనికి సంకేతమో తెలియడం లేదు.శాంతి చర్చలకు చైనా కట్టుబడి ఉంటుందని చెప్పడం నమ్మశక్యంగా లేదు. నీకు అంత చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాన్ని నిలుపుదల చేసి చైనా ఎప్పుడూ యుద్ధానికి వ్యతిరేకం అనే మాట నిలుపుకోవాలి. విశ్వంలోని పలు దేశాలు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలని గగ్గోలు పెడుతున్నాయి. భారత్ ప్రప్రథమంలోనే ఇది యుద్ధాలా యుగం కాదని శాంతితో మనం ముందుకుపోవాలని భారత్ ప్రధాని నరేంద్రమోడీ చెప్పడం గమనించదగ్గ విషయం. ఇటీవలే జిన్‌పింగ్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో టెలిఫోన్‌లో సంభాషిస్తూ సంక్షోభానికి రాజకీయ పరిష్కారం చూపాలని అణు వస్త్రాలపై అందరూ సమన్వయం పాటించాలని కోరారు. చైనాతో ఉక్రెయిన్‌కు సంబంధాలు నెలకొన్న పరిణామాలపై ఇరువురు తమతమ అభిప్రాయాలు పంచుకున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మానవాళిని భయపెడుతోందని దాని నివారణకు చైనా తన ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధిని ఉక్రెయిన్ ఇతర దేశాలలో పర్యటించడానికి పంపుతున్నట్లు చెప్పారు. రెండు దేశాల మధ్య నుంచి సహకారం, సంబంధాలు, దౌత్య విధానాలు కొనసాగుతున్నాయన్నారు. 31ఏళ్ల ద్వైపాక్షిక సంబంధాలు, భాగస్వామ్యం అనేది అభివృద్ధికి నిదర్శనమని మామధ్య సంబంధాలు ఎప్పుడూ నిరాశజనకంగా లేవు. రెండు దేశాలు పరస్పర సహకారానికి



కృషి చేస్తాయని జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలను జిన్‌పింగ్ ప్రశంసించారు. సార్వభౌమాధికారం అనేది ఒక దేశపు హక్కు. ప్రాదేశిక సమగ్రత, ఒకరి అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం కూడాతప్పు.అటువంటిది ఇక జరగదని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. మేము ఉక్రెయిన్‌తో సంబంధాలు మెరుగుపరుచుకుంటామని చైనా చెప్పడం గమనార్హం. అయితే చైనాను ఇప్పుడు నమ్మేస్థితిలో ఉక్రెయిన్ లేదు.ఒకపక్క రష్యాతో స్నేహం నెరపుతూనే ప్రత్యర్థి దేశం సార్వభౌమాధికారం, సమగ్రత అనే అంశాలు తెరపైకి తెచ్చి శాంతిపక్షమే మనం ఉండాలి అని చెప్పడం ఉక్రెయిన్ పట్ల అయినా ఎటువంటి ఆలోచన కలిగి ఉందో అర్థం అవుతోంది. ఈ వ్యాఖ్యలన్నీ రష్యాకు ఎప్పుడో తెలుసు. ఐక్యరాజ్యసమితిలో భద్రతామండలిలో ఇద్దరు దేశాలు శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నందువల్ల రష్యా కూడా శాంతి మార్గమే అని ఎప్పుడో చెప్పింది. కాని ఉక్రెయిన్ మాత్రం నాటోలో చేరడం పెద్ద తప్పు అని చాలా రోజులకు ఉక్రెయిన్ తెలుసుకోగలిగింది. ఈ విషయం ముందుగానే చైనా,ఉక్రెయిన్‌కు చెప్పిఉంటే బాగుండేది.నాటోలో చేరకు, అది నీ భవిష్యత్తుకు దెబ్బ అని ఎందుకు చెప్పలేకపోయింది? ఇప్పుడేమో చర్చలు, సంప్రదింపులతోనే ఉక్రెయిన్ సంక్షోభానికి పరిష్కారమని శాంతివచనాలు పలకడం ఆశ్చర్యమనిపిస్తోంది. ఉక్రెయిన్, చైనాకు సంబంధాలు ఉన్నా అవి అంతా లోలోపలే. వాస్తవానికి చైనా,రష్యాపక్షమే. అమెరికాను ఎదుర్కోవాలంటే రష్యాతో జతకట్టాలి అనే మిషతోనే చైనా, రష్యాను దగ్గరకు చేర్చుకుంటుంది.గతంలో రెండు దేశాల మధ్య సంబంధాలు అంతగా లేవు.అగ్రదేశానికి వ్యతిరేకంగా ఉన్న దేశాలన్నీ చైనాకు మిత్రపక్షమే.వాస్తవంగా విశ్వంలో ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయి. సూడాన్‌లో తిరుగుబాటు, ఆఫ్రికాలోని కొన్ని దేశాలలో ఆకలి, కరవు మొదలైన సమస్యలున్నాయి. వీటి నివారణ కోసం చైనా ఎందుకు కృషి చేయలేదు. సూడాన్‌లో చైనీయులు కూడా ఉన్నట్లు భోగట్ట. భారత్ అడుగుముందుకు వేసి ఆపరేషన్ కావేరి పేరుతో సూడాన్‌లో చిక్కుకున్న భారతీయులను రక్షిస్తోంది. ఏదిఏమైనా చైనా, ఉక్రెయిన్‌తో శాంతిచర్చలు జరగాలి అనుకోవడం కేవలంభ్రమ. ఇప్పుడు పరిస్థితి మించిపోయింది. తాడో,పేడో అన్నట్లుగా రెండు దేశాలున్నాయి.ఒకవేళ యుద్ధం ఆగాలంటే అమెరికానే చొరవ తీసుకుని ఉక్రెయిన్‌తో ఏమైనా సంభాషిస్తే కాస్త ఫలితం ఉంటుంది. కాని అగ్రరాజ్యం ఆ పనిచేస్తుందా అనేది ఎవరికీ అంతుబట్టని విషయం.●

# శ్రామిక శక్తి దోపిడీని నియంత్రించాలి

కోట దామోదర్

దేశ శ్రేయస్సు కోసం ఎండనకా, వాననకా, కాలాలకు అతీతంగా అహ ర్నిశలు శ్రమిస్తున్న శ్రామికులు ఈ దేశ ప్రగతికి మూలాలు. శ్రామిక శక్తిని మించిన ఆస్తి లేదు. కార్మికుల స్వేదం చిందించకపోతే ఏ దేశం ప్రగతిశీల మార్గంలో నడవబోదనడంలో అతిశయోక్తి లేదు. గుండు పిన్ను నుంచి విమానం వరకు ప్రతి వస్తువు తయారీకి శ్రామికుల శ్రమ ఎంతో అవసరం. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరు కార్మికులే. శ్రమనే నమ్మేకుని పనిచేసే ప్రతి ఒక్కరుశ్రామికులే. దేశ భవిష్యత్తు నిర్మాణంలో కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా అమెరికా, ఐరోపాలో అనేక పెద్ద పరిశ్రమలు స్థాపించబడ్డాయి.ఈ పరిశ్రమల్లో పనిచేయడానికి అసంఖ్యాక కార్మికులు అవసరం. దీంతో ఉత్పత్తిరంగంలో పెట్టుబడిదారులు, కార్మికులు అనే రెండు వర్గాలు ఏర్పడ్డాయి. పెట్టుబడిదారులు అధిక లాభాల కోసం కార్మికుల శ్రమను విచక్షణారహితంగా దోపిడీ చేయడం ప్రారంభించారు. కార్మికులతో రోజుకు కనీసం 16 గంటల నుంచి 20 గంటల వరకు పనిచేయించేవారు. 1806లో అమెరికాలోని పిలడెల్ఫియా నగరంలో ప్రేరణ పొందిన కార్మికులు మెకానిక్స్ యూనియన్ పేరుతో మొదటి ట్రేడ్ యూనియన్ స్థాపించారు. పనిగంటలు తగ్గించాలని, న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్లను గుర్తించాలని కర్మాగారాలలో కనీస వసతులు కల్పించాలని, తగినంత విశ్రాంతి నివ్వాలని కోరుతూ కార్మిక వర్గం విప్లవశంఖం పూరించింది. ఆ పోరాట జ్వాలలు అన్ని దేశాల ప్రాంతాలకు వ్యాపించాయి.1886 మే1న అమెరికాలో చికాగోలో 8 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ 18గంటల పని వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. ఆ ఉద్యమంలో ఎందరో కార్మికులు మరణించి తమ హక్కులు సాధించుకున్నారు. దేశ ప్రగతిని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా దేశ ప్రజలకు అవసరమైన ప్రతి వస్తువును ఉత్పత్తి చేస్తూ వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. నేటికీ శ్రామికశక్తి అసంఘటిత రంగంలోనే ఉండడం మరింత బాధాకరం. కార్మికుల చట్టాల్లో ఎన్నోమార్పులు వస్తున్నా వారి వేతనాలు, జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. చట్టాలు అమలవుతున్నా, ఆచరణలో మాత్రం వెనుకడుగు వేస్తున్నాయి. తత్ఫలితంగా కార్మికుల శ్రమకి తగ్గవేతనం ఇవ్వకుండా, పనిలో రక్షణలు లేకుండా, సమ్మె హక్కులు లేకుండా కనీసం వారు ఆరోగ్యంగా ఉండటానికి కనీసం భద్రత కల్పించకుండా వారిచేత వెట్టిచాకిరి చేయించుకున్నారు. బ్రిటిష్ పాలనలోని అమానవీయ కార్మిక విధానాలను, బానిస చట్టాలను స్వాతంత్ర్యానంతరం అనేక మంది కార్మికులు పోరాడి కార్మిక సంక్షేమమే ధ్యేయంగా 44 కార్మిక చట్టాలను రూపొందించుకున్నారు. ఈ 44 కార్మిక చట్టాల వల్ల కొంతమేరకు కార్మికులకు లాభం చేకూరిందన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మాత్రం 44 చట్టాలు రద్దు చేస్తూ కొత్తగా నాలుగులేబర్ కోడ్‌లు రూపొందించింది. ఈనాలుగు చట్టాల వల్ల కార్మికులు తమ హక్కులను కోల్పోయే అవకాశముందని, జీతాలలో వ్యత్యాసముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ కార్మిక హక్కులను దెబ్బతీస్తుందని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కార్మికుల డిమాండ్లపై సమ్మె నోటీసు ఇవ్వడానికి కేంద్రం ఒకప్పుడున్న 14 రోజుల గడువును 60 రోజులకు పొడిగించింది. సమ్మెకు




వ్యతిరేకంగా న్యాయస్థానానికి వెళ్లేందుకు యజమానులకు అవకాశం కల్పించారు. దీంతో న్యాయస్థానంలో కేసు ఉన్నంత వరకు కార్మికులు సమ్మెకు దిగలేని పరిస్థితి ఏర్పడుతుంది.అంతేకాకుండా ఇంతకుముందు 10మంది కంటే ఎక్కువమంది ఉద్యోగులు పనిచేస్తున్న సంస్థలను పరిశ్రమలుగా పరిగణించేవారు. ఇప్పుడు ఆసంఖ్యను 20కి పెంచగా చిన్నపరిశ్రమల కార్మికులు చట్టబద్ధమైన ఆరోగ్యం,భద్రత, సంక్షేమ పథకాల నుండి మినహా యించబడే ప్రమాదం ఉంది. పాతచట్టం ప్రకారం యాజమాన్యం యూనియన్‌లను గుర్తించే నిబంధన లేదు.ఏ యూనియన్‌అయినా కార్మికుల డిమాండ్లపై యాజమాన్యంతో చర్చలు జరిపే అవకాశం ఉండేది. కొత్త నిబంధనల ప్రకారం పరిశ్రమల్లో 51 శాతం లేదా అంతకంటే ఎక్కువమంది కార్మికులు ఉన్నట్లయితేనే యూనియన్‌గా పరిగణించబడుతుంది. వేతనాల కోడ్ నిబంధనల ప్రకారం ఉద్యోగుల వేతన విధానంలో పలు మార్పులు సంతరించుకున్నా యి. తత్ఫలితంగా కార్మికుడి టేక్‌హోమ్ పే తగ్గుతుందనికార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాల కోడ్ చట్టంప్రకారం ఉద్యోగి ప్రాథమిక జీతంకంపెనీ ఖర్చులో 50శాతం కంటే తక్కువ ఉండ కూడదు. ప్రస్తుతం చాలా కంపెనీలు బేసిక్ వేతనాన్ని తగ్గించి పై నుంచి ఎక్కువ అలవెన్సులు ఇస్తూ కంపెనీపై భారాన్ని తగ్గించు కుంటున్నాయి. దీంతో ఉద్యోగికి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. బేసిక్ వేతనం తగ్గడంవల్ల కార్మికుడి రిటైర్మెంట్ తరువాత జీవన ఉపాధికి చెల్లించబడే గ్రాట్యుటీ, పిఎఫ్, పెన్షన్‌లు భారీగాతగ్గే అవకాశముంది. ఈ వేతనాల కోడ్ వల్ల కార్మికుడికి తీవ్ర నష్టమే తప్ప లాభం లేదు.ఎందరో త్యాగాల ఫలితంగా కొట్లాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తి చెప్తూ యాజమాన్యం కోరితే 10 నుంచి 12 గంటల పాటు పనిచేయాలని, అందుకు ఎలాంటి ఓటీ (ఓవర్ టైమ్) వేతనాలను చెల్లించాల్సిన అవసరం లేదని చట్టం పేర్కొన్నది.ప్రైవేట్ రంగంలో 40ఏళ్ల పనిచేసిన వారికి ప్రభుత్వం ఇచ్చే పింఛను 2500లోపే. అది కూడా ముప్పైవేల జీతంతో పదవీ విరమణ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చే పింఛను. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసర నిత్యావసర వస్తువుల రేట్లు పెరగడం వల్ల మనిషి జీవన వ్యయం పెరిగింది. పెన్షన్ మాత్రం పెరగడం లేదు. 2500తో రిటైర్డ్ కార్మికులు ఏవిధంగా జీవనం కొనసాగించాలి. దేశంలోని ప్రజాప్రతినిధులు వారిజీతాలు, పెన్షన్స్ పెంచుకుంటున్నారు తప్ప కార్మికులకు ఎలాంటిన్యాయం చేయలేకపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రైవేట్ రంగంలోని కార్మికులకు సరైన పింఛను, కనీస వేతన పథకాన్నిఅమల్లోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కరోనా మహమ్మారి ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, మానవాళిని విపత్తులోకి నెట్టింది. కరోనా కారణంగా ఇప్పటికీ కోలుకొని పరిశ్రమలున్నాయనే చెప్పొచ్చు. కరోనా ప్రభావం వల్ల నష్టాలలో ఉన్నపరిశ్రమలు కార్మికులకు యేటా జీతాలు పెంచలేమని కొన్ని పరిశ్రమలు వెల్లడించాయి. అయితే కొన్ని లాభదాయక పరిశ్రమలు కూడా కరోనా ప్రభావం సాకుతో జీతాలు పెంచలేమని చెబుతూ కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. కరోనా ప్రభావంతో పరిశ్రమలు కాకుండా కార్మికులు ఎక్కువగా నష్టపోయారన్నది నమ్మలేని నిజం. పారిశ్రామిక రంగాల్లో పనిచేసే కార్మికులకు ఆరోగ్య సమస్యలతోపాటు ఆర్థిక సమస్యలు ఎక్కువగా ఉంటాయి. తమకు వచ్చే జీతం తక్కువగా ఉండడంతో పిల్లలను చదివించేందుకు కుటుంబ పోషణకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అనుకోకుండా అనారోగ్య సమస్యలు ఎదురైతే కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ దిక్కు. వేరే మార్గం లేదు. ఉద్యోగం ఉన్నంతకాలం ఇఎస్ఐపైనే ఆధారపడుతున్నారు. ఇక రిటైర్మెంట్ తర్వాత కార్మికుడి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేం. గ్రాట్యుటీ, పిఎఫ్, పెన్షన్ అన్నీ తక్కువ. కార్మికుడు ఎలా బతకగలడు. కావున ప్రభుత్వం కార్మికుల గురించి ఆలోచించి పదవీ విరమణ తర్వాత కూడా కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ●



విజయవాడ నగరంలో ప్రజలకు వేసవి దాహార్తి తీర్చేందుకు కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన అసోసియేషన్ ఆల్‌ఇండియా జనరల్ సెక్రటరీ కె.రవికుమార్, చిత్రంలో కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ రవి వర్మ తదితరులు.. వేసవికాలం వరకు మంచినీటి చలివేంద్రం పజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.






# విజయవాడ వార్త

## జాతీయ రహదారి-30పై పశుకళేబరాల దుర్గంధం

### .. పట్టించుకోని బాడవ టోల్ ఫ్రీ అధికారులు

**ఎ కొండూరు,ఏప్రియల్ 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు కృష్ణారావుపాలెం గ్రామాల మధ్య విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30 మార్జిన్‌లో గేదె కళేబరం వల్ల ఈ ప్రాంత ప్రయాణీకులు, ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిపై శుక్రవారం రాత్రి కారు ఢీకొనగా గేదె మృతి చెందింది. మృతి చెందిన గేదె కళేబరాన్ని ఎన్‌హెచ్-30 మైలవరం మండలం టోల్‌ప్లాజా అధికారులు తొలగించాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు చేపట్టకుండా ఆ పశు కళేబరాన్ని రహదారి పక్కన



వదిలివేయడం వల్ల ఆ కళేబరం కుళ్లి బాగా దుర్గందం వెదజల్లుతోంది. ఆ దుర్గంధాన్ని భరించలేక కొందరు వాహన చోదకులు బ్లీచింగ్, సున్నం కళేబరంపై చల్లారు. కాని గత రెండు రోజుల నుండి ఎన్‌హెచ్-30 టోల్ ప్లాజా (బాడవ) అధికారులు తొలగించకుండా ప్రతిరోజు వాహనదారుల నుండి టోల్ పీ కింద ఫ్లాస్ట్ ట్రాక్ కింద లక్షల్లో డబ్బు వసూలు చేస్తూ ఈ కళేబరాన్ని తొలగించకపోవడం, అలాగే ఈ జాతీయ రహదారిపై గేదెలు, ఆవులు, కోతులు, కుక్కలు వాహనాల ప్రమాదాల్లో మృతిచెంది రోడ్డుపై పడివున్న టోల్ ఫీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని జాతీయ రహదారి రేడియం లైట్ రంగులు మాసిపోయినప్పటికి కొత్తగా రేడియం స్టిక్కర్లు, రహదారిపై వైట్ రంగులు వేయాలని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టోల్‌ఫీ అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే రామచంద్రాపురం ప్రమాదకర మలుపులో సుమారు గత 10 సంవత్సరాల నుండి నిలిపి వేసిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఈ ప్రాంత ప్రయాణీకులు ప్రజలు ద్విచక్ర వాహన చోదకులు కేంద్ర రహదారుల రవాణా శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## 'మన్ కి బాత్ 'ను వీక్షించిన భాజపా నేతలు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేటలోని శ్రీమేధా కాలేజిలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ 100వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బిజేపి నాయకులు విద్యార్థులు బిజేపి కార్యకర్తలు పెద్దఎత్తున వీక్షించారు. హేమంత్ సోలంకీ ఆధ్వర్యంలో జాతీయ కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వల్లూరు జయప్రకాష్ నారాయణ, బిజేపి రాష్ట్ర లీగల్ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జీ జూపూడి రంగరాజు, బిజేపి రాష్ట్ర పబి ్లసిటీ డిపార్ట్‌మెంట్ ప్రముఖ్ పాలపాటి



రవికుమార్ ముఖ్య అతిథులుగా జరిగింది. సిఏ విద్యార్థులు చాలా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, ఆవుల వెంకటేశ్వరరావు, నూకల సాంబశివరావు ,ప్రకాశకావు, కన్నెగంటి శ్రీనివాస్, రాము, అరవపల్లి శ్రీనివాస్, రాఘవ, నరేష్, సూర్య, సిఏ విద్యార్థులు 70మందితో ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. పశ్చిమ నియోజకవర్గం నాలుగోమండలం అరండల్‌పేట 148, 150, 151శక్తికేంద్రంలో కేసనపల్లి శ్రీరామ్ నివాసంలో మండల అధ్యక్షులు పేమ్మరాజు సుధాకర్ బిజేపి జిల్లా ఉపాధ్యక్షురాలు మంత్రి సుగుణ, గంగాధర్ కేశనుపల్లి శ్రీరామ్, అశోక్ నాగసాయి, బజరంగ్ రామకృష్ణ, చైతన్య, చింతపల్లి వెంకట్, వీక్షించారు.

## మాస్టర్ మైండ్స్ విజయోత్సవ ర్యాలీ

**గుంటూరు విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల విద్యార్థులు ఎంఈసీ విభాగంలో అత్యుత్తమ మార్కులు సాధించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సంస్థ డైరెక్టర్ నాళం శ్రీకృష్ణ ప్రారంభించి మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంఈసీలో ఎస్. సాయిప్రజు 500మార్కులకు గాను 492సాధించిందని



తెలిపారు. 491కి పైగా ఆరుగురు, 490కి పైగా 12మంది, 480కి పైగా 147మంది, 450కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 430 మంది ఉన్నట్లు తెలిపారు. స్టేట్ టాప్-10లో 109మంది, టాప్-20లో 224మంది ఉన్నారని తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంఈసీలో టి. శశాంక్ 1000మార్కులకు గాను 982సాధించాడని పేర్కొన్నారు. 981కి పైగా నలుగురు, 975కి పైగా 47మంది, 950కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 900మంది ఉన్నారని వివరించారు. సీనియర్ ఇంటర్ ఎంఈసీ స్టేట్‌టాప్ -10లో 72మంది, టాప్-20లో 230మంది ఉనా ్నరని తెలిపారు. కార్యక్రమంలో కా ్యంపస్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

## గుంటూరు 'తూర్పు'లో అభివృద్ధిపై చర్చకు

# ఎమ్మెల్యే సిద్ధమేనా?

## అపనమ్మకంలో వైకాపా ప్రభుత్వం: మొహమ్మద్ నజీర్

గుంటూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అపనమ్మకంతో ఉందని గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్‌నజీర్ పేర్కొన్నారు.. ఆదివారం ఇక్కడి పార్టీకార్యాలయంలో నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వం 15 రోజుల నుంచి చేపట్టిన 'నువ్వే మా నమ్మకం' కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన కరువైందన్నారు.. ప్రభుత్వ ధనాన్ని వాలంటీర్లను వాడుకుని కొన్ని ఇళ్లకు తిరిగి స్టిక్కర్లు తగిలించి



రాష్ట్రంలో80శాతం ప్రజలు మద్దతు తెలిపారని, కోటి ఇరవై లక్షలు ఇళ్లను సందర్శించామని చెబుతున్న వైకాపా నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు.. గుంటూరు తూర్పుపరిధిలో 50 వేల ఇళ్లను సందర్శించామని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా కానీ, వైకాపా నేతలు కానీ అభివృద్ధిపై చర్చించటానికి దమ్ముధైర్యం ఉందా అంటూ నశీర్‌ప్రశ్నించారు..గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వైకాపా నాయకుల అవినీతి, అక్రమాలకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని ఎపుడు ఎన్నికలు వస్తాయా? అంటూ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.. కార్యక్రమంలో గుడిమెట్ల దయారత్నం, ఎర్రగుంట్ల ఆనంద్, గుడిపల్లి నవీన్ గిరి, గోళ్ల ప్రభాకర్, మహంకాళి నర్సింహారావు, ఎలచురి కిరణ్ పాల్గొన్నారు.

## 2న కేశినేని చిన్ని'చే కిడ్నీ రోగులకు ఉచిత మందులు పౌష్టికాహారం పంపిణీ

**ఎ కొండూరు, ఏప్రియల్ 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో కిడ్నీ రోగులకు సుమారు 300 మందికి విజయవాడ తెలుగుదేశం పార్టీ నాయకుడు కేశినేని ఫౌండేషన్ ఛైర్మన్ కేశినేని శివనాథ్ (చిన్ని) మే 2న ఉచితంగా మందులు, పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాన్ని ఉదయం 8 గంటల నుండి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో తిరువూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ శావల దేవదత్,



చెరుకూరి రాజేశ్వరరావు, పార్టీ శ్రేణులు పాల్గొంటారు. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు మండల ప్రాంత ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాల కిడ్నీ, డయాలసిస్ బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఊపిరితిత్తులపై అవగాహన సదస్సు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**

స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో ఊపిరితిత్తుల వా ్యధులపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. కళాశాల వైస్ ఛైర్మన్ డాక్టర్ ఆర్.రామకృష్ణ ముఖ్యఅతిధిగా విచ్చేసి ఆస్మా, లంగ్‌క్యాన్సర్ తదితర వ్యాధుల లక్షణాలను, వ్యాధి నిరా ్ధరణ పరీక్షలు చికిత్సకు అందుబాటులోఉన్న ఔషదాల గురించి పవర్‌పాయింట్



ప్రెజెంటేషన్ ద్వారా తెలిపారు. కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్ మధుసూదనరావు లు డాక్టర్ రామకృష్ణకు అభినందనలు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, హెచ్ఓడి డాక్ ్టర్ ఎన్.హేమకుమారి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అపత్కాల సమయంలో ఎటువంటి సహాయం కావాలన్నా

# ఓకే ఒక్క కాల్‌తో పరిష్కారం

**బాపట్ల.ఏప్రియల్30,ప్రభాతవార్త :** అపత్కాల సమయాల్లో ఎటువంటి వివిధ అత్యవసర సేవలకు వేర్వేరు నంబర్లు ఉడేవన్నారు. ఆయా సహాయం కావాలన్నా ఒకే ఒక ్క కాల్‌తో పరిష్కారం అబించేలా రాష్ట్రాలను బట్టి ఈ నంబర్లు మారిపోతుంటాయని నూతనంగా కేంద్రంప్రభుత్వం సరికొత్త హెల్ప్‌లైన్ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అధివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాన్‌ఇండియా పేరుతో పిలుస్తున్న అ హెల్ప్‌లైన్ నెంబర్ 112 తాజాగా ఈ హెల్ప్‌లైన్ పరిదిలోకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశంలోని 20 రాష్ట్రాలు వచ్చాయన్నారు. రోడ్డు ప్రమాదాలు ,ఆగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు గాయపడిన వారికి అత్యవసర సేవల కోసం 108, దాడులు వేదింపులకు గురైనప్పుడు పోలీసులను సంప్రదించడానికి డయల్ 100, వైద్య



సమవేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

వీటన్నింటిని కలిపి ఒకే నంబర్ పరిదిలోకి తీసుకువచ్చారన్నారు. అన్నిరకాల అత్యవసర సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ది ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్టు సిస్టమ్ అభివృద్ధి చేశారన్నారు. అత్యవసర సేవల కోసం సాయం కోరే వ్యక్తులు తమ ఫోన్ నుంచి 112కి డయల్ చేస్తు చాలునన్నారు. మహిళలు యువతులు, బాలికలు అభద్రతకు ,లైగింక వేదింపులకు గురవుతున్నా ,విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్నా తమను కాపాడుకోనెందుకు ఈ నెంబర్ కు ఫోన్ చేయవచ్చునన్నారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బ ంది ,గ్రామవార్డు సచివాలయ మహిళా పోలీసుల హెల్ప్‌లైన్ నెంబర్ 112 గురించి జిల్లా ప్రజలకు విస్తృతంగా సేవల కోసం 104కి ఆగ్ని మాపక 101, మరియు రైల్ మిత్ర 139 వంటి అవగాహన కలి ్పంచాలన్నారు.

# గడపగడపలో సంక్షేమం

**రాజుపాలెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** గడపగడపలో సంక్షేమం, సంస్కరణల సాహసోపేత నిర్ణయం సచివాలయం, ఇంటి వద్దకే పాలన లాంటి విప్లవాత్మకమైన చర్యలతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సుస్థిర పాలనను అందిస్తున్నారని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం నెమలిపురం-2 సచివాలయం పరిధిలోని నెమలిపురి, శ్రీనివాసనగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. 206 నివాసాలను సందర్శించి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలు అందించి, ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు చేసే రూ.20 లక్షలతో శాశ్వత వనరుల సమకల్పన,



సమస్యల పరిష్కారం అభివృద్ధి పనులకు వినియోగిస్తామని ఆయన వివరించారు. మండల పార్టీ కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యులు దొంతిరెడ్డి సునీతరెడ్డి, మండల నాయకులు బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తేలుకుట్ల చంద్రమౌళి, తోట లక్ష్మీనారాయణ, మండల ఇన్‌చార్జి పులిబండ్ల అశోక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ అచ్యుత శివప్రసాద్, నెమలిపురి సర్పంచ్ కొర్రకూటి వెంకాయమ్మ, కందులూరి నాగేశ్వరరావు, మస్తాన్, నల్లగొర్ల సీతారామయ్య, బంక పాపారావు, తాటికొండ అంకమ్మరాజు, వేదాద్రి, కొర్రకూటి అంకమ్మరాజు, వేదాద్రి, కొర్రకూటి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, గుత్త జిన్నియ్య, ఎంపిడిఓ తలుపుల శ్రీనివాసరావు, తహాశీల్దార్ నళిని, పలుశాఖల అధికారులర, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేత్రపర్వం.. శ్రీపుష్పయాగం, శ్రీనివాస కళ్యాణం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని గుంటూరు తిరుపతి శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం మర్రెడ్డి రామకృష్ణారెడ్డి, మృదుల దంపతుల నిర్వహణలో ఆలయ ప్రధానపూజారి పరుచూరి మాధవస్వామి, పరాశరం కృష్ణకిషోర్ బృందం ఆధ్వర్యంలో గీత జ్ఞాన యజ్ఞనిధి నారాయణం ప్రసాదాచార్యస్వామి వ్యాఖ్యానంతో అత్యంత భక్తిశ్రద్ధలతో విశేషంగా పాల్గొన్న భక్తుల గోవింద నామాలతో వివిధ రకాల పుష్పాలతో, తులసి, అనేక సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రాల నడుమ పుష్పయాగం నిర్వహించారు. ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, మెట్టు కృష్ణారెడ్డి, తదితర పాలకవర్గం పాల్గొ ్నన్నారు.



## ఎరా ప్రీ బుకింగ్ కోసం ఫ్లిప్‌కార్ట్‌తో మ్యాటర్ భాగస్వామ్యం

**విజయవాడ, ఏప్రియల్ 30, ప్రభాతవార్త :** టెక్ ఇన్నోవేషన్ స్టార్టప్ మ్యాటర్ దేశీయంగా వృద్ధి చెందిన ఈ-కామర్స్ మార్కెట్ ప్రాంగనం ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ భాగస్వామ్యంతో వినియోగదారులు అత్యంత సౌకర్యవంతంగా మ్యాటక్ ఎరా మోటార్ బైక్‌ను ముందస్తు బుకింగ్ చేయడంతో పాటుగా మ్యాటర్ ఎరా కొనుగోలు చేయడము చేయవచ్చు. వారు ప్రత్యేక ఆఫర్ల ప్రయోజనాలను పొందే అవకాశం లభిస్తుంది. తద్వారా అత్యంత ఆకర్షణీయమైన అవకాశంగా ఇది విద్యుత్ వాహనాల దిశగా మారేందుకు తోడ్పడుతుంది.




# బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

**కర్లపాలెం,ఏప్రియల్30,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ బాగా కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించి ఉన్నత స్థాయిలో ఎదిగి అనేక మందికి మార్గదర్శకంగా ఉండాలని మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి అన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో అదివారం అత్యదిక మార్కులు సాధించిన విద్యార్థి పవన్‌రెడ్డిని అభినందించారు.



ఈసందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ ఇటివల వెలువడిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కర్లపాలెం కి చెందిన అక్కా వ్యాపారి అక్కల రమనరెడ్డి కుమారుడు పవన్‌రెడ్డి 99.73 మార్కులు సాధించి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన విద్యార్థి పవన్‌రెడ్డిని అశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి,మండల పరిషత్ ఉపాధ్యక్షులు కాగిత బుల్లియ్య,కొత్తనందాయపాలెం ఉపసర్పంచ్ వెంకటరెడ్డి,ఆట్ల హరిబాబురెడ్డి,అక్కల రమణారెడ్డి,చీరాల బ్రహ్మానందరెడ్డి,మీరయ్య,షేక్ సుభాని,బాపట మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

# అనువర్తిత అనస్థీషియాలజీ' అంశంపై అవగాహన సదస్సు

**తాడేపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**

ఎన్నారై మెడికల్ కళాశాలలోని మినీ ఆడిటోరియంలో అనస్థీషియా డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడి డాక్టర్ మృణాళిని ఆధ్వర్యంలో అనస్థిషియా జోనల్ సీఎంఈ ఏర్పాటుచేశారు. ప్రాధమిక,అనువర్తిత అనస్థిషియాలజీ అనే అంశంపై జరిగిన ఈ సీఎంఈలో పలువురు సీనియర్ వైద్యులు పాల్గొని,వివిధ అంశాలను వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికత ఎంతో అవసరం అని తెలిపారు.



రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు 200మంది పిజి విద్యార్థులు మరియు సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.కార్యక్రమ ముగింపు సమయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి,సర్టిఫికేట్లను అందజేశారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఫణీంద్ర,జోనల్ సీఎంఈ కో-ఆర్డినేటర్ డాక్టర్ సూర్య,డాక్టర్ మస్తాన్ సాహెబ్,డాక్టర్ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

# రాచరిక యుద్ధ కళల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలి

**తెనాలి,ఏప్రియల్ 30, ప్రభాత వార్త :** ప్రాచీన యుద్ధ కళల పట్ల నేటియువతకు ఆసక్తిని కల్పించి నేర్పించే దిశగా ముందుకు వెళుతున్న నిర్వాహకులు అభినందనీయులని గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి అన్నారు. ఆదివారం స్థానిక అమరావతి ప్లాట్స్‌లోని ఎఎస్ఎన్ ఇండోర్ స్టేడియం లో హరిహరనాయలు బుక్కరాయలు పరిపాలించిన సమయంలో ప్రాచీన



యుద్ధ కళలైన కర్రసాము, కత్తిసాము వంటి క్రీడలను నేర్పించే శిక్షణ శిబిరాన్ని వీరవల్లి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అదే విధంగా జిల్లా స్థాయిలో బ్యాట్‌మెంటన్ టోర్నమెంట్ క్రీడలను ఎమ్మెల్యే పిఎ సునీల్ ప్రారంభించగా కార్యక్రమంలో గాదె శ్రీనివాసరావు, బాజీ, రామిరెడ్డి, సాయికృష్ణ, అంగలకుదురు గ్రామ ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

**తెనాలి, ఏప్రియల్ 30, ప్రభాత వార్త :** పట్టణంలోని గాంధీచౌక్ సెంటర్‌లో వేంచేసియున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థాన ప్రాంగణంలో స్వామివారి ఆరాధన మహోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిదిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు విశ్వబ్రాహ్మణ సంఘీయులు, దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు, వైసిపి స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# మహనీయుల జనన ఆంతర్యం మానవులను ఉద్ధరించడమే

**తెనాలి, ఏప్రియల్ 30, ప్రభాత వార్త :**

మహనీయుల జననం ఆంతర్యం సంస్కార బంధంలో కొట్టుమాట్లాడుతూ జీవిత పరమావధిని గుర్తించలేని మానవులను ఉద్ధరించడమేనని మహాత్మసేవా శాంతి ఆశ్రమం వ్యవస్థాపకుడు వజ్రాల రామలింగాచారి అన్నారు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవాన్ని ఆదివారం గాంధీ వృద్దుల ఆశ్రమంలో విశేషంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమానుద్దేశించి ఆశ్రమ వ్యవస్థాపకులు వజ్రాల రామలింగాచారి మాట్లాడుతూ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానిగా, భవిష్యత్‌ను విశదపరిచిన మహనీయులని అన్నారు. గాంధీజీ గురించి కూడా వీరబ్రహ్మేంద్రస్వామి తమ కాలజ్ఞాన రచనలో వివరించిన తీరును గుర్తు చేశారు. సంసార బంధంలో కొట్టుమిట్టాడుతూ మానవజన్మ పరమార్థాన్ని గుర్తించలేని సగటు మానవులను తరింప చేసేందుకే మహనీయులు జన్మిస్తారని అటువంటి మహనీయుని ఆరాధన మహోత్సవం భావితరాలకు తెలిసేలా జరుపుకోవడం ఎంతైనా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో వై.కోటేశ్వరరావు, భూషణం, విజయ్, ఆశ్రమ వృద్దులు పాల్గొన్నారు.






# ఘనంగా శ్రీవాసవీ అమ్మవారి జయంతి

**దాచేపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో ఆదివారం వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం గ్రామంలో వాసవి మాత జయంతిని పురస్కరించుకొని నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించి శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో బాలికలచే శాంతి హోమం,కుంకుమ పూజలు శశ్రోక్తంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యాక్రమంలో దాచేపల్లి నారాయణపురంలోని ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.



# హత్యారాజకీయాలు చేయడం వైకాపాకే సాధ్యం

## వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువా రాష్ట్రంలో డ్రగ్స్ వాడకం ఎక్కువైంది

**బాపట్ల.ఏప్రియల్30,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో గంజాయి వాడకం ఎక్కువైందని బాపట్ల నియోజకవర్గ తెలగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో అదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్యను తెలుగుదేశం పార్టీకి అంటగట్టి రాజకీయంగా లబ్ది పొందిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. జగన్ గురించి మాట్లాడుకోవాలంటే రోజులు సరిపోవని గ్రంధాలు,గ్రంధాలు వ్రాయాలన్నారు. కూరగాయలు అమ్మే వారి దగ్గర కూడా డిజిటల్ పేమెంట్ అంగీకరిస్తుంటే మన మంద్యంషాపులలో మాత్రంకేవలం నగదు లావాదేవీలు మా త్రమే చేస్తున్నారన్నారు. అ డబ్బు అంతా ఎక్కడికి వెళుతుందని ఆయన ప్రశ్నించారు.అంటే రాబోయే రోజులో ఎన్నికల్లో ఖర్చు పెట్టడం కోసం నిల్వ చేస్తున్నారా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయనానఉ.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గంజాయి విక్రయాలు పెరిగి యువత మత్తుకి బానిసలుగా మారి ఏమిచేస్తున్నారో తెలియని పరిస్థితిలలో నేరాలకు పాల్పడుతున్నారన్నారు.జగన్‌ను అదర్శంగా తీసుకుని అపార్టీ నాయకులు కూడా ప్రతి నియోజకవర్గంలో ఇసుక మాఫియా,ల్యాండ్ మాఫియాతో కొటానుకోట్లు రూపాయలు దోచుకుంటున్నారన్నారు. బాపట్ల శాసన సభ్యులు అక్రమాలు బహిరంగ రహస్యమే ,ఇసుక మాఫియాను ముందుండి నడిపిస్తూ అక్రమార్కుల కు అండగా నిలుస్తున్నారన్నారు. చీరాల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ ఎం.ఎం కొండయ్య మాట్లాడుతూ హత్యారాజకీయాలు చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిది ఆరితేరిన చేయన్నారు. తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని ముఖ్యమంత్రి కావడానికి సంతకాల సేకరణ చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు. నాడు తండ్రి ముఖ్యమంత్రి కాగానే తన దౌర్జన్యాలతో ప్రతిపక్ష పార్టీ నేతలను హతమార్చిన చరిత్ర అందరికి తెలుసునన్నారు. తండ్రి పదవిని అడ్డుపెట్టుకుని వేలకోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారన్నారు. తన అధికార దాహానికి సొంత కుటుంబ సభ్యులను కూడా బలి చేయడానికి వెనకాడని క్రూర మనస్తత్వం గల ముఖ్యమంత్రి ఉండటం మన రా ష్ట్ర దౌర్భాగ్యమన్నారు. బాబాయిహత్య కొడికితి డ్రామాతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి నిజస్వరూపం ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే వారికి తగిన బుద్ది చేబుతారన్నారు.ఈ సమావేశంలో నాయకులు కౌతవరపు జనార్దన్ ,రామకృష్ణ,గొలపల శ్రీనివాసరావు,తానికొండ దయాబాబు,ప్రమీలారాణి,ఫరీద్‌మస్తాన్,ఉట్ల రామారావు,తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా వాసవి మాత జన్మదినోత్సవ వేడుకలు

**తెనాలి, ఏప్రియల్ 30, ప్రభాత వార్త :** ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవాన్ని ఆదివారం స్థానిక బోసురోడ్డులోని వాసవి మాత ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ నూకల వేణుగోపాలరావు పర్యవేక్షణలో అమ్మవారికి విశేషంగా ఆర్యవైశ్య సువాసినుల లక్ష మల్లెపూలతో అభిషేకాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి దర్శనం చేసుకున్నారు. వేలాదిగా పాల్గొన్న ఆర్యవైశ్య సంఘీయుల కోలాహలం నడుమ అమ్మవారి జన్మదినోత్సవ వేడుకలు విశేషంగా కొనసాగాయి. అమ్మవారికి విశేష కుంకుమార్చన, హోమపుజాలు విశేష అర్చనలు న్విహించారు. అదే విధంగా వచ్చిన భక్తులకు ఉప్పల వరదరాజులు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. ఆలయ ప్రాంగణంలో అమ్మవారి జన్మదినోత్సవ ఆరాధనోత్సవం ఆధ్యాత్మిక ఆనందోత్సవమై వెల్లివెరిసింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, నంబూరు వెంకటకృష్ణమూర్తి, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 'మేడేను విజయవంతం చేయాలి'

**చిలకలూరిపేటటౌన్,ఏప్రిల్30, ప్రభాతవార్త:**

మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి అని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే పండుగను వాడవాడలా ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం అరుణపతాక అవిష్కరణ అనంతరం నరసరావుపేట సిపిఐ కార్యాలయం వద్దనుండి పట్టణ పురవీధుల మీదుగా కళామందిర్ సెంటర్ వరకు కార్మికులతో ప్రజా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ నాయకులు పేలూరి రామారావు, నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహకవి శ్రీశ్రీ జయంతి కార్య క్రమాన్ని ఆదివారం సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిధిగా ప్రముఖ తెలుగు రచయిత పివి సుబ్బారావు పాల్గొని శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఐ ఏరియా ఇన్‌చార్జి నాగభైరు సుబ్బాయమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, సిపిఐ నాయకులు నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ, సుంకర రత్తయ్య, బొంతా భగత్‌సింగ్ పాల్గొన్నారు.



# ఘనంగా బ్రహ్మం గారి అరాధన కార్యక్రమాలు

**యడ్లపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం, సొలస గ్రామాలలోని శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి అరాధనా మహోత్సవ కార్యక్రమాలు అదివారం పూర్తిఅయినాయి. గత నాలుగు రోజుల నుండి స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, కణ్యాణ మహోత్సవాలను నిర్వహించారు. చివరిరోజు స్వామి వారి అరాదనా కార్యక్రమం పూర్తిచేసారు. స్వామివారిని భక్తులు భారీగా తరలి వచ్చి దర్శించుకున్నారు. దేవాలయాలలో భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు.



# తేళ్ళ సుబ్బారావును సత్కరించిన 'సోమేపల్లి'

**చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన విద్యాసంస్థల అధినేత, స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య సహచరులు అయిన తేళ్ళ సుబ్బారావు ఇటీవల ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలోగల కాకతీయ అన్నదాన సత్రం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి విదితమే. కాగా ఆదివారం మాజీ శాసనసభ్యుడు, సోమేపల్లి సాంబయ్య కుమారుడు అయిన సోమేపల్లి వెంకటసుబ్బయ్య, పమిడి శ్రీనివాస్‌లు తేళ్ళ సుబ్బారావుని కలిసి శాలువాకప్పి పూలమాలవేసి సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, భక్తులు స్వామివారిని మరింతగా సేవించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, కొండ్రగుంట రామకృష్ణ, కట్టా జవహర్, నన్నపనేని వెంకట్రామయ్య, ఈవూరి సోంబాబులు పాల్గొన్నారు.



# వీరబ్రహ్మేంద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు

**చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త:** పట్టణంలోని పొట్టి శ్రీరాములు షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఆదివారం శ్రీ మది వ్రాట్ పోతులూరి వీరబ్రహ్మేంధ్రస్వామి వారి ఆరాదన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు విడదల గోపి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, సొసైటి అధ్యక్షుడు కొండవీటి ఆంజనేయులు, నాయకులు బైరాకృష్ణ, తాళ్ల అంజిరెడ్డి, పెరుమాళ్ల సత్యనారాయణ, కొచ్చెర్ల కిషోర్, అక్బర్, ఇక్కుర్తి పవన్, బండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రైతులను అదుకోవడంలో పభుత్వం విఫలం

**- టిడిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి**

**చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త:** నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని నరసరావుపేట పార్లమెంట్ జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతాంగం పంట కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని, ఇప్పటివరకు రైతులను నాయకులు గానీ, అధికారులు కానీ పలకరించలేదని, కనీసం పంట నష్టపరిహారం అంచనా కూడా తయారుచేయకపోవటం దురదృష్టకరమన్నారు.క్వింటా రూ20వేలు అమ్మవలసిన మిర్చిని రైతులు క్వింటా రూ8వేలకు అమ్ముకునే దుస్థితి దాపురించిందన్నారు. అదేవిధంగా మొక్కజొన్న క్వింటాకురూ2200 అమ్మవలసినది రూ1500 కే రైతులు అమ్ముకుంటున్నారన్నారు. వెంటనే ముఖ్యమం త్రి జగన్మోహన్‌రెడ్డి స్పందించి రైతు భరోసా కేంద్రాల ద్వారా పంటకు గిట్టుబాటు ధర కల్పించి మొక్కజొన్న, మిర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని మద్దూరి డిమాండ్ చేశారు.

# 'పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి'

**నాదెండ్ల,ఏప్రిల్30,ప్రభాతవార్త:** మండలంలోని ఆకాల వర్షాలకు, తుఫాన్‌లకు పంట నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని అమీన్‌సాహెబ్ పాలెంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈరోజు మద్యాహ్నాం రెండు గంటలపాటు ఉరుములు, మెరుపులతో బారీ వర్షం మండలంలో కురిసిందని, అదేవిధంగా ఇటీవల కురుస్తున్న అకాలవర్షాలు కూడా రైతాంగాన్ని దెబ్బతీసాయన్నారు. గత ఎడాది డిసెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు మండలంలో ప్రత్తిపంట పూర్తిగా దెబ్బతిందని నష్టపరిహారం చెల్లిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటిరకు పంట నష్టపరిహారం అంచనాలు కూడా తయారుచేయలేదని అన్నారు. ఈనెల మొదటివారంలో వచ్చిన తుఫాను వలన మొక్కజొన్న, మిర్చి, పంటలు వర్షానికి తడిచి దెబ్బతిన్నాయని, తడిచిన మిర్చి తాలుకాయలుగా మారే ప్రమాదం ఉందని, ప్రభుత్వం కనీసం పరిశీలనకు కూడా రాకపోవడం దురదృష్టకరమన్నారు.



# ఎన్టీఆర్ వ్యక్తి కాదు ఒక వ్యవస్థ

**తెనాలి, ఏప్రియల్ 30, ప్రభాత వార్త :**

నందమూరి తారక రామారావు వ్యక్తి కాదు ఒక వ్యవస్థ అని వృత్తిపట్ల నిబద్ధతత, క్రమశిక్షణ ఆయన విజయరహస్యమని కొత్తవారిని ప్రోత్సహించడం ఆయన సుగుణమని ఎన్టీఆర్ సినీ లెజెండరీ అవార్డు అందుకున్న సందర్భంగా ఎన్టీఆర్‌తో చిత్ర రంగంలో తన అనుభవాలను సినీనటి భారతి సభలో పంచుకున్నారు. శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ సినీ లెజెండరీ అవార్డు ప్రధానోత్సవ సభ స్థానిక ఎన్‌విఆర్ కనెక్షన్ హాలులో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి పూలదండలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ప్రారంభోపనాస్యంలో ప్రముఖ సినీ సంభాషణల రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా సన్మాన గ్రహీతల నుద్దేశించి విశ్లేషించారు. భారతి సినీ నటిగానే కాకుండా సేవా మూర్తిగా, ఓ కార్యకర్తగా సమాజం పట్ల బాధ్యత గల వ్యక్తిగా ఆమె ఎన్టీఆర్ పురస్కారాన్ని అందుకోవడానికి ఎంతటి అర్హురాలో వివరించారు. అదే విధంగా ఎన్టీఆర్ ఆంతరంగిక మేకప్‌మ్యాన్ పీతాంబరం తనయుడు తండ్రి తరుపున పి.వాసు ఎన్టీఆర్ పురస్కారాన్ని అందుకునేందుకు వేంచేయడం ఆనందంగా ఉందన్నారు. పీతాంబరంతో ఎన్టీఆర్‌కు ఉన్న అనుబంధాన్ని తమదైన శైలిలో విశ్లేషించారు. నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజశ్విని, అల్లుడు భరత్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొని సత్కార గ్రహీలకు తమ చేతుల మీదుగా ఎన్టీఆర్ లెజెండరీ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ అల్లుడు భరత్ మాట్లాడుతూ సంవత్సర కాలం పాటు ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను నిర్వహిస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ లక్ష్యాన్ని ప్రశంశించారు. ఎన్టీఆర్ ఒక గొప్ప నటుడు, నాయకుడని ఆయనకున్న ప్రధాన లక్షణాలు ధైర్యం, నమ్మకం ఈ రెండేనని, పదవి, హోదా డబ్బు ఏ ఒక్కరికో సొంతం కారాదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవి చేరువ కావాలని భావనగా ఎన్టీఆర్ కారణజన్ముడన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తన జీవనశైలిలో ముందుకు నడుస్తానని భరత్ అన్నారు. తేజశ్విని మాట్లాడుతూ తన తాతగారి శత జయంతి ఉత్సవాలను తెనాలిలో ఎంతో ఘనంగా నిర్వహించడం తనకెంతో ఆనందంగా ఉందని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. సత్కార గ్రహీతలు నటి భారతి, దర్శకులు పి.వాసులు తమ స్పందనలో ఎన్టీఆర్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన పేరిట అవార్డును అందుకోవడం జీవితంలో మరువలేని అంశమని, తమకు



లభించిన ఒక అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ పట్ల తనకున్న అభిమాన క్రమంలో అనుకోని అతిధిగా కార్యక్రమానికి హాజరయ్యానని తెలుగు బాష పట్ల ఎన్టీఆర్‌కు ఉన్న ఔన్నత్యాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పరిపాలన పరమైన అంశాలను సైతం తెలుగు బాషలోనే కొనసాగించాలని ప్రయత్నాన్ని కార్యరూపంలోకి తెచ్చేందుకు ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ నటించిన పాతతరం చిత్రాలు నేటికి విశేష ఆదరణ పొందుతున్నాయని అది ఎన్టీఆర్ చిత్రాలకు ఉన్న గొప్పతనం అన్నారు. సంవత్సర కాలం పాటు ఉత్సవాలు జరిపించుకోవడం అది ఎన్టీఆర్‌కే సాధ్యమని మరోకరికి సాధ్యం కాదన్నారు. ఇదే సభలో పాటిబండ్ల జ్యోతి ఎన్టీఆర్ వీరాభి అభిమానిగా సత్కారాన్ని అందుకున్నారు. కొండెపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన సమయంలో తాను ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థినని నేడు తెలుగుదేశం పార్టీలో శాసన సభ్యునిగా కొనసాగుతున్నానని ఎన్టీఆర్ స్ఫూర్తితో మున్ముందు కూడా తనదైన కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తానన్నారు. హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం అత్యంత బాధాకరమని, రాజకీయాలు మాట్లాడే వేదిక కాకున్నా చెప్పక తప్పడం లేదన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు అన్న ఎన్టీఆర్ యస్‌యస్‌ను ఎవరూ చెరపలేరన్నారు. ఇదే సభలో మల్లినేని ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ మల్లినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ ఎంతో మంది మహనీయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కళాభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

**చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల ఆరాధ్యదేవత, కులదేవత అయిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా పట్టణంలో పలుచోట్ల ప్రత్యేక పూజలు, అన్నదానాలు తదితర సేవా కార్యక్రమాలను పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓగేరు వాగు ఒడ్డున ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ధర్మసంఘం నిర్వహిస్తున్న గోశాలనందు ఆర్యవైశ్య సంఘ నాయకులు, మహిళా సంఘం నాయకులు 108 మంది మహిళా మాతలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు హోమాలను నిర్వహించారు.అదే విధంగా మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు దంపతులు అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పసుమర్తి సూర్యం, పొట్టి శ్రీరాములు, కొప్పురావూరి పటేల్, మురికిపూడి ప్రసాద్, కెవిఎస్ కృష్ణుడు, తవ్వా నాగమల్లేశ్వరరావు, రాచుమల్లు సూర్యారావు, బచ్చు ఓంకారదేవి తదితరులు పాల్గొని పూజా కార్య క్రమాలు నిర్వహించారు.



# 'రంగస్థల కళాకారులను ఆదుకోవాలి'



**అమరావతి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ప్రజా చైతన్యం కోసం పౌరాణిక, జానపద, సాంఘిక నాటక ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులను ఆదుకోవాలని ప్రజా నాట్యమండలి నాయకులు బైరాపట్నం రామకృష్ణ కోరారు. ఆదివారం కళాకారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాటకమే జీవితంగా జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. నటరాజ నాట్యమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు పొదిలి మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రముఖ సంగీత సామ్రాట్ యజ్ఞ నారాయణ కళావేదికపై నాటక ప్రదర్శనలు జరుగుతున్నట్లు తెలిపారు. సోమవారం సత్య హరిశ్చంద్ర నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. భరతనాట్యం, రాయభారం, సత్యహరిశ్చంద్ర, గయోపాక్యానం, రామాంజనేయ యుద్ధం, మపరధి కర్ణ, దుర్యోధన, శ్రీకృష్ణ సత్య హరిశ్చంద్ర నాటక ప్రదర్శనలు ఉంటాయని వారు తెలియజేశారు.

# 75 తాళ్ళూరు పాఠశాలకు సిసి కెమేరాల వితరణ



**పెదకూరపాడు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో రక్షణకు సి.సి.కెమేరాల ఏర్పాటు అభినందనీయమని 75 తాళ్ళూరు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం అంకాళ్ళ శాంత భూలక్ష్మి, పి.సి.ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డిలు అన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ గుత్తికొండ తిరుపతిరెడ్డి కుమారుడు గురవారెడ్డి సహకారంతో ఆంధ్రా ఆర్గానిక్ కంపెనీ డైరెక్టర్ నందిగల వెంకటరెడ్డి సి.సి.కెమేరాలు ఏర్పాటు చేయించారు. రూ.70 వేల వ్యయంతో మానిటర్, 9 కెమేరాలు, కేబుల్, సిగ్నల్ రోటర్ అమర్చారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వం లక్షలాది విలువైన సామాగ్రి సమకూర్చింది. ఇప్పటివరకు కాపలాదారు సమస్య ఉండటంతో హెచ్ఎం, పిసి కమిటీ అభ్యర్థన మేరకు సి.సి.కెమేరాలు ఏర్పాటు చేశారు. గతంలోనూ పాఠశాల అభివృద్ధికి ఆంధ్రా ఆర్గానిక్ కంపెనీ ఎనలేని కృషి చేశారు. ప్రభుత్వం మే 1 నుండి రూ.6 వేల వేతనంతో వాచ్‌మెన్ నియామకం చేయడం జరిగింది.

# ఘనంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు



**సత్తెనపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవాన్ని సత్తెనపల్లి పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళా భక్తులు ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పలువురు మహిళలు మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలను భక్తులను ఆకర్షించాయి. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించండి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పట్టణంలోని 10,23,24 వార్డులలో జగనన్న గృహ నిర్మాణ పథకంలో భాగంగా మంజూరు చేసిన ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. మూడు సంవత్సరాల క్రితం మండలంలోని కంకణాలపల్లి, పాకాలపాడు వద్ద చౌడు భూముల్లో 300 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇళ్ళ స్థలాల పట్టాలను మంజూరు చేసింది. అయితే ఆ భూములు నిర్మాణానికి పనికిరావని లబ్ధిదారులు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. అయితే వేరొక చోట స్థలాలు మంజూరు చేస్తామని అధికారులు చెప్పి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ నేటివరకు స్థలాలు మంజూరు చేయలేదని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వైకాపా నేతల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్ళినప్పటికీ ఫలితం లేదన్నారు. ఇకనైనా మంత్రి రాంబాబు ఇళ్ళ స్థలాల విషయంలో దృష్టి సారించి లబ్ధిదారులకు సరైన న్యాయం చేయాలని కోరుతున్నారు.

# డాక్టర్ కోడెల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మాజీ శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశించినట్లు పట్టణ టిడిపి నాయకులు ఆదివారం తెలియజేశారు. ప్రతి గ్రామంలో ఉదయం 8 గంటలకు డాక్టర్ కోడెల జయంతి వేడుకలను నిర్వహించి ఘనంగా నివాళులర్పించాలని తెలియజేశారు.

# ఉచిత రక్తనాళ పరీక్షలు



**సత్తెనపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ఏషియన్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని 9వ సచివాలయంలో రక్తనాళాలకు సంబంధించి ఉచిత పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ మాట్లాడుతూ వార్డులోని ప్రతి ఒక్కరూ ఏషియన్ హాస్పటల్ వారు నిర్వహిస్తున్న ఉచిత రక్తనాళ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆసుపత్రికి వెళ్లినా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నందుకు హాస్పటల్ వారిని అభినందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లెం నరసింహారావు, వైద్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తలలో గడపగడపకు మన ప్రభుత్వం

**- సంక్షేమ పథకాలు వివరించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**



**అచ్చంపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మండలంలోని కస్తలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతు న్నాయా, వాలంటీర్ల సేవలు ఎలా ఉన్నాయి అంటూ స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లబ్ధి, సంక్షేమ ఫలాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, శాశ్వత వనరుల కల్పన, నిధుల వినియోగం వివరాలు ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ కస్తలలో రూ.9 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. రూ.2 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత ప్రభుత్వాలు మాటలతో కాలం వెళ్ళబుచ్చితే సిఎం జగన్ ప్రతి ఇంటికి పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. సిఎం జగన్ పాలనలో ప్రతి ఇంట్లో సంక్షేమ వెలుగులు కనిపిస్తున్నాయన్నారు. నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో సంక్షేమ లబ్ధి జమ కావడం చరిత్రలో ఇదే మొదటిసారి అన్నారు. జగనన్న పాలన, సంక్షేమ పథకాల అమలుపై అన్ని వర్గాల ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి కూడా కస్తల నుంచి అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో ఇదే అభిమానాన్ని చూపించి సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి, తనకు ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు.

# మోడీని గద్దెదింపండి...దేశాన్ని కాపాడండి

**-వామపక్షాల ప్రచార యాత్ర కరపత్రాల పంపిణీ**

**దాచేపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా మోడిని గద్దెదింపండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరిలో ఆదివారం 15వ రోజుదాచేపల్లి పట్టణంలోని నారాయణపురంలో సిపిఐ సిపిఎం కార్యకర్తలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నారాయణపురంలోని పలు ప్రాంతాలలో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతు పామపక్షాల ప్రచార భేరి కార్యక్రమం చివరి రోజకు చేరుకుందని దాచేపల్లి మండలంలో అన్ని గ్రామాలు సిపిఐ సిపిఎం మోడి కేంద్ర ప్రభుత్వం ప్రమాదాన్ని గురించి ప్రజలకు విరించామని తెలిపారు. సిపిఎం నాయకులు ఆంజనేయరాజు,సాయికుమార్,సిపిఐ నాయకుల మందపాటి రమణారెడ్డి,కొమెర వెంకట్రావు,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# గడపగడపకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ: ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** గడపగడపకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెళ్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక 12వ వార్డు పరిధిలోని ప్రకాష్‌నగర్, వైట్ హౌస్, లైట్ హౌస్, తిలక్ స్కూల్, రెడ్ల బజార్ తదితర ప్రాంతాలలో ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం వారికి అందించిన పథకాలను తెలియజేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 12వ వార్డు సచివాలయ పరిధిలో రూ.9 కోట్ల 73 లక్షల 6 వేల 980లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ప్రతి గడపకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరాయన్నారు. ప్రతి కుటుంబాన్ని కలిసి ప్రస్తుతం అందుతున్న పథకాలతో పాటు అర్హులైన వారికి ఏవైనా పథకాలు అందలేదేమోనని తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. వార్డు ఇన్‌ఛార్జి భూమిరెడ్డి కొండారెడ్డి, భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు, ఇన్‌ఛార్జి కమిషనర్ ఓలేటి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

# రొంపిచర్లలో తెదేపా నేత డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన



**రొంపిచర్ల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** రొంపిచర్లలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. ఈ సందర్భంగా అచ్చయ్యపాలెం, అలవాల, కొనకంచివారిపాలెం గ్రామాలలో స్థానికులను కలిసి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బొంబాయిలో పట్టుబడిన డ్రగ్స్ మూలాలు నరసరావుపేటలో దొరికాయని తెలిపారు. పేదల కన్నీరుతో వ్యాపారాలు చేస్తున్నారని విమర్శించారు. అధికారపార్టీ నాయకులు కమీషన్లకు అలవాటు పడ్డారని విమర్శించారు. దౌర్జన్యాలను పెంచి పోషిస్తున్నారని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్‌సీపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అరవింద్‌బాబు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**డాక్టర్ కోడెల శివప్రసాదరావు జయంతి ఉత్సవాలు:**

మాజీ సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు జయంతి ఉత్సవాలను టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఆయన 40 ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో మంత్రి పదవులను నిర్వహించారని గుర్తు చేశారు. అభివృద్ధి అంటే కోడెల అని తెలిపారు. అటువంటి మహనీయుని జీవిత విశేషాలు భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.

# తెదేపా నేతలపై అక్రమ కేసులు: జివి ధ్వజం



**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** టిడిపి నాయకులపై రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ కేసులు పెడుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర నాయకులు ఆదిరెడ్డి వాసు, ఆదిరెడ్డి అప్పారావుల అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. కేవలం వారి కుటుంబంపై రాజకీయ కక్షసాధింపే కారణమన్నారు. వైకాపాలో చేరలేదని వారి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చ అన్నారు. అధికారపార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. ప్రభుత్వం ఓడిపోతుందని నిర్ధారించుకొని ఆ భయంతోనే ఇటువంటి పనులకు పాల్పడుతున్నారన్నారు. వివేకా కేసును దృష్టి మరల్చేందుకు ఇటువంటి సంఘటనలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి అరెస్టులకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఏ మాత్రం భయపడరని జి.వి.ఆంజనేయులు హెచ్చరించారు.

# వైకాపా పాలనలో ప్రజల అవస్థలు : డాక్టర్ అరవింద్‌బాబు



**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత నాలుగేళ్ళుగా వ్యవస్థలు గాడి తప్పాయన్నారు. అమ్మఒడి పథకం సక్రమంగా లేదన్నారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు మోసపోయారని తెలిపారు. సొంత కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయన్నారు. విద్యాదీవెన ఏడాదికి మూడు సంవత్సరాలు మాత్రమే ఇస్తున్నారన్నారు. రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు లేకుండా పోయాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.పార్టీ నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కొట్టా కిరణ్, షరీఫ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మే 2న సివిల్ సర్వీస్, ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన

**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మే 2వతేదీన శ్రీ హరిణి ఐఎఎస్ అకాడమి ఆధ్వర్యంలో డిగ్రీతో సివిల్ సర్వీస్, ప్రభుత్వ ఉద్యోగాలపై ఉచిత అవగాహన సదస్సు జరుగుతుందని అకాడమీ ఛైర్మన్ కంచర్ల నరేంద్ర తెలిపారు. ఆదివారం స్థానిక అకాడమీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తైన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈ అవగాహన సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాలలో 2వతేదీన నిర్వహించే అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఢిల్లీ నుండి యోగేంద్రకుమార్‌శర్మ హాజరౌతారని తెలిపారు.

# హోరాహోరీగా ఎడ్ల బండలాగుడు పోటీలు



**దాచేపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** శ్రీవీర్ల అంకమ్మ తల్లి 23వ కొలపుల తిరునాళ్ళ మహోత్సవం గత ఆరు రోజులుగా అంగరంగ వైభవంగా సాగింది.కొలుపుల సందర్భంగా ఐదు రోజులు భారీ మహన్నదానం భక్తుల రైతుల,గ్రామ పెద్దల సహయసహకారంతో నిర్వహించారు.ఆరు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో వివిధ విభాగాలలో ఎడ్ల ప్రదర్శన బండలాగడు పోటీలు హోరాహోరాగా ఉత్కంఠభరితంగా సాగాయి.ఆదివారంతో కొలుపుల ముగింపు ఉదయం 11 గంటలకు భారీ మహన్నదానం కార్యక్రమం నిర్వహించారు.పది వేల మంది పైగా అన్నదానంలో పాల్గొన్నారు.సందర్భంగా సేద్యం విభాగంలో ఎడ్ల పోటీలనుగురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ప్రారంభించారు.ఆలయ కమిటి సభ్యులు యరపతినేని శ్రీనివాసరావుకు ఘన స్వాగతం పలికారు.రాత్రి శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామివార్ల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది.ఈ కార్యాక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని పసుపు కుంకుమ అందుకున్నారు.

# రొంపిచర్లలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన

**రొంపిచర్ల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం పర్యటించారు. గుచ్చిపాపన్నపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అంకమ్మతల్లి ఆలయ తిరునాళ్ళ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంకమ్మతల్లి కృపతో గ్రామస్తులందరూ సమిష్టిగా కుల,మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలన్నారు. గ్రామంలో అంకమ్మతల్లి, రామాలయ ఆలయాల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైనవారందరికీ ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ చేశామన్నారు. ఎవరైనా రానివారు రెండవ విడతలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నాయకులు పడాల శివారెడ్డి, సర్పంచ్ జయమ్మ, ఎంపిటిసి వెంకటరామయ్య పాల్గొన్నారు.

# మహాకవి శ్రీశ్రీ జయంతి వేడుకలు

**నకరికల్లు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మహాకవి శ్రీశ్రీ 113వ జయంతి వేడుకలు ఆదివారం శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రకాష్‌నగర్‌లోని లిమ్రా ఇనిస్టిట్యూట్‌లో కళావేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర సహాయక కార్యదర్శి గూండాల రాకేష్ మాట్లాడుతూ శ్రీశ్రీ విప్లవ కవిగా కీర్తి పొందారని తెలిపారు. సినిమా పాటలలోనూ ఆయన ఎంతో ప్రసిద్ధుడని తెలిపారు. మహాప్రస్థానం శ్రీశ్రీ రచనలకు ఒక ఉదాహరణ అని తెలిపారు. గుర్రం జాషువా ప్రభుత్వ అవార్డు గ్రహీత ప్రతాప్ స్థాపించిన కళావేదిక ద్వారా ఇప్పటివరకు 117 జాతీయ శతధిక కవి సమ్మేళనాలు, 40 రంగస్థల కళా ప్రదర్శనలు, సాహిత్య సదస్సులు నిర్వహించామని గూండాల రాకేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్.కరిముల్లా, డి.శ్రీనివాసరావు, పఠాన్ కరీష్మ, అమర్, సప్రినీస, వినోద్, జీవరత్నం, దేవకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ ఆలయ కళ్యాణ మండపం ప్రారంభం



**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కల్యాణ మండపం ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఆలయ ఛైర్మన్ కొత్తమాసు మల్లారావు, కార్యదర్శి ఎం.నాగప్రసాదరావు, కోశాధికారి కాశీవిశ్వనాథరావు, ప్రముఖులు గుబ్బా చంద్రశేఖర్, మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, కపలవాయి విజయ్‌కుమార్, కె.పి.రంగారావు, బత్తుల మురళి, విఎస్‌పి సాంబశివరావు, నిడమనూరి సురేంద్ర పాల్గొన్నారు. కార్యక్రమాని న్ని ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డితో పాటు అతిథులు మాట్లాడారు. అదే విధంగా అమ్మవారి ఆలయాన్ని ఐదు ఎకరాల స్థలంలో నిర్మించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సూచించారు. ప్రభుత్వం తరపున దేవాలయ నిర్మాణానికి తమ పూర్తి సహకారాలు అందిస్తామన్నారు. నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు తగిన వసతులు ఆలయానికి అవసరమని తెలిపారు. జిల్లా అయిన తర్వాత ట్రాఫిక్ ఇబ్బందులు, పార్కింగ్ సమస్యలు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. నరసరావుపేట అన్ని వైపులా పూర్తిస్థాయిలో బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందని, అందువలన దాతలు ముందుకు వచ్చి అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఎటువంటి సంకోచం లేకుండా పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు.

# ఘనంగా 'కృష్ణవేణి' 18వ వార్షికోత్సవం



**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో 18వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా తులసి గ్రూప్ సంస్థల అధినేత తులసి రామచంద్ర ప్రభు హాజరయ్యారు. ప్రతి విద్యార్థి డిగ్రీతో పాటు నూతన సాంకేతిక అంశాలను, నైపుణ్యాలను తెలుసుకోవాలన్నారు. విభిన్న రంగాలలో దేశాన్ని ప్రథమస్థానంలో నిలిపే బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నాసరయ్యలు మాట్లాడుతూ తమ విద్యార్థులు టిసిఎస్, విప్రో వంటి పెద్ద సంస్థలలో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. క్రీడలలోనూ అనేక పతకాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సినీగాయని తాయిశిల్ప తన బృందంతో విద్యార్థులను ఆకట్టుకున్నారు.

# భగవద్గీతపై ప్రచారం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

: పట్టణంలోని గుంటూరు రోడ్డులో త్రైత సిద్ధాంతం, ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆదివారం ప్రచార కార్యక్రమం జరిగింది. ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ఈ సందర్భంగా వారు వివరించారు. భగవద్గీతలోని 16,17 శ్లోకాలను తెలియజేశారు. సమాజంలో ఉన్న కుల,మతాలను రూపుమాపడానికి, ప్రజల మధ్య ఉన్న అసమానతలను తొలగించడానికి ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో జ్ఞానవేదిక సభ్యులు సైదారావు, అరుణ, కోటేశ్వరరావు, నారాయణమ్మ, గోపి, శ్రీను, వీరయ్య, వెంకటలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్స్ ఆధ్వర్యంలో మండలంలోని పమిడిపాడు గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచితంగా 180 మంది రోగులకు వైద్యసేవలను అందజేశారు. వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని అవసరమైన పరీక్షలు, వైద్య సలహాలు అందించారు. శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శబరి గిరీష్, డాక్టర్ చింతా కృష్ణచైతన్య, డాక్టర్ సత్తిరెడ్డి, డాక్టర్ రజిత, డాక్టర్ నరేంద్ర వైద్యసేవలను అందజేశారు. తమ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ వైద్యసేవలను తెలియజేశారు. ఉచితంగా వైద్యసేవలు అందజేసిన డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్స్ వైద్యులకు గ్రామ పెద్దలు, ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# 'కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలు'

**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై నిర్వహించిన ప్రచార కార్యక్రమం ముగింపు సందర్భంగా సభను నిర్వహిస్తున్నామని, సభను విజయవంతం చేయాలని సిపిఐ, సిపిఎం నాయకులు కోరారు. ఆదివారం జరిగిన సమావేశంలో నాయకులు మారుతీవరప్రసాద్, విజయ్‌కుమార్, కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, రాజు, కృష్ణారెడ్డి, డి.శివకుమారి, శిలార్, పెద్దిరాజు, రామారావు, బోసు తదితరులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభించిందన్నారు. మే 1వతేదీ మే డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అరుణ పతాకాలు రెపరెపలాడాలని, ఘనంగా నిర్వహించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# 'పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'



**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీయస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాట్లాడారు. రాష్ట్రస్థాయి సమావేశ ఆహ్వాన నిమిత్తం ఎమ్మార్పీయస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు టి.రమేష్ నరసరావుపేటకు రావడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లా సభను విజయవంతం చేయాలని కోరారు. గత 28 సంవత్సరాల నుండి వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామన్నారు మే 5వతేదీన జరిగే సభా కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను మీరయ్య నాయకులకు అందజేశారు. నాయకులు కూచిపూడి రమేష్, ప్రేమ్‌కుమార్, సామేలు, మల్లెల మధు, పవన్‌కుమార్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# మహేష్ 28 మూవీ తాజా అప్‌డేట్



టాలీవుడ్ స్టార్‌హీరో మహేష్‌బాబు హీరోగాయంగ్ అండ్ లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల, స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే హీరోయిన్లుగా ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే.. మహేష్ కెరీర్‌లో ఇది 28వ చిత్రం.కాగా దర్శకుడు త్రివిక్రమ్ , మహేష్‌ల నుంచి హ్యాట్రిక్ మూవీ కావటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి.. రీసెంట్‌గా యంగ్ నిర్మాణ నాగవ ంశీ కూడ సాలిడ్ అప్‌డేట్ అందించటంతో ఈచిత్రానికి సంబంధించి నెక్ట్స్ అప్‌డేట్‌పై అంచనాలు నెలకొన్నాయి.... మే లో రానున్న టీజర్‌పై అయితే ఇపుడు మరోక్రేజీ బజ్ నడుస్తోంది.. మేకర్స్ ఈ వీడియో ట్రీట్‌నుసుమారు 40 సెకన్ల పాటు కట్ చేశారని తెలిసింది.. త్రివిక్రమ్ మార్క్ నుంచి ఇప్పటి వరకు వచ్చిన ఏ టీజర్, గ్లింప్స్ కూడ డిజప్పాయింట్ చేయలేదు.. అదేరేంజ్‌లో ఈ వీడియోకూడ ఉంటుందని తెలిసింది..

# అక్కినేని అమల స్పందన



యువ నటుడు అఖిల్ అక్కినేని నటించిన తాజా స్పైయాక్షన్ థ్రిల్లింగ్ మూవీ ఏజెంట్.. సాక్షివైద్య హీరోయిన్‌గా నటించింది... ఈ మూవీని స్టైలిష్ సినిమాల దర్శకుడు సురేందర్‌రెడ్డి తెరకెక్కించగా, సురేందర్2 సినిమాస్‌తో కలిసి ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర పాన్‌ఇండియా స్థాయిలో నిర్మించారు.. మొదటి నుంచి అందరిలో భారీ అంచనాలు ఏర ్పరచిన ఏజెంట్ మూవీ భారీస్థాయిలోప్రేక్షకులముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. విడులైన మొదటి షో నుంచి మిక్స్డ్ టాక్ అందుకుంది.. ఫ్యాన్స్‌తోపాటు ఆడియెన్స్ కూడ ఈ మూవీపై ఒకింత ట్రోల్స్ సోషల్ మీడియాలో నడస్తుండటంతో వీటిపై అక్కినేని అమల తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా స్పందించారు. ' ఏజెంట్ సినిమా చూశాను.. సినిమాను ఎంతో ఎంజాయ్ చేశాను.. నిజానికి సినిమాలో లోపాలు ఉన్నప్పటికీ ఓపెన్ మైండ్‌తోకనుక చూస్తే తప్పకుండా మీరు ఆశ్చర్యపోతారు.. నేను చూసిన సినిమా థియేటర్ మహిళా ప్రేక్షకులతో నిండిపోయింది..యువతులు, మహిళలు, వృద్ధులు తమ కుటుంబంతో వచ్చి సినిమాను చూస్తున్నారని పేర్కొన్నారు.

# 'మిస్ శెట్టి... మిస్టర్ పోలిశెట్టి' టీజర్

మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్స్ కాంబినేషన్‌లోవచ్చేసినిమాలపై ప్రేక్షకుల్లోవిపరీతమైన ఆసక్తి ఉంటుంది.. బాహుబలి మూవీతో ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న స్వీటీ బ్యూటీ అనుష్కశెట్టి తక్కువ సినిమాలతోనే ఎక్కువ గుర్తింపుతెచ్చుకున్న నవీన్ పోలిశెట్టి కాంబినేషన్‌లో



వస్తున్న మిస్ శెట్టి మిస్టర్‌పోలిశెట్టి చిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో రూపొందిన ఈచిత్రానికి పి. మహేష్‌కుమార్ దర్శకుడు.. రీసెంట్‌గా విడుదల చేసినీ మూవీ టైటిల్, ఫస్ట్‌లుక్‌పోస్టర్.. ఫస్ట్ లిరికల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. లేటెస్ట్‌గా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీ టీజర్‌ను శ్రీనిధి కాలేజ్ ఇంజనీరింగ్ విద్యార్థుల మధ్య విడుదల చేశారు.. ఈ మూవీ ఒక చెఫ్ , ఒక స్టాండప్ కమెడియన్ మధ్య సాగే కథగా అల్‌రెడీ చెప్పారు. టీజర్‌లో దాన్ని మరింత ఎంటర్‌టైనింగ్‌గా చూపించారు.. రవిళి పాత్రలో నటించిన అనుష్క ప్రొఫెషల్ చెఫ్. పెళ్లి అటే ఇష్టం ఉండదు.. ఆ విషయంలో ఫ్యామిలీ సపోర్ట్ కూడ ఉంటుంది.. ఇటు పేరెంట్‌కు ఇష్టం లేకపోయినా స్టాండప్ కమెడియన్‌గా స్టాండప్ కమెడియన్‌గా రాణించాలని ప్రయత్నించే మరో కుర్రాడు.. ఈ ఇద్దరకీ అనుకోకుండా పరిచయమై ఆ పరిచయం స్నేహంగా మారుతుంది..మరి ఆ స్నేహం ఏ తీరాలకు చేరిది అనేది తెలియాలంటే సినిమాను చూడాల్సిందే అంటున్నారు. మొత్తంగా టీజర్ చాలా ఇంప్రెసివ్ గా ఉందన్నారు.. ఓ కొత్త అనుభూతి మాత్రం ఈటీజర్‌తో కలుగుతుందని అంటున్నారు.

# ఆశీర్వదించిన ప్రేక్షకులకు థాంక్స్: సాయిధరమ్‌తేజ్

సుప్రీమ్ హీరో సాయి ధరమ్‌తేజ్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ విరూపాక్ష.. సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కార్తీక్ దండు దర్శకత్వంవహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు.బి సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు.. ఏప్రిల్ 21న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్‌బస్టర్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ ఆదివారం థాంక్స్‌మీట్ నిర్వహించింది.. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, థాంక్స్ అని చెప్పటంలో తెలియని ఆనందం ఉందన్నారు.. మా సక్సెసలోపార్టీసిపేట్ చేసిన దిల్‌రాజుగారికి థాంక్స్ అన్నారు. ఈచిత్రంలో ప్రతి ఆర్టిస్టు, టెక్నీషియను ఆడియెన్స్ మెచ్చుకుంటున్నారని అన్నారు. అజనీష్ సంగీతం, శ్యామ్ దత్ ఫొటోగ్రఫీ సమా ప్రతి ఒక్క క్రాఫ్ట్‌ను



అప్రిసియేట్ చేస్తున్నారని తెలిపారు. మా సినిమాను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు. డిస్ట్రిబ్యూటర్లు ప్రవీణ్, తులసీ, తేజ, దిల్‌రాజు గార్లకు స్పెషల్ థాంక్స్ అన్నారు. ప్రతి విషయంలో నాకు అండగా నిలబడుతున్న సతీష్ కొప్పిరెడ్డి, సతీప్ బొట్టగారు అండగా నిలబడ్డారని అన్నారు.. నా పర్సనల్ డ్రైవర్ నాగికి థాంక్స్ అన్నారు. సినిమా చేసే సమయంలో నాకు మాట సరిగ్గా రాలేదని, ఆ సమయంలో నాకు సహనటీనటులందరూ ఎంతగానో హెల్ప్ చేశారన్నారు. మా అమ్మగారికి, డైరెక్టర్ కార్తీక్ అమ్మగారికి థాంక్స్ అన్నారు. ఈసినిమాను మే 5న హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నామని, అలాగే మే12న కన్నడలో రిలీజ్ చేస్తున్నామన్నారు. ఆందరూ ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నామని పేర్కొనాన్రు. చిత్ర నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, ఈసినిమాను నమ్మి మేం సినిమా చేస్తే మాలాగే సినిమాను నమ్మి డిస్ట్రిబ్యూటర్లు అందరూ డిస్ట్రిబ్యూట్ చేశారని అన్నారు. ఇంత పెద్ద సక్సెస్‌చేసిన మా టీంకు ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు. చిత్ర సమర్పకుడు బాపినీడు. బి, చిత్ర దర్శకుడు కార్తీక్ చందు, దిల్‌రాజు, హీరోయిన్ సంయుక్తా మీనన్, పలువురు డిస్ట్రిబ్యూటర్లు వెస్ట్ గోదావరి-ప్రవీణ్, గుంటూరు-విఎంఆర్, కర్ణాటక-ఆదత్యరెడ్డి, ఓవర్‌సీస్- తేజ, ఇంకా కృష్ణ, సాయిబాబాతోపాటు నటీనటులు, సాంకేతిక నిపుణులు, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# వెంకట్ హీరోగా క్రైమ్‌థ్రిల్లర్ ప్రారంభం

మైత్రీ ఆర్ట్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కుతున్న సినిమా ఆదివారం పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. రాజ్ తాళ్లూరి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం పూజాకార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా నటుడు ఆలీ, నిర్మాత రామ్‌తాళ్లూరి, దర్శకుడు వైవిఎస్ చౌదరి , వేణు ఉడుగుల, శివ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈచిత్రం




ప్రారంభోత్సవంలో సుచిరిండియా కిరణ్ క్లాప్ ఇవ్వగా, దర్శకుడు వేణు ఉడుగుల కెమెరా స్విచ్చాన్ చేశారు.. తొలి సన్నివేశానికి వైవిఎస్ చౌదరి దర్శకత్వం వహించారు.. క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబో తోంది.. ఈసినిమాలో హీరో వెంకట్, రవిందర్‌రెడ్డి, ఆదిత్య, మహేష్ చిట్ట, వెంకట్, వేద్విక, చాందిని రావ్, శుభశ్రీ నటిస్తున్నారు.. త్వరలో టైటిల్ , ఫస్ట్‌లుక్‌ను యూనిట్‌ను రివీల్ చేయనుంది.. ఈసందర్భంగా దర్శకుడు రాజ్ తాళ్లూరి మాట్లాడారు.. మంచి కాన్సెప్ట్‌తో అందరికీ నచ్చే సినిమాతో మీ ముం దుకు వస్తున్నానని అన్నారు. ఈనెల 10 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని అన్నారు. నిర్మాతలు ప్రవీణ్ రెడ్డిగారు వాసుదేవగార్ల సహకారం మరువలేనిదన్నారు.. నిర్మాత ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ, దర్శకుడు రామ్‌తాళ్లూరి మంచి స్క్రిప్టు చెప్పారని, ఈ కథ నచ్చి వెంటనే సినిమా చేద్దామని అన్నానన్నారు.. ప్రేక్షకులుఎపుడూ మంచి సినిమాలను ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. అందరికీ నచ్చే సినిమాతో మీ ముందుకు వస్తున్నామన్నారు.



## ఇన్‌స్టాలో రికార్డు

టాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో రష్మిక మందన్న కూడ ఒకరు.. ప్రస్తుతం వరుసగా తెలుగుతోపాటు ఇతర భాషల్లో మంచి అవకాశాలతో దూసుకెళ్తోంది... ప్రస్తుతం తెలుగుతోల రెయిన్‌బో అనే లేడీ సెంట్రిక్ మూవీతోపాటు అల్లు అర్జున్‌తో పుష్ప ది రూల్ మూవీ చేస్తున్నారు.. మొదటి నుంచిఅన్ని సోషల్‌మీడియా మాధ్యమాల్లో కూడ అకౌంట్స్ కలిగి ఉన్న రష్మిక తరచూ తన సినీ, వ్యక్తిగత విషయాలను అభిమానులు, ప్రేక్షకులతో షేర్ చేసుకుంటూ ఉంటుందనే సంగతి విదితమే.. విషయానికొస్తే.. తాజాగా రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో మొత్తంగా 38 మిలియన్ ఫాలోవర్స్‌ను దక్కించుకుని రికార్డు నమోదుచేసింది.. ఇండియాలోని అత్యధిక ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ కలిగిన హీరోయిన్లలో ఒకరిగా రికార్డు సొంతం చేసుకుంది.. దీంతో ఆమెను అభిమానులు, ప్రేక్షకులు ప్రత్యేక శుభాబినందనలు తెలియజేస్తున్నారు.

## హైస్కూల్‌లో ఇబ్బందులు పడ్డా...

బాలీవుడ్‌లో స్టార్‌హీరోయిన్‌గా ఎదిగిన ప్రియాంక చోప్రా ఆ తర్వాత హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌ల్లో నటించి మంచిపాపులారిటీని సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే..ఇపుడామె గ్లోబర్ స్టార్‌గా ఉంది కూడ.. ప్రస్తుతం పాన్‌వరల్డ్ గుర్తింపుకూడ ఉంది.. హాలీవుడ సిరీస్‌ల ద్వారాస్టార్ ఇమేజ్ సొంతంచేసుకున్న ఈ బ్యూటీ పూర్తిగా అమెరికాలో సెటిలైంది.. సింగర్ నిక్ జోనస్‌ను వివాహం చేసుకుని అక్కడే ఉంటోంది.. కాగా అక్కడ ఇటీవల ఓ వెబ్‌సిరీస్ ప్రమోషన్‌లో భాంగా ఒక ఇంటర్వ్యూలో తన చిన్ననాటి



జ్ఞాపకాలను పంచుకుంది.. ఒకపుడు చదువుకునేందకు వెళ్లి సమయంలో అక్కడ చాలా కష్టాలు ఎదుర్కొన్నట్టు వెల్లడించింది.. హైస్కూల్ విద్యకోసం అమెరికా వెళ్లాను. వెళ్లిన కొత్తలో తాను చాలా ఇబ్బందులుపడ్డాను.. ముఖ్యంగా అక్కడివారితోఎలా మెలగాలో తెలియక ఒంటరితనం ఎదుర్కొన్నాను... అక్కడ ఎవరూ పరిచయం అవ్వకపోవటంతోరకరకాలుగా భయాలుండేవి.. క్యాంటీన్ వెళ్లి ఫుడ్ ఎలా తీసుకోవాలో తెలిసేదికాదు.. దాంతో వెండింగ్ మిషన్‌లో స్నాక్స్‌ను తీసుకుని వాటిని బాత్‌రూమ్‌లో కూర్చొని తినేసి ఆ తర్వాత క్లాస్‌కు వెళ్లేదాన్ని.. చాలా రోజులపాటు నాకు వేరే వారితోపరిచయం అవ్వకపోవటంతో ఒంటరిగానే ఉండేదాన్ని.. నాలుగు వారాల తర్వాత ప్రతివిషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి ఆ తర్వాత స్కూల్‌లో పరిచయం చేసుకోవటం మొదలు పెట్టాను.. అంటూ చెప్పుకొచ్చింది.. ఇంకా చెబుతూ,, కొందరు స్నేహితులు లేట్ నైట్ పార్టీ అని, పబ్‌లంటూ వెళ్లేవారు. వారితో పాటు నన్ను పిలిచినా కూడ మా ఫ్యామిలీలో అలాంటివి ఒప్పుకోరు అంటూ.. వాటిని తప్పించుకునేదాన్ని..అంటూ పిసి తెలిపింది..

# పూణేలో సీతమ్మ అమ్మవారికి కృతిసనన్ పూజలు

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రామాయణం ఆధారంగా ప్రస్తుతం ఓం రౌత్ తెరకెక్కించిన గ్రాండియర్ మైథలాజికల్ మూవీ 'ఆదిపురుష్'... ఈ మూవీలో రాఘవగా ప్రభాస్ నటిస్తున్నారు.. సీతగా కృతిసనన్ నటిస్తోంది.. అలాగే లంకేశ్‌గా బాలీవుడ్ హీరో సైఫ్ ఆలీఖాన్ నటిస్తున్నారు.. ఇటీవల రిలీజ్ అయిన ఆదిపురుష్‌టీజర్, రెండు బిగ్ సాంగ్స్ అందరినీ ఆకట్టుకోగా,, అవి సినిమాపై భారీ అంచనాలు పెంచేశాయి... తాజాగా సీతా నవమి పురస్కరించుకుని ఇందులో సీతగా



నటించిన కృతిసనన్, ప్రత్యేకంగా పూణే లోని సీతమ్మతల్లి ఆలయాన్ని సందర్శించి ఆశీస్సులు అందుకుంది. .తమ మూవీ యూనిట్ మొత్తం కూడ ఆదిపురుష్ కోసం ఎంతో కష్టపడిందని, తప్పకుండా జూన్16న గ్రాండ్ లెవల్లో పలు భాషల్లో రిలీజ్ కానున్న ఈమూవీ అందరినీ ఆకట్టు కుంటుందని ఆమె పేర్కొంది. ఈచిత్రాన్ని రిట్రో ఫైల్స్, టిసిరీస్ సినిమాస్ సంస్థలు ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నాయి.

# ఆ రేంజ్‌లో 'నరకాసుర' ఉంటుంది...

సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం నరకాసుర.. పలాస ఫేమ్ రక్షిత్ హీరోగా నటించిన ఈ మూవీ టీజర్ ను శనివారం టీజర్ ద్వారా లాంచ్ చేయటం జరిగింది.. ఈసంద్భంగా కొనియోగ్రాఫర్ విజయ్ యాక్షన డైరెక్టర్ రాబిన్ సుబ్బు మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన ముఖ్యఅతిథులందరికీ సమస్కారమన్నారు. రక్షిత్‌తో పలాస మూవీ చేశానని, ఆ మూవీ లాగానే ఈసినిమా కూడ చాలా పెద్దవిజయం సాధిస్తుందని అనుకుంటున్నామన్నారు. మాకు



ఈ అవకాశం కల్గించిన సెబాస్టియన్ గారికి థాంక్స్ అన్నారు.. కార్యక్రమంలో శ్రీనిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ, హీరో ఒక్షిత తండ్ర పాత్రధారి ప్రసాద్ మాట్లాడారు.. మేకింగ్ టైమ్‌లో అందరం బాగా కష్టపడ్డారని, ఈమూవీలోపార్ట్ అయిన ప్రతి ఒక్కిరికీ పేరుపేరు.నా ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో ప్రసాద్,హీరోయిన్ సంగీర్కన మరో హీరోయిన్ అపర్ణ తిదతరులుమాట్లాడారు. ఇంకా నటుడు చరణ్‌రాజ,నటుడు శ్రీమాన్, దర్శకుడ సెబాస్టియన్., హీరో రక్షిత్ ముఖ్యఅతిథిగా వైవిఎస్ చౌదరి, అతిథి సెంథిల్‌కుమార్, దామోదర ప్రసాద్ మాట్లాడారు.. తెలుగుతోపాటు హిందీ, తమిల, మలయాళ, కన్నడ భాషల్లో త్వరలోవిడుదల కాబోతోంది.

# 'కల్యాణమస్తు' ట్రైలర్ రిలీజ్

శేఖర్ అయాన్ వర్మ, వైభవిరావ్ హీరోహీరోయిన్లుగా ఓసాయి దర్శకత్వంలో చేస్తున్న సినిమా కళ్యాణమస్తు.. ఇదివరకే ఈ లవ్ అండ్‌యాక్షన్ చిత్రం నుంచి వచ్చిన ప్రతి కంటెంట్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం నుంచి ఇదివరకే వేసవికాలం అనేపాటను విడుదల చేశారు.అలరాజు లిరిక్స అందించారుఎ.. ఈ పాటను యాజిన్, నజీర్ అదితి బావరాజు ఆలపించారు.. ప్రస్తుతం తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ నటుడు శివబాలాజీ లాంచ్ చేశారు.. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రెజెంట్ చేశారు.. ట్రైలర్ మొదటి నుంచి



చివరి వరకు ఆసక్తికరంగా ఉంది.. అద్భుతమైన విజువల్స్‌తో క్యూట్ లవ్ స్టోరీతో కమర్షియల్ ఎలిమెంట్స్ కూడ ఉన్నాయి... ఓ సాయి దర్శకత్వంలో రాబోతున్న ఈసినిమాను బోయపాటి రఘుబాబు నిర్మించారు.. ఆర్‌ఆర్ ధ్రువన్ సంగీతం అందించారు. ఈసినిమాకు మల్లికార్జున్ నరగాని సినిమాటోగ్రఫీ అందించారు.. కల్యాణమస్తు సినిమాను మే 12న విడుదల చేయనున్నారు.. డైరెక్టర్ ఓసాయి మాట్లాడుతూ, ఈసినిమా అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్ బోయపాటి రఘుబాబు, శేఖర్‌గార్లకు కృతజ్ఞతలు అన్నారు. శివబాలాజీ మాట్లాడుతూ, ఈట్రైలర్ చాలా బాగుందన్నారు. ఈసినిమాలో ప్రతి ఒక్క టెక్నీషియన్ వారి ప్రతిభను ప్రదర్శించారని అన్నారు. అంతేకాకుండా నటీనటులు మంచిగా పెర్ఫార్మ్ చేశారన్నారు.. కార్యక్రమంలో కాశీ విశ్వనాధ్, హీరోయిన్ వైభవిరావ , హీరో శేఖర్ వర్మ తదితరులు మాట్లాడారు.

# 'రెయిన్‌బో' ఫస్ట్‌షెడ్యూల్ కంప్లీట్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, శాకుంతల ఫేమ్ దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం రెయిన్‌బో... ఫిమేల్ సెంట్రిక్ మూవీగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ఈ రొమాంటిక్ ఫాంటసీ డ్రామా మూవీని నూతన దర్శకుడు శాంతరూపన్ తెరకెకి ్కస్తున్నారు.. డ్రీమ్



వారియర్స్ బ్యానర్‌పై ఎస్‌ఆర్ ప్రకాష్, ఎస్‌ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి జస్టిస్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్నారు.. కెఎం భాస్కరన్ ఫొటోగ్రఫీ అందిస్తున్నారు.. విషయం ఏంటంటే.. ఇటీవల ప్రారంభమైన రెయిన్‌బో ఫస్ట్‌షెడ్యూల్ పూర్తిఅయినందని మేకర్స్‌తాజాగా రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్‌చేశారు.. తాము షూటింగ్ చేసిన పలు ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా కొన్నాళ్లుగా సోషల్‌మీడియా లో యాక్టివ్‌గా ఉండే అవకాశం లేకుండా పోయిందని ఆమె తెలిపారు. తొలి షెడ్యూల్‌లో రెయిన్‌బో టీం అందించిన సపోర్ట్ తాను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. హీరో దేవ్ మోహన్‌తో కలిసి పలు పిక్స్‌తోపాటుతన షూట్ లొకేషన్ ఫిక్స్‌ను ఆమె పోస్ట్‌చేశారు.. త్వరలో మూవీకి సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి.

# కాంగ్రెస్ పార్టీకి బిటీమ్ కర్ణాటక జెడిఎస్

### కుమారస్వామి నియోజకవర్గంలో ప్రధాని మోడీ ర్యాలీ



**చెన్నపట్నం(కర్ణాటక), ఏప్రిల్ 30:** కర్ణాటకలో జెడిఎస్ కాంగ్రెస్ పార్టీకి బిటీమ్ లాంటిదని, ఈ ప్రాంతీయ పార్టీ లు ఒక్కకుటుంబానికి మాత్రమే పరిమితం అవుతాయని విమర్శలతో ధ్వజమెత్తారు. మే 10వ తేదీ జరిగే ఎన్నికలకు గాను ప్రధానిమోదీ విస్తృత ప్రచార నిర్వహిస్తూ పలు చోట్ల ఎన్నికల ర్యాలీల్లో ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రసంగాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే జెడిఎస్ అధినేత కుమారస్వామి స్వస్థలం చెన్నపట్నంలో జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ కర్ణాటకలోని జెడిఎస్ కాంగ్రెస్ పార్టీకి బిటీమ్ అని ఆయన ఆరోపించారు. బిజెపి అభ్యర్థి సిపి యోగేశ్వరకు మద్దతుగా ప్రచారం చేసిన ప్రధాని జెడిఎస్‌పై విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి ఈ నియోజకవర్గం లో గట్టిపోటీ ఇస్తుండటంతో జెడిఎస్ లక్ష్యంగా విమర్శలు వెల్లువెత్తించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ జెడిఎస్‌ను బిజెపి బి టీమ్ అని పేర్కొన్నారు. ఈ సారి ఏకంగా ప్రధాని మోడీ జెడిఎస్‌ను కాంగ్రెస్ బిటీమ్‌గా అభివర్ణించడం చూస్తుంటే రాజకీయాలు ఎలా మారుతున్నాయో అవగతం అవుతోంది. పాత మైసూరుప్రాంతంలో జెడిఎస్‌కు మంచి పట్టు ఉండటంతో సాధ్యమైనన్ని స్థానాలను బిజెపి గెలుచుకునేందుకు మోడీ ఈప్రాంతంపై ఫోకస్ పెంచారు. కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలకు కర్ణాటక ఎటిఎంలా మారిందని, బిజెపికి దేశ అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ వంటిది కర్ణాటక అని మోడీ అన్నారు. జెడిఎస్ ఇప్పటికే 15నుంచి 20 స్థానాలు గెలిచి కింగ్‌మేకర్‌గా మారతామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఒక్క కుటుంబం స్వార్థరాజకీయాలు రాష్ట్రప్రజలను సమస్యల పాలు చేస్తున్నాయని మోడీ విమర్శించారు. జెడిఎస్‌కు వేసే ప్రతి ఓటు కాంగ్రెస్‌కే వెళుతుందని, కర్ణాటకలో సుదీర్ఘకాలం అస్థిర ప్రభుత్వాల తీరుతెన్నులను మనం ఎన్నో చూసామని ఈపార్టీలన్నీ రాష్ట్రాని లూటీచేసేందుకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీ పథకాలు ఒక అబద్దాల పుస్తకం వంటిదని ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుచేయలేకపోయిందని, ఇటీవలే గెలిచిన హిమాచల్‌ప్రదేశ్‌లోకూడా ఇదేపరిస్థితిలో ఉందని ఆయన ఎద్దేవాచేసారు. గ్రామీణ మహిళలు ఇప్పటికీ నెలకు 2500 పింఛన్‌కోసం ఎదురుచూస్తున్నారని, గ్యారంటీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ వారంటీ పూర్తయిందని, ఆపార్టీకి ఇక కాలం చెల్లిందని పేర్కొన్నారు. పిఎం కిసాన్‌నిధి, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యస్కీం వంటివి గ్రామీణ నిరుపేద లకు ఎంతో మేలుచేస్తున్నాయని, ఈ ప్రాంతంలోని పట్టుపురైతులకు పదివేల రూపాయల ఆర్థికసాయం అందిస్తామని, బొమ్మలను ఎగుమతిచేయడంతోపాటు సిల్క్ దిగుమతులను అగ్రస్థానం చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ చెన్న పట్టణ బొమ్మల ఎగుమతులను ధ్వంసంచేసిందని, దిగుమతులనుప్రోత్సహించి పరిశ్రమ నాశనం కలిగించిందని ఆరోపించారు. ఇపుడు వారంతా బొమ్మలను ఎగుమతులు చేయగలుగుతున్నారని, 70శాతం మేర ఎగుమతులు జరుగుతుంటే మిగిలిన మొత్తం దిగుమతులవుతున్నాయన్నారు. విపక్ష పార్టీలు తనను విషసర్పం అని చేసిన వ్యాఖ్యలపై మాట్లాడుతూ అవును తానునిజంగా సర్పాన్నేనని, శివుని మెడలో ఉన్న సర్పం లాంటి వాడినని, అయితే తనకు ప్రజలంతా మహాశివులు వంటి వారని పేర్కొన్నారు.

## అవివాహిత మహిళలకు పిల్లల్ని కనే వెసులుబాటు

### దేశవ్యాప్తంగా అమలు చేసే యోచనలో చైనా



**బీజింగ్, ఏప్రిల్ 30:** ఇప్పటివరకు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా పేరుగాంచిన చైనా..ఇటీవల భారత్ ఆ స్థానానికి ఎగబాకడంతో రెండో స్థానంలోకి నెట్టబడింది. జనాభాను తగ్గించుకునేందుకు గతంలో ఒక జంటకు ఒక్కరినే కనేందుకే అనుమతి ఇచ్చిన చైనా ఇటీవల దానిని సడలించి తిరిగి జనాభాను పెంచుకునేందుకు సిద్ధమైంది. అయినా, అక్కడి యువత త్వరగా పెళ్లిళ్ళు చేసుకునేందుకు ఆసక్తి చూపడంలేదు. దాంతో, జనాభా క్రమక్రమంగా క్షీణిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఇటీవల మరో ప్రణాళికను సిద్ధమవుతోంది. పెళ్లికాకున్నా లేదా ఒంటరి మహిళలైనా సరే పిల్లల్ని కనేందుకు అనుమతించాలని యోచిస్తోంది. అందులో భాగంగా ఇటీవల భర్త నుంచి విడాకులు పొంది ఒంటరిగా ఉంటున్న ఓ మహిళకు ఐవిఎఫ్ పద్ధతిలో పిల్లల్ని కనేందుకు అనుమతిచ్చింది. సిచువాన్ ప్రావిన్స్ రాజధాని చెంగ్డూకు చెందిన జెన్ లుపోజెన్(33) అనే మహిళకు ఆ అవకాశం కల్పించింది. ఆమె ఇప్పుడు 10 వారాల గర్భవతి. తనకు కల్పించిన అవకాశాన్ని విధానపరంగా అమలులోకి తెస్తే..ఐవిఎఫ్ పద్ధతిన పిల్లల్ని కనేందుకు ఎంతోమంది మహిళలు సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. చైనాలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వం విధానపరంగా నిర్ణయం తీసుకొని దేశవ్యాప్తంగా అమలు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒంటరి మహిళలు పిల్లల్ని కనేందుకు చట్టపరంగా అనుమతి ఇస్తే..వివాహిత మహిళలకు కల్పించే పలు సబ్సిడీలను వారికి కూడా ఇవ్వాల్సి ఉంటుంది. వివాహిత మహిళా ఉద్యోగులకు ఇస్తున్న ప్రసూతి సెలవులుసహా ఇంకా ఇతర సబ్సిడీలను పిల్లల్ని కనే ఒంటరి మహిళలకు కూడా కల్పించాల్సి ఉంటుంది.



## షిర్డీ బంద్‌పై వెనక్కి తగ్గిన స్థానికులు

### పూజలు సహా అన్నీ యధాతథం

**షిర్డీ, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన షిర్డీలో మే 1నుంచి బంద్ నిర్వహించాలన్న నిర్ణయాన్ని స్థానికులు వెనక్కి తీసుకున్నారు. ఆ రాష్ట్ర రెవెన్యూమంత్రి రాధాకృష్ణ విఖేపాటిల్ హామీతో గ్రామస్థులు బంద్ ఆలోచనను విరమించుకున్నారు. స్థానికుల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం తరఫున ఈ విషయంలో హైకోర్టులో అఫిడవిట్ సమర్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. షిర్డీలోని సాయిబాబా ఆలయంలో కేంద్ర బలగాలు సిఐఎస్‌ఎఫ్‌తో భద్రత కల్పించే ప్రతిపాదనను స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. అందుకు నిరసనగా స్థానికులు మే 1 నుంచి నిరవధిక బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. తాజాగా మంత్రి హామీతో ఆ ఆలోచన విరమించుకున్నారు. ఆలయంలో పూజా కార్యక్రమాలు యథాతథంగా జరుగుతాయని, భక్తులు సాయినాథున్ని దర్శించవచ్చునని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఉగ్రవాదుల నుంచి ఆలయానికి ముప్పు పొంచి ఉన్నదన్న నిఘావర్గాల సూచనమేరకు భద్రతను రెట్టింపు చేశారు. ప్రస్తుతం ఆలయ ప్రాంత భద్రతను మహారాష్ట్ర పోలీసులు చూస్తున్నారు. ఆలయ ప్రవేశద్వారం వద్ద మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు ఇప్పటికే అమలవుతున్నాయి. భద్రత అవసరమనుకుంటే రాష్ట్ర పోలీసుల సంఖ్యనే మరింత పెంచడానికి తమకు అభ్యంతరం లేదని స్థానికులు చెబుతున్నారు.

## రెండంతస్తులభవనం కూలి నలుగురు మృతి,15 మందికి తీవ్ర గాయాలు



**థాణె, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలోని థాణె సమీపంలోని భివాండి పట్టణంలో రెండంతస్తులభవనం కూలి నలుగురు చనిపోయారు. థాణెజిల్లాలోని బివాండిలో జరిగిన ఈఘోర ప్రమాదంలో సుమారు 15మందికిపైగా ఇప్పటికీ శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. థాణే మున్సిపాలిటీకి చెందిన ఆరడిఎంసి చీఫ్ అవినాశ్ సావంత్‌మాట్లాడుతూ 12 మంది తీవ్రంగా గాయపడ్డారని, పేకమేడలా ఈ కట్టడం ఒక్కసారిగా కూలిపోయిందని, శనివారం మధ్యాహ్నం 1.45 గంటలకు ఈసంఘటన జరిగిందని ఆయన తెలిపారు. వల్పాద ప్రాంతంలోని వర్ధమాన్ కాంపౌండ్‌లో ఉన్న ఈభవనం ఒక్కసారిగా కూలిపోవడానికి గల కారణాలను దర్యాప్తుచేయాలనికోరారు. భవనం కిందిభాగంలోను, మొదటి అంతస్తులోను గోదాములున్నాయని, మరో నాలుగు కుటుంబాలు ఎగువ అంతస్తులో ఉన్నాయని అన్నారు. కొందరు వర్కర్లు కూడా దిగువ అంతస్తులో ఉన్నట్లు తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలుకూడా రంగంలోకి దిగి శిథిలాలకింద చిక్కుకున్నవారిని వెలికి తీస్తున్నట్లు సావంత్ తెలిపారు.ఆదివారం నాటికి ఒక మృతదేహం వెలికితీసారు. పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించామని చెప్పారు. ఒక కంటైనర్‌తోపాటు రెండు టెంపోలు కూడా లోడింగ్ అన్‌లోడింగ్‌కోసం గోదాముకు వచ్చాయని ఇవికూడా కూలినభవనం కిందే నలిగిపోయినట్లు తెలిపారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ దురదృష్టకర సంఘటన అన్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఆయన స్వయంగా వెళ్లి తీవ్రంగా గాయపడిన బాధితులను పరామర్శించారు. పది ఫైర్ ఇంజన్లు, ట్రక్కులు, శిథిలాలు తరలించే యంత్రాలను ఆప్రాంతానికి హుటాహుటిన పంపించి రక్షణ చర్యలుచేపట్టినట్లు తెలిపారు. ఐపిసి లోని నిర్దేశిత సెక్షన్లకింద కేసునమోదుచేసినట్లు భవనం యజమానిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే భవన యజమాని ఇంద్రపాల్ పాటిల్‌ను మాత్రం ఇప్పటి వరకూ అరెస్టు చేయలేదని ప్రశ్నించలేదని చెప్పారు. కాగా మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు చొప్పున పరిహారం అందచేస్తున్నట్లు సిఎం షిండే తెలిపారు.

## మహారాష్ట్రను వణికిస్తున్న 'కొడవలి గ్యాంగ్'

### 4 నెలల్లో 100 హింసాత్మక ఘటనలు



**ముంబయి, ఏప్రిల్ 30:** మహారాష్ట్ర ప్రజలిపుడు కొడవలి గ్యాంగ్ పేరు చెబితే వణికిపోతున్నారు. పుణె పరిసర ప్రాంతాల్లో ఈ ముఠా గత నాలుగు నెలల్లో 100 దాడుల వరకూ చేసింది. తాజాగా శుక్ర, శని వారం అర్ధరాత్రి 1.15 సమయం లో పింప్రీ, చించ్‌వాడ్ నగరంలోని ఓ24 గంటల మందుల దుకాణంలోకి ప్రవేశించిన ఈ ముఠా అందులోని సిబ్బందిపై కొడవళ్లు కత్తులతో దాడి చేసింది. అనంతరం దుకాణంలో విధ్వంసం సృష్టించింది. వీరి దాడిలో సిబ్బందిలోని ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ముఠాలో ఆరుగురు సభ్యులున్నట్లు బాధితులు తెలిపారు. వారంతా ముఖాలకు ముసుగులు ధరించారని బాధితులు పేర్కొన్నారు. తాజాదాడిలో ఈ ముఠా రూ.4000మేర బాధితుల నుంచి లాక్కున్నట్లు చెబుతున్నారు. ఈ దాడికి సంబంధించిన వీడియో ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనకు ముందు కామ్‌గార్‌నగర్ ప్రాంతంలో ఈ ముఠా పలు వాహనాలను ధ్వంసం చేసిందని పోలీసులు తెలిపారు. తాజా ఘటనకు సంబంధించి పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ముఠా కొయ్‌తా(కొడవలి)తో దాడులు చేస్తుండటంతో కొయ్‌తా గ్యాంగ్‌గా మరాఠీలు పిలుస్తున్నారు. ఈ ముఠాపట్ల గతంలోనే ఆ రాష్ట్ర ప్రజల నుంచి ఆందో ళన వ్యక్తమైంది. ఈ యేడాది జనవరిలో కొడవలి ముఠాపై మహారాష్ట్ర అసెంబ్లీలో చర్చకూడా జరిగింది.ఈ ముఠాపై కఠినచర్యలు తీసుకుంటామని ఆ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హామీ ఇచ్చారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5865, మృతులు 16

### దేశంలో మొత్తం బాధితులు 4,49,45,389

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5865 కేసులు నమోదయ్యాయి. మృతి 16మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,45,389కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటి 4,43,64,841మంది కోలుకోగా 49,015మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,533చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,65,466కి చేరగా,80,12,873మంది వరకు కోలుకున్నారు.1,48,514మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,93,429కి చేరింది.అందులో 68,09,803 మంది కోలుకున్నారు.71,815మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,86,300కి చేరింది.అందులో 40,44,545 మంది కోలుకున్నారు.40,348మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,08,321కి చేరింది.అందులో 35,67,325మంది కోలుకున్నారు. 38,068 మంది మరణించారు.

## రెజ్లర్ల ఆందోళనకు రాబర్ట్ వాద్రామద్దతు

### వారి హక్కులు సాధించేంతవరకూ మా మద్దతు: భీమ్ ఆర్మీచీఫ్ చంద్రశేఖర్ ఆజాద్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ లైంగికవేధింపులపై చర్యలు తీసుకోవాలని ఆయన్ను అరెస్టుచేయాలని డిమాండ్‌చేస్తూ నిర్వహిస్తున్న జంతర్ మంతర్ నిరసన ప్రదర్శనల్లోని క్రీడాకారులకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా భర్త రాబర్ట్ వాద్రా, భీమ్ ఆర్మీ ఛైర్మన్ చంద్రశేఖర్ ఆజాద్‌లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తమ హక్కులకోసం పోరాడే బాధితులకు లక్షలాదిమంది మద్దతుగా వస్తారని, క్రీడాకారులకు న్యాయం జరగాలనే తాము కోరుతున్నామని ఇదేమీ ప్రాంతాలవారీ ఉద్యమం కాదని, కులాల కుమ్ములాట కాదని, ఒక మతానికి సంబందించినది కాదని, కేవలం న్యాయం కోసం జరుగుతున్న పోరాటం మాత్రమేనని చంద్రశేఖర్ ఆజాద్‌పేర్కొన్నారు. వారి ఆందోళనకు సంపూర్ణ మద్దతిస్తున్నామని, వారికి న్యాయం జరిగేంతవరకూ వెన్నంటి ఉంటామన్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ మేమంతా వారికిఅండగా ఉన్నామని, వారు కోరిన సంపూర్ణ మద్దతు సహాయ సహకా రాలన్నీ వారికి అందచేస్తామని వాద్రా తెలిపారు.





ఈనెల 23వ తేదీనుంచి ప్రముఖ రెజ్లర్లు భజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్, రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్ సాధించిన వినేష్ ఫొగట్ తదితరులు జంతర్‌మంతర్‌వద్ద నిరసన దీక్షను కొనసాగిస్తున్నసంగతి తెలిసిందే. రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆఆయన్ను అరెస్టుచేసేంతవరకూ నిరసన విరమిం చేదిలేదని వారు పట్టు బడుతున్నారు. ఢిల్లీ పోలీసులు 28వ తేదీ రెజ్లింగ్ సమాఖ్య ఛీఫ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వెల్లడించారు. రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసామని, అయితే బాధిత రెజ్లర్లకు న్యాయం జరిగేంత వరకూ తమ పోరాటం ఆగదని అన్నారు. ఆయన్ను పదవినుంచి తొలగించాలని రెజ్లింగ్ సమాఖ్యకు తిరిగి ఎన్నికలు నిర్వహించాలని పట్టుబట్టారు. ఢిల్లీపోలీసులు ఈసందర్భంగా మాట్లాడుతూ నిరసన నిర్వహిస్తున్న ఏడుగురు మహిళా బాధిత రెజ్లర్లకు తాము భద్రతను పెంచామని, వారిలో ఒక మైనర్ యువతి కూడా ఉందని వారి సాక్ష్యాలను కూడా త్వరలోనే నమోదు చేస్తామని వెల్లడించారు.

## నాపై సుప్రీంకు అందించిన నివేదిక కాపీలు ఇవ్వాల్సిందే

### హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కోల్‌కతా జస్టిస్ ఆదేశం



**కోల్‌కత్తా, ఏప్రిల్ 30:** పశ్చిమబెంగాల్‌లో పాఠశాల ఉద్యోగులనియామకాల కుంభకోణానికి సంబంధించిన కేసు విచారిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ జారీచేసిన ఆదేశాలు ఇపుడు న్యాయవ్యవస్థను కుదిపేస్తున్నాయి. తనపై సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్‌కు సమర్పించిన నివేదిక కాపీతో పాటు తాను స్థానిక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ తర్జుమా కాపీలు రెండింటినీ రాత్రి 12 గంటల్లోపు తనముందు ఉంచాలని జారీచేసిన ఆదేశాలు ప్రకంపనలు సృష్టించాయి. అంతేకాకుండా తాను వీటికోసం తన ఛాంబర్‌లో 12.15 నిమిషాలవరకూ వేచి ఉంటానని స్పష్టంచేసారు. కోల్‌కత్తా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఇచ్చిన అఫిడవిట్‌తోపాటు కోల్‌కత్తా హైకోర్టు తాత్కాలిక చీఫ్‌జస్టిస్‌కు ఆదేశాలిస్తూ స్కూల్ జాబ్స్ కుంభకోణం కేసు విచారణను మరొక బెంచి న్యాయమూర్తికి బదలీచేయాలని జారీచేసిన ఉత్తర్వుల కాపీని కూడా తనకు అందచేయాలని కోరారు. సుప్రీంకోర్టు అంతకుముందు కోల్‌కత్తా హైకోర్టు తాత్కా లిక చీఫ్‌జస్టిస్‌కు ఆదేశాలుఇస్తూ ఈ కేసును మరొక బెంచ్‌కు కేటాయించాలని, జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూను పరిశీలించిన తర్వాత వెంటనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలియజేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులముందుంచిన కాపీల ఒరిజినల్ రెండు సెట్లు తనకు అంద చేయాలని కోరారు. టిఎంసి సీనియర్ నాయకుడు అభిషేక్ బెనర్జీ దాఖలుచేసిన పిటిషన్‌ను విచారిస్తున్న సుప్రీం ధర్మాసనం కోల్‌కత్తా హైకోర్టు రిజిస్ట్రార్‌జనరల్, అందచేసిన నివేదికను పరిశీలించామని, అందువల్ల ఈకేసును మరొక బెంచ్‌కు బదలీచేయాలని ఆదేశించారు. సుప్రీం చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీచేసింది. అంతకుముందు కోల్‌కత్తా న్యాయమూర్తి అభిజిత్ గంగోపాధ్యాయ్ స్థానిక న్యూస్‌ఛానళ్లకు ఇంటర్వ్యూ ఇచ్చిన వైనంపై వివరణాత్మక నివేదికను కోరింది. విచారణచేస్తున్న స్కూల్‌జాబ్స్ కుంభకోణం కేసుకు సంబంధించి ఇంటర్వ్యూ ఇచ్చిన వైనం ఇపుడు విమర్శలకు దారితీసింది. దీనికితోడు టిఎంసి నేత అభిషేక్ బెనర్జీ స్వయంగా సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈకేసు విచారణను మరొక బెంచ్‌కు బదలీచేయాలని సుప్రీం ఆదేశించింది. అలాగే తాజాగా కోల్‌కత్తా న్యాయమూర్తి అభిషేక్ జారీచేసిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే ఉత్తర్వులు కూడా జారీచేయడం కొసమెరుపు.నివేదిక కాపీలు, అఫిడవిట్ కాపీలు అందించాలని సెక్రటరీ జనరల్‌ను ఆదేశిస్తూ న్యాయమూర్తి అభిజిత్ జారీచేసిన ఆదేశాలపై వెంటనే సుప్రీం స్టే మంజూరు చేసింది.



## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు

### *68.71 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు*


### *68.63 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు*

**జెనీవా, ఏప్రిల్ 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఉన్న కేసులకు తోడు కొత్తకేసులు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. కరోనా ఉపవేరియంట్ ఒమిక్రాన్ దానినుంచి ఉద్భవించిన మరిన్ని ఉపవేరియంట్లు ఈ ఆందోళనకు కారణం అవుతున్నాయి. ప్రపంచదేశాల్లో ఆదివారం నాటికి 68.71 కోట్లమందికి వైరస్ సోకి వారిఒల 68.63 లక్షలమందిచనిపోయారు. మరో 39,364 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.88 కోట్లకుపైగా ఉనానయి. వారిలో 20.51 లక్షలమందిచనిపోయారు.మరో 6419 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6534 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.19 కోట్లకుపైగా ఉంటే మరో 26.03 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.65 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు.మరో 15,627 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.85 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు.మరో 10,147 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,58,281 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 1.28 కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 2,58,719 మందిచనిపోయారు.రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,789 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,243 మంది చనిపోయారు.రికవరీలు 1.40కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,36,544 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు ప్రకటించాయి.

## 'మహా' మార్కెట్ కమిటీ ఎన్నికల్లో చతికిలపడ్డ బిఆర్ఎస్

### సత్తా చాటిన కాంగ్రెస్ కూటమి

**ముంబయి, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలకు జరిగిన ఎన్నికల్లో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్‌కు చేదు అనుభవం ఎదురైంది. తెలంగాణ సరిహద్దున ఉన్న నాందేడ్ జిల్లాలోని భోకర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను పోటీకి నిలపగా ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయారు. బోకర్ మార్కెట్ కమిటీలోని



18మంది డైరెక్టర్ల కోసం ఎన్నికలు నిర్వహించగా. 13 స్థానాల్లో కాంగ్రెస్, 2 స్థానాల్లో ఎన్‌సిపి, 3స్థానాల్లో బిజెపి మద్దతుదారులు గెలిచారు. 18స్థానాలకు బిఆర్ఎస్ తమ అభ్యర్థులను నిలపగా ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయారు. తాము అధికారంలోకి వస్తే తెలంగాణలో అమలు చేస్తున్న రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేస్తామని బిఆర్ఎస్ ప్రచారం సాగించింది.

మహారాష్ట్రలో మొత్తం 147 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్), ఎన్‌సిపి కూటమి (మహా వికాస్ అఘాడీ) మెజార్టీ కమిటీలను కైవసం చేసుకుంది. మహా వికాస్ కూటమి 81 కమిటీల్ని గెలుచుకోగా, బిజెపి, శివసేన(ఏక్‌నాథ్ షిండే) కూటమి 42 కమిటీల్లో, ఇతరులు 24 కమిటీల్లో మెజార్టీ స్థానాలు గెలుచుకున్నారు.

## రాజీనామాకు సిద్ధమే!

### కాంగ్రెస్‌పార్టీకి కీలుబొమ్మలయిన రెజ్లర్లు: సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** దీక్షలు నిర్వహిస్తున్న రెజ్లర్లు ఇపుడు ప్రతిపక్షాలకు ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీకి కీలుబొమ్మలుగా మారిపోయారని రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ పేర్కొన్నారు. క్రీడాకారుల నిరసన రాజకీయరంగులోకి వెళ్లిందని, నా రాజీనామా కాదని రాజకీయ లబ్ధికోసమే జరుగుతోందని బిజెపి ఎంపి కూడా అయిన బ్రిజ్‌భూషణ్ తెలిపారు. సమాజ్‌వాది చీఫ్ అఃలేష్ యాదవ్ ఈ నిరసనలకు దూరంగా ఉండటం ప్రశంసించదగిన అంశమని ఆయన అన్నారు. వాస్తవా లపైనే ఆయన నిలిచారని భూషణ్ వెల్లడించారు. అధ్యక్షపదవికి రాజీనామాచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, రాజీనామా తర్వాత రెజ్లర్లు ఇంటికివెళ్లి హాయిగా నిద్రపోయినా తనకు ఇబ్బందిలేదని సింగ్ సెటైర్లువేసాడు. ఇదికేవలం రాజకీయ కుట్ర అని అన్నారు. ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమేనని బ్రిజ్ భూషణ్ వెల్లడించారు. రాజీనామా పెద్ద విషయం కాదని, వీటిలో ఎవరి హస్తం ఉందో ఈరోజే కనిపించిందన్నారు. బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక వేధింపులు, మహిళా రెజ్లర్లపై వివక్ష చూపుతున్నారన్న ఆరోపణలున్నాయి.


## గుజరాత్ సిఎం సభలో కునుకు: ఉన్నతాధికారిపై సస్పెన్షన్ వేటు



**గాంధీనగర్, ఏప్రిల్ 30:** ముఖ్యమంత్రి పాల్గొన్న కార్యక్రమంలో కునుకు తీసినందుకు ఓ అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. గుజరాత్‌లోని భుజ్‌లో ఇది చోటుచేసుకుంది. 2001లో గుజరాత్ లో సంభవించిన భూకంపంవల్ల బాధితులైనవారికి ప్రభుత్వం ఇళ్లు నిర్మించింది. భుజ్‌లో అందుకు సంబంధించిన పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో సిఎం పటేల్ ప్రసంగిస్తుండగా సభాస్థలిలో ముందు వరుసలో కూర్చున్న ఓ అధికారి కునుకు తీస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఆయన్ని భుజ్ మున్సిపాలిటీ చీఫ్ ఆఫీసర్ జిగర్‌పటేల్‌గా గుర్తించారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే గుజరాత్ పట్టణాభివృద్ధి విభాగం ఆయన్ని విధుల నుంచి సస్పెండ్ చేసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి నందున నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఎన్‌సిపి నాయకునికే మహారాష్ట్ర సిఎం పీఠం

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌పాటిల్



**ముంబయి, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలో ఇక తదుపరి ముఖ్యమంత్రి ఎన్‌సిపి నాయ కుడే అవుతారని ఎన్‌సిపి రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌పాటిల్ పేర్కొన్నారు. మహ రాష్ట్రలోని ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం పడిపోతుందన్న ఊహాగానాల నేపథ్యంలో పాటిల్‌చేసిన వ్యాఖ్యలు ఇపుడు కీలకం అయ్యాయి. తిరుగుబాటుచేసిన 16 మంది ఎమ్మెల్యేల అర్హతపై సుప్రీం ధర్మాసనం నిర్ణయం వెలువడితే సీఎం ఏక్‌నాథ్‌షిండే భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతున్నదన్న వార్తలు వస్తున్నాయి. అత్యున్నత న్యాయస్థానం తీర్పువెలువడనున్న నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వంపై జోరుగా అంచనాలు పెరుగుతున్నాయి. ఈనేపథ్యంలోనే మహారాష్ట్రలో ఇక రానున్న ముఖ్యమంత్రి ఎన్‌సిపి నాయకుడే అవుతారని చెపుతున్నారు. దీనికి తోడు ఇటీవలే మహారాష్ట్రలో షిండే వల్లప్రజల్లో పలుకుబడి తగ్గుతున్నదని, బిజెపి పరపతి కూడా క్షీణిస్తున్నందున మరాట్వాడా ప్రాంత నేత అయితే తమకు లాభిస్తుందని చెపుతున్నారు. ఇందులోభాగంగానే అజిత్ పవార్‌ను చేరదీసి చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే ఇదంతా వట్టిదేనని చెపుతున్నా బిజెపి మాత్రం తన వంతు వ్యూహాలను అమలుచేస్తోంది. తమపై తిరుగుబాటుచేసిన ఉద్ధవ్‌థాకరేకు గుణపాఠం చెప్పామని బిజెపి భావిస్తున్నా షిండే వర్గం తిరుగుబాటు తర్వాతబిజెపికి ఆదరణ తగ్గుతున్నట్లు గుర్తించింది. దీనికితోడు షిండే వర్గం గుర్తు బాణం, ఆస్తులు స్వాధీనంచేయాలన్న పిటిషన్‌పై సుప్రీం ఝలక్ వచ్చింది. అలాగే ఇపుడు కీలక తిరుగుబాటు వేటు వేయాలన్న పిటిషన్ విచారణ ముగిసి తీర్పు పెండింగ్‌లో ఉంది. ఈ తీర్పువెలువడితే షిండే సీఎంపదవికి గండిపడుతుందన్న ఊహాగానాలు కూడా ఉన్నాయి. ఈనేపథ్యంలోనే మహారాష్ట్ర ఎన్‌సిపి అధ్యక్షుడు జయంత్‌పాటిల్ అజిత్‌పవార్‌కు ముఖ్యమంత్రిపగ్గాలు ఖాయం అన్న సంకేతాలిస్తూ వ్యాఖ్యలు చేసారు. పరోక్షంగాచేసినా ఎన్‌సిపి నాయకుడే సిఎం అవుతాడని చెప్పడం వెనుక అజిత్‌పవార్‌వైపే బిజెపి ఆసక్తి చూపిస్తోందన్న ప్రచారం మాత్రం బలంగా వీస్తోంది.

## హెచ్1బి వీసాల లాటరీ రిజిస్ట్రేషన్లలో మోసాలు

### ఒకే వ్యక్తి పేరుతో ఎక్కువ దరఖాస్తులు గుర్తించామన్న అమెరికా వీసాల జారీ సంస్థ

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** హెచ్1బి వీసాదారుల ఎంపిక కోసం ఉపయోగించే కంప్యూటరైజ్డ్ లాటరీ సిస్టమ్‌లో మోసాలు జరుగుతున్నట్లు అమెరికా గుర్తించింది. కొన్ని కంపెనీలు తమ విదేశీ ఉద్యోగులకు వీసాలు దక్కే అవకాశాలను పెంచుకునేందుకు ఈ లాటరీ వ్యవస్థను మోసగిస్తున్నట్లు తేలింది. దాంతో, హెచ్ 1బి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆధునీకరించేందుకు అమెరికా ఫెడరల్ ఏజెన్సీ సిద్ధమైంది. ప్రతియేటా కొన్ని లక్షలమంది ఈ వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటుండగా..కంప్యూటరైజ్డ్ లాటరీ ద్వారా ఎంపిక చేసి అర్హులైనవారికి వీసాలు జారీ చేస్తుంటారు. అయితే, ఈ లాటరీ ప్రక్రియలో కొన్ని కంపెనీలు మోసాలకు పాల్పడుతున్నాయని అమెరికా పౌరసత్వ వలస సేవల సంస్థ(యుఎస్‌సిఐఎస్) గుర్తించింది. దీనిపై దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు ఈ సంస్థ ప్రకటించింది.

# అంగరంగ వైభవంగా నూతన సచివాలయం ప్రారంభం



హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన సచివాలయం ఆదివారం భారీపోలీసు బందోబస్తు మధ్య అంగరంగ వైభవంగా సిఎం కెసిఆర్ చేతులమీదుగా ఆదివారం మధ్యాహ్నం ప్రారంభమయింది. అంతకుముందు నూతన సచివాలయంలో సుదర్శన హోమం, చండియాగం నిర్వహించారు. వేదపండితులు శాస్త్రాల ప్రకారం ఈ యాగాలు నిర్వహించారు. కాగా నూతన సచివాలయం ప్రారంభం కోసం ఆదివారం ఉదయం నుంచి సచివాలయం బయట, లోపల సందడిగా మారింది. ప్రారంభోత్సవానికి వచ్చిన వివిఐపిలు, విఐపిలు, ఇతర ప్రముఖులతో సచివాలయ ప్రాంగణం రద్దీగా కనిపించింది. ఆహుతులను ఆయా విభాగాల అధికారులు లాంఛనంగా ఆహ్వానించగా పోలీసులు పార్కింగ్ ఏర్పాట్లను, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సచివాలయం తూర్పు ముఖాన ట్యాంక్‌బండ్ వైపున మహా ద్వారాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ మార్గం గుండానే సిఎం కెసిఆర్ మధ్యాహ్నం 1.20 గంట లకు విచ్చేశారు. నూతన సచివాలయానికి ఉత్తరం వైపుతో పాటు మరికొన్ని వైపుల మార్గాలు వున్నా తూర్పు భాగంలోనే మహాద్వారాన్ని వాస్తు ప్రకారం నిర్మించడంతో ఈ ద్వారం గుండానే లోపలికి వెళ్లేందుకు అందరు ఇష్టపడ్డారు. సిఎం కన్నా ముందే మంత్రులు, ఎంఎల్ఎలు, అన్ని విభాగాల అధికారులు నూతన సచివాలయంలో కలియతిగిరి తమతమ ఛాంబర్లను పరిశీలించి చిన్నపాటి మార్పులు, చేర్పులు చేసుకున్నారు. సోమవారం నుంచి మంత్రులతోపాటు సచివాలయంలోని అన్ని విభాగాల అధికారులు నూతన సచివాలయం నుంచే విధులు నిర్వ హించనున్నారు. ఇప్పటివరకు బిఆర్‌కె భవన్‌లో కొనసాగిన సచివాలయంలోని అన్ని సర్కారీ విభాగాలు సోమవారం నుంచి నూతన సచివాలయం నుంచి పనిచేయనున్నాయి.

కాగా నూతన సచివాలయం ప్రారంభం సందర్భంగా పోలీసు శాఖ భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి ఒది బందోబస్తు ఏర్పాట్లను వారం రోజుల ముందు నుంచే డిజిపి అంజనీ కుమార్, సిటీ కొత్వాల్ ఆనంద్ సహా ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. బందోబస్తు కోసం టిఎస్ఎస్‌పి బలగాలను రంగంలో దించడం తెలిసిందే. దీంతో పాటు సిటీ పోలీసు విభాగం నుంచి సాయుధ బలగం, ట్రాఫిక్ సిబ్బందిని కేటాయించారు. మొత్తం మీద నూతన సచివాలయం భద్రత కోసం సుమారు 900 మంది

## ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్‌రోడ్లపై ఆంక్షలు

పోలీసులను మోహరించారు. మరోవైపు నూతన సచివాలయంలో సిఎం కెసిఆర్ తన ఛాంబర్‌లో కూర్చోగానే మంత్రులతో పాటు డిజిపి అంజనీ కుమార్, సిటీ కొత్వాల్ ఆనంద్ పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. మరోవైపు నూతన సచివాలయం ప్రారంభం సందర్భంగా ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్‌మార్గ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో ఆదివారం ఉదయం నుంచి ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ఈ మూడు మా ర్గాలలో భారీగా పోలీసులను మోహరించి వాహనాలను నియంత్రించారు. ముఖ్యంగా ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు మార్గాన్ని పూర్తిగా మూ సివేసి ఎలాంటి వాహనాలను రాకుండా చూ శారు, ఎన్టీఆర్ మార్గ్‌లో వున్న ఎన్టీఆర్ ఘాట్, ఎన్టీఆర్ గార్డెన్స్, లుంబినీ పార్క్‌లను ఆదివారం నాడు మూసివేశారు. అ యితే ఆదివారం సెలవు దినం కావడం, ఎన్టీఆర్ ఘాట్, లుంబినీ పార్క్‌ల వద్దకు చాలామంది రాగా ఇవి మూసి వుండడంతో నిరాశతో వెనుదిరిగారు.

### వాహనాల మళ్లింపుతో ట్యాంక్‌బండ్‌పై పెరిగిన ట్రాఫిక్ రద్దీ

ఇదిలావుండగా నూతన సచివాలయం ప్రారంభం సందర్భంగా ఆదివారం ట్యాంక్‌బండ్ సహా పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించి బస్సులు సహా ఇతర వాహనాలను ఇతర మార్గాల గుండా మళ్లించడంతో ట్యాంక్‌బండ్‌పై కొన్ని గంటలపాటు ట్రాఫిక్ రద్దీ పెరిగింది. అఫ్జల్‌గంజ్ నుంచి ట్యాంక్‌బండ్‌వైపు వచ్చిన బస్సులు తెలుగుతల్లి ఫ్లైఓవర్, కట్టమైసమ్మ మీదుగా మళ్లించగా ఖైరతాబాద్, ఓల్డ్ సైఫాబాద్, రవీంద్రభారతి, మింట్‌కాంపౌండ్, తెలుగు తల్లి, నెక్లెస్ రోటరీ, నల్లగుట్ట, కట్టమైసమ్మ, ట్యాంక్‌బండ్, లిబర్టి జంక్షన్ల వద్ద పోలీసులు సూచించినట్లుగానే కొన్ని గంటలపాటు ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వుండింది.



నందితరావు, రామ్మోహన్‌రావులకు అవార్డును ప్రదానం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు తదితరులు

# గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి శ్లాఘనీయం

### ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అన్నికులాలు, పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సదుపాయాలు, పథకాల అమలు ద్వారా విద్యాభున్నతికి ప్రభుత్వం అహర్నిశలు విశేష కృషిచేస్తుందని, కేవలం ప్రభుత్వమే కాకుండా వివిధ ప్రైవేటు సంస్థలు కూడా విద్యాభివృద్ధికి కృషిచేయడం హర్షదాయకమని, అన్నింటికంటే మించి రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆర్‌డిఎఫ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల విద్యాభివృద్ధికి కృషిచేయడం శ్లాఘనీయమని, అలాంటి మహోన్నత వ్యక్తులు నందితరావు, రామ్మోహన్‌రావులకు ఆదివారం రాత్రి రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టిసిపిఐ ఫెడరేషన్ హౌజ్‌లో యుద్ధవీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీస్‌రావు నందితరావు, రామ్మోహన్‌రావులను ఘనంగా సత్కరించి 30వ యుద్ధవీర్ ఫౌండేషన్ మెమోరియల్ అవార్డు ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు.

తమ పూర్వీకులు ఇంటినే పాఠశాలగా మార్చి విద్యను అందిస్తే నందితరావు, రామ్మోహన్‌రావులు తమ సంపాదనలో 25శాతం విద్యకోసం ఖర్చు చేస్తూ ఆర్‌డిఎఫ్ ఫౌండేషన్ ద్వారా విద్యను పంచుతూ గ్రామీణప్రాంత ప్రజల సమానత్వం కోసం అనితరసాధ్య కృషిచేయడం అభినందనీయమని వారి సేవలను హరీష్‌రావు కొనియాడారు. ఇలాంటి అత్యుత్తమ సేవలందిస్తున్న సంస్థలకు, ప్రముఖులకు ఎల్లవేళలా తమవంతు సహాయ సహకారాలుంటాయని భరోసానిచ్చారు.

# రూ.76.66 కోట్ల సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: తెలంగాణలో పశువుల మేతకు సంబంధించి పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేయనున్నట్లు వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఇందుకుగాను 76.66 కోట్ల రూపాయల మేర సబ్సిడీ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ మేరకు సచివాలయంలోని మంత్రి కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో సేంద్రీయ సాగు, నేల ఆరోగ్యం కాపాడేందుకుగాను ప్రతీ ఏటా మాదిరిగానే వానాలకాలంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే చెక్ డ్యాంలు, చెరువుల, కుంటలు, కాలువల ద్వారా ఇప్పటికే లక్ష ఎకరాలకు పైగా సాగు నీరు అందించడం జరిగిందన్నారు. ఏటా రెండు, మూడు పంటలతో రైతులు, కూలీలకు చేతినిండా పని ఉంటోందని చెప్పారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 40

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30: రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 40 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,643పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3568 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,97,524మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,201 మంది కోలుకోగా (99.47శాతం) ఆదివారం 51 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 331కు చేరింది. ఆదివారం జిహెచ్‌ఎంసి పరిధిలో 24 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# కొత్త మండలాలకు ఐకెపి భవనాలు

### ఎఫ్-1, 29వ గదిలో ఆసీనులైన మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: కొత్త మండలాలకు ఐకెపి భవన నిర్మాణాల అనుమతి, కస్టమర్ హై సెంటర్‌లకు సంబంధించిన ఫైళ్ల పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతకం చేశారు. ఆదివారం డా. బి. ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నూతన భవనంలో సిఎం కెసిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఎఫ్-1, 29వ గదిలో తన చాంబర్‌లో కుటుంబసభ్యులతో పూజలు చేసిన అనంరతం తన సీటులో ఆసీనులు అయ్యారు. అనంతరం కొత్త మండలాలకు సంబంధించి ఐకెపి భవన నిర్మాణాల అనుమతుల ఇచ్చే ఫైలు, కస్టమర్ హైర్ సెంటర్ ఫైళ్లపై సంతకాలు చేశారు. ఒక్కో సెంటర్‌కు రూ.25లక్షలతో ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ దేశంలోనే గొప్ప కట్టడంగా సచివాలయం రూపుదిద్దు కుందన్నారు. భిన్న సంస్కృతుల సమ్మేళనంగా తెలంగాణ సచివాలయం ఉందన్నారు. రెండువేల మంది పనిచేసే విధంగా సచివాలయం ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇక అంగన్‌వాడీ కేంద్రాల్లో పాలు

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో పాలు సరఫరా కానుంది. ఈ మేరకు సచివాలయ కొత్త భవనం ప్రారంభోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఇప్పటికే బాలామృతం ఇస్తున్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ దానితో పాటు, 1 నుండి 3 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లల వరకూ 200 మిల్లీ లీటర్ల వరకూ పాలు ఇవ్వనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

# బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పలువురు నేతలు

### పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జుబ్లీహిల్స్ నివాసంలో పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని గండిపేట మండలానికి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# టిఎన్జీఓ నూతన అధ్యక్షునిగా రాజేందర్

### ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవో) నూతన అధ్యక్షునిగా ఎం రాజేందర్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ కొత్త కార్యవర్గం మూడేండ్ల పాటు కొనసాగుతుంది. ఈ మేరకు హైదరాబాద్ నాంపల్లిలోని టిఎన్జీవో భవన్‌లో కొత్త కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించగా, అన్ని పదవులు ఏకగ్రీవం అయ్యాయి. ఎన్నికల అధికారిగా జి వెంకటేశం, సహాయ ఎన్నికల అధికారిగా శశికాంత్ వ్యవహరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కేంద్ర సంఘం సభ్యులు మొత్తం 105 మంది ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. పస్తుతం ఈ సంఘానికి రాజేందర్ అధ్యక్షునిగా ఉండగా, రెండో సారి మరల ఎన్నుకున్నారు. ఇక సంఘం జనరల్ సెక్రటరీగా ఎం జగదీశ్వర్ పేరును ప్రతిపాదించగా, ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకూ జనరల్ సెక్రటరీగా ప్రతాప్ బాధ్యతలు నిర్వర్తించగా, ఈ సారి ఆపదవికి జగదీశ్వర్‌ను ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గంలో అసోసియేట్ అధ్యక్షులుగా కె వెంకటేశ్వర్లు, ఎం సత్యన్నారాయణగౌడ్, ట్రెజరర్‌గా ఆర్ శ్రీనివాసరావులతోపాటు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

### ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో

# అకస్మాత్తుగా కురుస్తున్న రాళ్లవర్షం

### విరిగిపడుతున్న చెట్లు, విద్యుత్ స్తంభాలు

### కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోతున్న వరి ధాన్యం

### ఆవేదన చెందుతున్న రైతులు



చిన్నకోడూరు-ఇల్లంతకుంట రోడ్డుపై విరిగిపడిన హరితహారం చెట్టు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లాలో గత నాలుగైదు రోజుల నుంచి ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో అకస్మాత్తుగా రాళ్ల వర్షం కురుస్తుండడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడడంతో పాటు వరి, మామిడి, కూరగాయల తోటలకు తీరని నష్టం వాటిల్లుతుంది. అదివారం ఒక్కసారి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో అకస్మాత్తుగా గాలిదూమరం, ఉరుములు, మెరుపులతో రాళ్ల వర్షం కురవడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పంటలకు తీరని నష్టం వాటిల్లింది. చిన్నకోడూరు టూ ఇల్లంతకుంట రోడ్డుపై హరిత హారంలో భాగంగా నాటిన చెట్లు గాలి దూమారానికి విరిగిపడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. చెట్లు కరెంటు తీగలపై విరిగిపడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. గంటల తరబడి విరిగిన చెట్లు రోడ్డుపై ఉండడంతో ప్రయాణీకులు పడరాని పాట్లు పడ్డారు. దీనికి తోడు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. అలాగే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఇది ఇలా ఉండగా అకాల రాళ్ల వర్షాలతో చేతికందిన వరి పంట, మామిడి, కూరగాయల తోటలు నేల రాలడంతో రైతులు ఆందోళన చెందు తున్నారు.

### తడుస్తున్న వరి ధాన్యం ఆవేదనలో రైతులు

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు అమ్మకానికి తీసుకవచ్చిన వరి ధాన్యం గత కొద్ది రోజుల నుంచి అకస్మాత్తుగా కురుస్తున్న అకాల వర్షాలతో తడిసిపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పిన్ కవర్లు లేక రైతులు వర్షం పడినప్పుడు ధాన్యాన్ని కాపాడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చిన వరి ధాన్యం తడిసిపోతుండడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చిన వరి ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# రైతులు, నిరుద్యోగుల సమస్యలపై ఉద్యమం తీవ్రతరం చేద్దాం

### తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: అకాల వర్షాలతో రైతులకు ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా తెలంగాణ జన సమితి పోరాటం చేయాలని, అదేవిధంగా టిఎస్‌పిఎస్‌పి కారణంగా విద్యార్థులు తీవ్ర నష్టపోయారని వారికి భరోసా ఇస్తూ ప్రభుత్వంపై పోరాటం చేయాలని తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు ఉద్యమ రాజకీయ కార్యాచరణపై వివరించారు. జూన్ మొదటి వారంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్లీనరీ సూర్యాపేటలో నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. రాష్ట్ర కమిటీ ప్లీనరీ నిర్వహణ, తీర్మానాలు రూపొందించేందుకు నాలుగు కమిటీలువేయడం జరిగింది. ప్లీనరీలో సంస్థాగత ఎన్నికల నిర్వహణకు ప్రధాన ఎన్నికల అధికారిగా ఎన్.సత్యనారాయణను నియమించారు. మే 5వ తేది నుంచి 28వ తేదిలోగా అన్ని జిల్లాల ప్లీనరీలు నిర్వహించాలి. పంట నష్టం వలన రైతులు తీవ్ర అప్పుల పాలువుతున్నారని, ప్రభుత్వం వెంటనే పంట పాడైన ప్రతి ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం చెల్లించకపోతే రైతులు వ్యవసాయం చేయలేరని, జిల్లా యూనిట్లు, నియోజకవర్గ యూనిట్లు, గ్రామాలు తిరిగి సమస్యను అర్థం చేసుకోవడమే కాదు, సమస్యలపై తహశీల్దార్/కలెక్టర్‌లకు వినతి పత్రం ఇవ్వాలన్నారు. ప్రతి జిల్లాలో/ నియోజకవర్గంలో కనీసం రెండు గ్రామాలలో నష్టపోయిన రైతుల నుంచి తహశీల్దార్లకు వినతిపత్రాలు అందివ్వడం. రీజినల్ రింగ్ రోడ్డుపై సమగ్ర అధ్యయనం చేయడం. రాష్ట్రస్థాయి భూ నిర్వాసితుల సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించాలన్నారు.

### సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిల నియామకంలో

# బిసిలకు సమాన వాటా కల్పించాలి

- న్యాయవాదులకు రూ.20 వేల స్టైపెండ్ ఇవ్వాలి
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య



కార్యక్రమంలో పాల్గొన్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, జస్టిస్ నంద తదితరులు

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త: సుప్రీంకోర్టు, హైకోర్టులో న్యాయమూర్తుల నియామకంలో బీసీలకు సమాన వాటా కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్రంలో అధికా రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకోవాలని, బీసీల రిజర్వేషన్‌ల ప్రకారం ప్రస్తుతం న్యాయమూర్తులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందర య్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రాష్ట్రస్థాయి బీసీ న్యాయవ్యాదుల సదస్సు బీసీ న్యాయ వాదుల సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన జరి గిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై ప్రసంగించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్‌ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం జాతీయకన్వీనర్ గుజ్జ కృష్ణ, సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల కృష్ణ, ఉపాధ్యక్షుడు జక్కుల వంశీ కృష్ణ, బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ చైర్మన్ విజయప్రశాంత్, సౌత్ ఇండియా అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు నాగేందర్, సామల రవీందర్, ప్రభుత్వ ప్లీడర్ భార్గవ్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ శైలజ, సీనియర్ న్యాయవాది సత్యనారాయణ, సాయికృష్ణ, జిల్లపల్లి అంజి, నరేశ్, భూపేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైందని, న్యాయం, ధర్మం కోసం పోరాటం చేస్తున్న న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. న్యాయవాదులకు ప్రతి నెల రూ.20వేల స్టైపెండ్ ఇవ్వాలని, ప్రభుత్వం ఒక్కో అడ్వకేట్‌కు 250 గజాల ఇళ్ళ స్థలాన్ని కేటాయించాలని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టేషన్ బెయిల్‌ను రద్దు చేసి జూడిషరీ బెయిల్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా న్యాయవాదుల రక్షణ తప్పనిసరి అయిందని వివిధ రకాల పరిస్థితుల్లో కోర్టులల్లో న్యాయ వాదులు వాదనాలు వినిపిస్తున్న సమయంలో వారిపై దాడులు ఇతరత్రా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, ఇందుకుగాను చట్టసభల్లో రక్షణ చట్టం ఒకటి తీసుకురావాల్సిన అత్య వసరమని అభిప్రాయపడ్డారు. నేడున్న పరిస్థితుల్లో రాజకీయాలలో విలువలు పడి పోతున్నా యని అన్నారు. గతంలో న్యాయవాదులు కూడా రాజకీయాల్లో రాణించే సంప్రదాయం కొనసాగేదని, ఒకటి నుంచి ఎనిమిదవ పార్లమెంట్ ఎన్నికల సందర్భగా దాదాపు 70శాతం వరకు న్యాయవాదులు చట్టసభల్లో ప్రాతినిధ్యం కలిగి ఉండేదని, నేడున్న పరిస్థితుల్లో లేదని, ఇదే సంప్రదయాన్ని కొనసాగిస్తూ ప్రస్తుతం న్యాయవాదులు ఆ దిశలో ముం దుకు సాగాలని అన్నారు. రాజకీయాలలో కూడా న్యాయవాదులు రాణించాలని అన్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 46 ప్రకారం వెనుకబడిన తరగతులకు ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 52శాతం బీసలకు వాటా ప్రకారం వారికి అన్నిరంగాల్లో అవకాశాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టికల్ 340 ప్రకారం ఒబిసిలకు సంక్షేమ విషయంలో పెద్దపీట వేయాలని, ఆర్టికల్ 366(24) ప్రకారం ఎస్సీలకు, ఆర్టికల్ 366(25) ప్రకారం ఎస్టీలకు విద్య, ఆరోగ్య విషయంలో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

# కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు తుది రాతపరీక్షకు 98.01 శాతం హాజరు

### నిర్ణీత గడువులోగా కీ విడుదల చేస్తాం: నియామక మండలి

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: రాష్ట్ర పోలీసు శాఖలో సివిల్ సహా ఇతర విభాగాల్లో కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి ఆదివారం జరిగిన తుది రాత పరీ క్షలకు 98.01 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఉదయం జరిగిన సివిల్, సాయుధ బలగం తదితర విభాగాల పోస్టుల భర్తీకి లక్షా తొమ్మిది వేల 663 మందికి గానూ లక్షా ఎనిమది వేల 55 మంది హాజరయ్యారు. ఈ పోస్టులకు 98.53 శాతం హాజరు నమోదయ్యింది. కాగా మధ్యాహ్నం జరిగిన ఐటి, కమ్యూనికేషన్స్ విభాగం పోస్టుల భర్తీకి 6,801 పోస్టులకుగానూ 6,088 మంది హాజరయ్యారు. ఈ పోస్టులకు 89.52 శాతం హాజరు నమోదయ్యింది. మొత్తం మీద కానిస్టేబుల్ తత్సమా న పోస్టుల భర్తీకి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పరీక్షలు నిర్వహించగా ఇందుకోసం జిల్లా పోలీసు విభాగాలు భారీగా ఏర్పాట్లు చేశాయి. మొత్తం లక్షా 16 వేల 464 మందికిగానూ లక్షా 14 వేల 143 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని పోలీసు నియామక మండలి ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపింది. కాగా ఈ పరీక్షలకు సంబంధించిన కీ నిర్ణీత గడువులోగానే విడుదల చేస్తామని నియామక మండలి తెలిపింది.

# నష్టాల్లో టిఎస్ మార్క్‌ఫెడ్

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: తెలంగాణలో వివిధ వ్యవసాయ ఉత్పత్తులను సేకరించే రాష్ట్ర మార్క్‌ఫెడ్ నష్టాల్లో కూరుకుపోయింది. ప్రతీ ఏటా మార్క్‌ఫెడ్ మొక్కజొన్న, కంది, పెసర, మినుము, శనగలు, పొద్దు తిరుగుడు, జొన్నలు తదితర వాటిని మద్దతు ధరకు కొనుగోలు చేస్తోంది. అయితే ఈ పంట ఉత్పత్తుల సేకరణలో వస్తున్న నష్టాలను ప్రభుత్వం సర్దుబాటు చేయకపోవడంతో తొమ్మిదేళ్లలో ఈ భారీ మొత్తానికి చేరకున్నట్లు మార్క్‌ఫెడ్ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇప్పటి వరకూ ఆయా పంటల సేకరణకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్‌కు 2,100 కోట్ల నష్టం వాటిల్లింది. ఇక రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి మొక్కజొన్నలను కొను గోలు చేసిన మార్క్‌ఫెడ్ రెండేళ్ల నుండి దాన్ని నిలిపివేసింది. అలాగే 2022-23 వానాకాలంలో కంది, జొన్నలు, పెసర, మినుము,శనగలు తదితర పంట ఉత్పత్తులను సేకరణ చేయలేదు. ప్రస్తుత యాసంగిలో కేంద్రం అనుమ తించిన మేరకు 45 వేల టన్నుల శనగల సేకరణ చేయాలనే లక్ష్యంతో ఉంది.



సంగీత విద్వాంసులు డివి.మోహనకృష్ణను సత్కరిస్తున్న ఈటల రాజేందర్, దీపికారెడ్డి, చిత్రంలో చెన్నారావు తదితరులు

# ప్రస్తుత పరిస్థితితో ప్రశాంతతను కోల్పోతున్న మనిషి

### హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త: నేడున్న పరిస్థితితో మనిషి ప్రశాంతతను కోల్పోతున్నాడని, ఇటువంటి పరిస్థితిలో సంగీతం మంచి సాధనంగా ఉపకరపిస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం రాత్రి జాతీయ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు, కళారత్న డివి.మోహనకృష్ణ శిష్యబృందం చే ఘనరాగ పంచరత్నాలు',' సంగీతకచేరి' కార్యక్రమం సంఘం జాతీయ అధ్యక్షుడు ఎల్‌వి.చెన్నారావు ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి జయంతి మహోత్సవం సందర్భంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఈటెల రాజేందర్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ ఇతర వాటితో నేడు ప్రాచీన కళలు, సంప్రదాయాలు, శాస్త్రీయ సంగీతాలు కనుమరుగవుతున్న తరుణంగా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. ప్రస్తుతం మానవ సంబంధాలు కూడా లేని పరిస్థితిలో ఉన్నామని, మంచి సంగీతం మానసిక ప్రశాంతతను అందిస్తుందని అన్నారు. మళ్లీ ప్రాచీన కళలు, సంప్రదాయాలు సజీవం కావాలంటే ఇటువంటి కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ సంగీత నాటక అకాడమి చైర్మన్ దీపికారెడ్డి మాట్లాడుతూ నాటక అకాడమి ద్వారా ప్రాచీన కళలను, సంప్రదాయాలను పరిరక్షించడానికి తమవంతు కృషి చేస్తున్నామని అన్నారు. తాను అకాడమిచైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన అనంతరం సుస్వర రాగోత్సవ్, హైదరాబాద్ సిస్టర్స్, హైదరాబబాద్ బ్రదర్స్‌తో కలిసి సంగీత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. డివి.మోహన్‌కృష్ణ గొప్ప సంగీత విద్వాంసుల ద్వారా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గొప్ప విశేషమని అన్నారు.

# పేలుళ్ల కోసం మావోయిస్టుల వినూత్న ఎత్తుగడలు

## పోలీసుల కన్ను గప్పేందుకు ఫాక్స్‌హోల్ టెక్నాలజీ వాడకం

## దంతేవాడలో 13 మంది పోలీసులను ఇదే పద్ధతిన బలిగొన్నారు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** నిషిద్ధ మావోయిస్టులు తమ టార్గెట్‌లో వున్న వారిపై మందు పాతరలతో పాటు ఐఈడీ బాంబులతో దాడులు చేసే క్రమంలో పోలీసులు గుర్తించకుండా వుండేందుకు చాలా కాలంగా ఫాక్స్ హోల్ అనే టెక్నాలజిని వాడుతున్నా దీనికి ఇప్పటి వరకు భద్రతా బలగాలు విరుగుడు కనిపెట్టలేక పోవ డం పెద్ద వెలితిగా మారింది. ఛత్తీస్‌ఘడ్‌లోని దంతేవాడ జిల్లా అటవీ ప్రాంతంలో రహదారిపై ఏప్రిల్ 26వ తేదీన ఫాక్స్ హోల్ అనే టెక్నాలజిని వాడి మందు ఐఈడీ బాంబును పేల్చి 13 మంది పోలీసులను చంపిన ఘటన 2000 మార్చి ఏడవ తేదీ రాత్రి శివార్లలోని ఘట్‌కేసర్‌లో అప్పుడప్పుడే పూర్తవుతున్న ప్లై ఓవర్ బ్రిడ్జిపై ఇదే టెక్నాలజిని వాడి మందు పాతరను పేల్చిన నక్సలైట్లు నాటి మంత్రి మాధవ రెడ్డి సహా పలువురు పోలీసులను హత్య చేసిన ఉదంతాన్ని తలపించే విధంగా వుండడం గమనార్హం. దంతేవాడ ఘటనపై విచారణ చేబట్టిన భద్రతా బలగాలకు నక్సలైట్లు ఫాక్స్ హోల్ టెక్నాలజిని వాడి పోలీసులపై దాడికి పాల్పడినట్లు తేలింది. ఈ తరహా టెక్నాలజిని నక్సలైట్లు ఇటీవల కాలంలో వాడడం ఇదే తొలిసారిగా భద్రతా బలగాలు చెబుతున్నాయి. నక్సలైట్లు తమ టార్గెట్‌లో వున్న పోలీసులతో పాటు రాజకీయ నాయకులను మట్టుబెట్టేందుకు అనేక పద్ధతులను అనుసరించడం తెలిసిందే. ఇందులో మందు పాతరల వాడకం కూడా ఒకటిగా చెప్పాలి. సాధారణంగా మందు పాతరలతో పాటు ఇటీవల కాలంలో ఎక్కువగా వాడుతున్న ఐఈడీ బాంబుల వినియోగం అటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతాలలో రహదారులపై గల కల్వర్టులు లేదా చిన్నపాటి వంతెనల వద్ద ఎక్కువగా వుంటుందనేది తెలిసిందే. ఇదే సమయంలో కొన్నిసార్లు రహదారులు లేదా ప్లై ఓవర్లు నిర్మాణాదశలో వున్న సమయంలో నక్సలైట్లు రాత్రివేళలో కార్మికుల మాదిరిగా రంగంలో దిగి వాటికింద ఎవరికి అనుమానం రాకుండా మందు పా తరలు లేదా ఐఈడీ బాంబులను అమర్చి వీలును బట్టి పేలుస్తుంటారు. 2000 మార్చి ఏడవ తేదీ రాత్రి శివార్లలోని ఘట్‌కేసర్‌లో అప్పుడప్పుడే పూర్తవుతున్న ప్లై ఓవర్ బ్రిడ్జిపై ఇదే టెక్నాలజిని వాడిన నక్సలైట్లు మందు పాతరలు పేల్చడం ద్వారా నాటి మంత్రి మాధవ రెడ్డి సహా పలువురు పోలీసులను హత్య చేసిన వైనం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ సమయంలో ఘట్‌కేసర్ వద్ద ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అప్పుడప్పుడే పూర్తవుతుండడం, అంతకు ముందు ఇది నిర్మాణ దశలో వుండగానే నక్సలైట్లు ప్లై ఓవర్ మధ్యన, పై భాగంలో మందు పాతరలు అమర్చి కెమెరా ఫోటో ఫ్లాష్‌తో వాటిని పేల్చి మాధవ రెడ్డి సహా పోలీసులను దారుణంగా చం పారు. ఆ సమయంలో రాష్ట్రంలో ఉమ్మడి ఎపిలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతుండడం, మాధవ రెడ్డి హైదరాబాద్ నుంచి తన సొంత జిల్లా అయిన నల్లగొండకు ని త్యం ఇదే మార్గం గుండా రాకపోకలు సాగిస్తున్న విషయాన్ని గుర్తించిన నక్సలైట్లు ఆయనపై దాడిచేసేందుకు ఘట్‌కేసర్ వద్ద అంతకు ముందు నిర్మాణంలో వున్న ప్లై ఓ వర్ బ్రిడ్జిని ఎంచుకున్నారు. అప్పట్లో ఈ ఘటన రాజకీయ నాయకకులతో పాటు పోలీసులకు షాక్‌కు గురిచేసింది. మాధవ రెడ్డి నక్సలైట్ల హిట్ లిస్టులో వున్న క్రమంలో ఆయనకు భద్రత కల్పించినా పోలీసులు ఆయనను కాపాడలేక పోయారు. మాధవ రెడ్డి రాకపోకలు సాగించే మార్గంలో పోలీసులు నిత్యం తనిఖీలు చేసేవారు. పోలీసుల తనిఖీలకు చిక్కకుండా వుండేందుకు నక్సలైట్లు ఫాక్స్ హోల్ టెక్నాలజిని వాడడం గమనార్హం. ఇక తాజా విషయానికి వస్తే దంతేవాడ జిల్లాలో ఏప్రిల్ 26వ తేదీన అట వీ ప్రాంతంలో నక్సలైట్లు సరిగ్గా ఇదే ఫాక్స్ హోల్ టెక్నాలజిని వాడి ఐఈడీ బాంబును పేల్చి 13 మంది పోలీసులను అన్యాయంగా చంపేశారు. ఘట్‌కేసర్‌లో 2000 మార్చిలో ప్లై ఓవర్ బ్రిడ్జిపై వాడినట్లుగానే దంతేవాద వద్ద రహదారి నిర్మాణంలో వుండగానే నక్సలైట్లు పేలుడుకు పాల్పడ్డారు. ఫాక్స్ హోల్ టెక్నాలజీ అంటే చిన్నపాటి సొరంగం తవ్వడం లాంటిదన్న మాట. దీనిని పోలీసు బలగాలు గుర్తించడం అంత సులభం కాదు. రహదారి కింద మందు పాతరను అమర్చడం కోసం ముందుగానే సొరంగం తవ్వి, పని పూర్తయ్యాక దీనిని మూసివేస్తారు. ఈ తరహా టెక్నాలజిని ఎక్కువగా నిర్మాణంలో వున్న రహదారులు, వంతెనలు, కల్వర్టుల వద్ద నక్సలైట్లు ఎకు వగా వాడుతుంటారు. పోలీసులు రహదారులపై తనిఖీ చేసే క్రమంలో ఈ టెక్నాలజి ద్వారా అమర్చే మందు పాతరలను గుర్తించడం అంత సులభం కాదని నిపుణులు చెబుతున్నారు. ఘట్‌కేసర్ వద్ద 2000 మార్చిలో మాధవరెడ్డి సహా పోలీసులను హతమార్చే క్రమంలో నక్సలైట్లు ఇదే టెక్నాలజిని వాడడం విశేషం. అప్పట్లో పోలీసు లు నిత్యం ఘట్‌కేసర్ ప్లై ఓవర్ సహా కింది మార్గాన్ని తనిఖీలు చేబట్టినా ప్లై ఓవర్‌పై అమర్చిన మందు పాతరలను గుర్తించలేక పోయారంటే మావోయిస్టులు ఎంత పగడ్బందీగా వ్యవహరించారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు దంతేవాదలో సరిగ్గా ఇదే పద్దతిని నక్సలైట్లు ఎంచుకుని ఐఈడీ బాంబును పేల్చి పోలీసులను చంపారు.

### సూత్రధారి జగదీష్ సోధిగా నిర్ధారణ

కాగా దందేవాడలో నక్సలైట్లపై ఫాక్స్ హోల్ టెక్నాలజితో ఐఈడీ బాంబు పేల్చి పోలీసుల ను హతమార్చిన ఘటనలో మావోయిస్టు కీలకనేత జగదీష్ సోధి కీలకంగా వ్యవహరించినట్లు భద్రతా బలగాలు అంచనాకు వచ్చాయి. రెండు నెలల ముందుగానే ఈ రహ దారి నిర్మాణంలో వుండగానే ఈ బాంబును అమర్చినట్లుగా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఇతనిపై ఐదు లక్షల రూపాయల రివార్డు వుండడం గమనార్హం. పేలుడు జరిగిన రెండు రోజుల తరువాత వీడియో కూడా వెలుగు చూడడంతో దీ నిపై పోలీసులు ఒక అంచనాకు వచ్చి విచారణ చేయగా ఫాక్స్ హోల్ టెక్నాలజి విషయం వెలుగు చూసింది.




సాలార్‌జంగ్ మ్యూజియంలో జరిగిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు, మ్యూజియం డైరెక్టర్ ఎ.నాగేందర్‌రెడ్డి, మాజీ బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్‌అలీ బాక్రీ తదితరులు

## బిజెపి హయాంలోనే అన్ని రంగాల్లోనూ దేశాభివృద్ధి

### మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు

**హైదరాబాద్ (చార్మినార్), ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హయాంలోనే దేశం అన్ని రంగాలలోనూ ఎంతగానో అభివృద్ధి సాధించిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కం రావు అన్నారు. చార్మినార్ నియోజకవర్గానికి చెందిన మాజీ బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్‌అలీ బాక్రీ ఆధ్వర్యంలో ఆదివారం సాలార్ జంగ్ మ్యూజియంలోని ఆడిటోరియంలో జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 100 ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పలురకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నదని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావుకు ప్రధానమంత్రి 100 ఎపిసోడ్ మన్‌కీ బాత్ అవార్డును సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ ఎ.నాగేందర్‌రెడ్డి, మాజీ బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్‌అలీ బాక్రీలు కలిసి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇ.సుధారాణి, డాక్టర్ నైనాజైశ్వాల్, డాక్టర్ అంజుమున్నీషా, హోప్‌టీమ్, జైన్‌రతన్ సురేందర్‌మాల్ లునియా, ముంతాజ్ తానీష్, మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షురాలు అల్కా మనోజ్, మీర్ ఖాజం అలీబాక్రీ, గుర్మీత్ తర్వార్‌సింగ్‌తోపాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పలువురికి అవార్డులను ప్రదానం చేశారు.

## పాలమూరు ఎత్తిపోతలపై నేడు సచివాలయంలో సిఎం సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** పాలమూరు ఎత్తిపోతల పథకంపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమీక్ష నిర్వహించనున్నారు. కొత్త సచివాలయంలో మధ్యాహ్నం సమగ్ర సమీక్ష చేపట్టనున్నారు. కరివేన, ఉద్దండాపూర్ నుంచి వెళ్లే కాల్వలపై అధికారులతో చర్చించనున్నారు. నారాయణపూర్, కొడంగల్, వికారాబాద్ కాలువలపై నిర్మాణంపై ఆరా తీయనున్నరు. సమీక్షలో మంత్రులు,ఎమ్మెల్యేలతో పాటు ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

## కొత్త సచివాలయంతో ఏమిటి ప్రయోజనం?

### రాబడి వచ్చే శాఖలపైనే ప్రభుత్వ దృష్టి: సిఎల్పీ నేత భట్టివిక్రమార్క

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారం జనగామ జిల్లా కేంద్రం నుంచి ప్రారంభమై పెంబర్తి శివారులోని కాకతీయ కళాతోరణం జిల్లా సరిహద్దు వరకు చేరుకుంది.



దారి పొడవునా ప్రజలు పాదయాత్రకు బ్రహ్మరథం పట్టగా సీఎల్పీ నేత భట్టివిక్రమార్క మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్యతో కలిసి నేరుగా ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పెంబర్తి గ్రామ శివారులో తాటిముంజలు విక్రయించే బాలునాయక్ తన అభిమానాన్ని చాటుకున్నారు. పెంబర్తి గ్రామంలోని శంకర్ హోటల్ చేరుకున్న పాదయాత్రకు శంకర్ కనకలక్ష్మీ దంపతులు తమహోటళ్ వద్దకు తీసుకవెళ్లి చాయ్ తాగించి వారి అభిమానాన్ని చాటారు. అనంతరం పెంబర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్‌పార్టీ పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, పారదర్శక పరిపాలన లేదని, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖలు మినహా మిగతా శాఖలను గాలికి వదిలేశారని ఆరోపించారు. టీఆర్ఎస్ పాలనలో పోలీసులు వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి ఆర్భాటాలెందుకు?

### సచివాలయ నిర్మాణంలోనూ కమీషన్‌లే

### వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**కామేపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రూ.16వందల కోట్లు ఖర్చు చేసి సచివాలయంను నిర్మించారని 9ఏండ్లలో 9సార్లు కూడా సచివాలయంకి కెసిఆర్ పోలేదని, ఇంత హంగు ఆర్భాటాలు ఎందుకని ప్రశ్నించారు. ఆదివారం కామేపల్లి మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో పర్యటించిన ఆమె ఇళ్లు లేని నిరుపేదలతో మాట్లాడారు. మీడియాతో మాట్లాడుతూ.. రూ.లక్ష 20 కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి రూ.70వేల కోట్లు తిన్నారని ఇప్పుడు సచివాలయం కట్టి అందులో కూడా కమీషన్లు తిన్నారని ధ్వజమెత్తారు.సంక్షేమ పథకాలు అమలుచేస్తే కేసీఆర్‌కి కమిషన్లు రావు,అందుకే మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాల పరిశీలనకు ఆదివారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో షర్మిల పర్యటించారు. వడగండ్ల వానకు పూర్తిగా దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించే క్రమంలో పంట పొలా ల్లోకి వెళ్లాక అక్కడే విలేకర్లతో మాట్లాడుతున్నప్పుడు అస్వస్థతకు గురయ్యారు.

## మధ్యాహ్నం గం.1.29లకు అమృతకాలంలో సిఎం కెసిఆర్ తన సీట్లో ఆసీనులైన వేళ..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** సచివాలయ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన నిర్వర్తించిన సమయ వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం గం.1.10 గంటలకు సిఎం కెసిఆర్ నూతన సచివాలయం ప్రధాన కార్యాలయ ప్రాంగణంలోకి మధ్యాహ్నం గం.1.16లకు చేరుకున్నారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలకు గం.1.20లకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వచనం తీసుకుని సచివాలయ ప్రధాన ద్వారం వద్దకు చేరుకున్నారు.

గం.1.25 నిమిషాలకు నూతన సచివాలయ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని సిఎం కెసిఆర్ ఆవిష్కరించారు. అనంతరం నూతన సచివాలయ ప్రధాన ద్వారాన్ని మంత్రులు,అధికారుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తర్వాత నూతన సచివాలయంలో అడుగుపెట్టిన సిఎం కెసిఆర్ లిఫ్ట్ ద్వారా ఆరవ అంతస్తులో ఉన్న సిఎం ఛాంబర్‌కు చేరుకుని,వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరిగ్గా గం.1.29లకు అమృతకాలంలో సిఎం కెసిఆర్ తన చాంబర్‌లోని ఉచితాసనంలో ఆసీనులయ్యారు. అనంతరం ముఖ్యమైన ఆరు ఫైళ్లపైన సంతకం చేశారు.

### సిఎం కెసిఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ

నూతన సచివాలయంలో ఆసీనులైన సిఎం కెసిఆర్‌కు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు,సిఎస్,డిజిపి,సిఎంఒ కార్యాలయ అధికారులు,ప్రిన్సిపల్ సెక్రటరీలు,ఇతర జెడ్పీ చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు,మేయర్లు,మున్సిపల్ చైర్మన్లు వరుసగా సిఎం కెసిఆర్‌కు పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సెక్రటేరియట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి సిఎం కెసిఆర్ ప్రసంగించారు. ముందుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రసంగించారు. అనంతరం సిఎం కెసిఆర్ తన సందేశాన్ని వినిపించారు. మధ్యాహ్నం 2.42 గంటలకు ప్రసంగాన్ని ప్రారంభించిన సిఎం కెసిఆర్ దాదాపు 25 నిమిషాలపాటు ప్రసంగం కొనసాగించారు. మధ్యాహ్నం 3.06 నిమిషాలకు సభ ముగిసింది. అనంతరం నేరుగా అక్కడే ఏర్పాటు చేసిన భోజనశాలకు చేరుకుని మంత్రులు తదితర ప్రజాప్రతినిదులతో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం సాయంత్రం 3.46 గంటలకు తిరిగి ప్రగతి భవన్‌కు చేరుకున్నారు.

## సచివాలయంలో దళితబంధు సహా 6 ఫైళ్లపై తొలి సంతకం చేసిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** తెలంగాణ నూతన సచివాలయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదివారం మధ్యాహ్నం ప్రారంభించారు. కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా ఆరు ఫైళ్లపై సిఎం సంతకాలు చేశారు. మొదట దళితబంధు పథకం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫైల్‌పై సిఎం కెసిఆర్ తొలి సంతకం చేశారు. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కింద హుజురాబాద్ నియోజకవర్గంలో పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హుజురాబాద్ మినహా 118 నియోజకవర్గాల్లో అమలు చేయనున్నారు. నియోజకవర్గానికి 1100 లబ్ధిదారుల చొప్పున పథకాన్ని అమలు చేయనుండగా ఈ ఫైలుపై సిఎం సంతకం చేశారు. పోడు భూముల పట్టాల పంపిణీకి సంబంధించిన ఫైలుపై సిఎం రెండో సంతకం చేశారు. మే నెల నుంచి జిల్లాలవారీగా పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నారు. 1.35 లక్షల మంది లబ్ధిదారులకు దాదాపు 3.9 లక్షల ఎకరాలకు సంబంధించి పోడు పట్టాలు అందజేయనున్నారు. ఈ క్రమంలో సంబంధిత ఫైలు మీద సిఎం సంతకం చేశారు. సిఎంఆర్ఎఫ్ నిధులు లబ్ధిదారులకు సంబంధించిన ఫైలుపై మూడో సంతకం చేశారు. గర్భిణులకు పౌష్టికాహారం కోసం అందించే కెసిఆర్ న్యూట్రీషన్ కిట్‌కు సంబంధించిన ఫైలు మీద సిఎం సంతకం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ ప్రభుత్వం పంపిణీ చేయనున్నది. 6.84లక్షల మంది గర్భిణులు లబ్ధి చేకూరనున్నది. ఇందుకు ప్రభుత్వం రూ.277 కోట్లు వెచ్చించనున్నది. రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన ఫైలుపై సిఎం సంతకం చేశారు. 40 విభాగాల్లో 5544 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు లబ్ధి జరుగనున్నది. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించిన ఫైలు మీద సిఎం సంతకం చేశారు.

## సిఎస్‌ను అభినందించిన సిఎం కెసిఆర్

### ఆరో అంతస్తులో ఆసీనులైన సిఎస్

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** డా.బి. ఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలోని ఆరవ అంతస్తులోని తన చాంబర్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తన సీట్లో ఆసీనులు అయ్యారు. ఆదివారం సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా తన సీట్లో ఆసీనులయ్యారు. ఈ శుభ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సిఎస్ చాంబర్‌కు వచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పాఠశాలల్లో బాలికల భద్రతకై సైఫీటీ క్లబ్‌లను ఏర్పాటు చేసే ఫైల్‌పై సంతకం చేశారు. దీనికి ముందు తన చాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన చాంబర్‌లో ఉన్న సిఎస్‌ను సిఎం ముఖ్యకార్యదర్శి నర్సింగరావుతో పాటు పలువురు అధికారులు అభినందించారు.

## సచివాలయం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్, నిబంధనలు పాటించలేదు: రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:**తెలంగాణ నూతన సచివాలయం ప్రారంభోత్సవంపై పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ట్విట్టర్‌లో స్పందించారు. 'నూతన సచివాలయం ప్రారంభోత్సవం అధికారిక కార్యక్రమం. కానీ... ఎక్కడ కూడా తెలంగాణ సిఎంఒ ప్రోటోకాల్, నిబంధనలను పాటించలేదు' అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే తెలంగాణ సచివాలయం,అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణంలో జరిగిన అవినీతి నిగ్గుదేల్చి దోషులను కఠినంగా శిక్షిస్తామని రేవంత్‌రెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## గ్రేటర్ పరిధిలోని నాలుగు జిల్లాల్లో 100 ఆలయాలకు ధూపదీప నైవేద్యం పథకం వర్తింపు

### ఫైల్‌పై సంతకం చేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాలుగు జిల్లాల్లోని 100 ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం వర్తింపజేస్తూ దేశాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సంతకం చేశారు. ఆదివారం డా.బి. ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నాల్గవ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రి తన సీట్లో ఆసీనులు అయ్యారు. ఈ సందర్భంగా రెండు ఫైళ్లపై సంతకం చేశారు. మొదటి గ్రేటర్ పరిధిలోని 100 దేవాలయాల్లోని నాలుగు జిల్లాల్లోని 100 ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం వర్తింపు చేస్తూ ఫైల్‌పై సంతకం చేస్తే మరొకటి భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధాన దేవాలయాల్లోని మిల్లెట్ ప్రసాదాన్ని అందుబాటులో తెచ్చే ఫైల్‌పై సంతకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై, రాజధాని నడిబొడ్డున మరో అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించుకుంటున్న మధుర ఘట్టంలో తాను భాగస్వామ్యం కావడం గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకను, పరిపాలనా సౌధాన్ని ఠీవీగా, రాజసం ఉట్టిపడేలా నిర్మించారని అభివర్ణించారు. ఈ నిర్మాణంలో భాగసావములు అయిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అంతకుముందు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రికి వేద మంత్రోత్సవాల మద్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

## ధాన్యం కొనుగోళ్లలో... సర్కార్‌పై రూ.3 వేల కోట్ల భారం

### క్వింటాకు రూ.500 అదనపు వ్యయం

### వరి దిగుబడి 1.40 కోట్ల టన్నుల అంచనా

### 80 లక్షల క్వింటాళ్లను సేకరించనున్న కేంద్రం

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** యాసంగి ధాన్యం కొనుగోళ్లు తెలంగాణ సర్కార్‌కు తలకు మించిన భారంగా పరిణమిస్తోంది. యాసంగి సీజనులో ఉత్పత్తి అయ్యే ధాన్యంలో నూకల శాతం ఎక్కువ కావడంతో అది ప్రభుత్వానికి పెద్ద సమస్యగా తయారవుతోంది. ఈ నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు 3 వేల కోట్ల రూపాయల మేర అదనపు భారం పడనుందని అంచనా. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి దాదాపు 25 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని అంచనా. ఈ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.40 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని లెక్కకట్టారు. ఇందులో కేంద్రం 80 లక్షల టన్నులను సేకరించనుంది. మిగిలిన 60 లక్షల టన్నులను రాష్ట్రం భరించాల్సి ఉంటుంది. యాసంగిలో గ్రేడ్ ఎ ధాన్యానికి క్వింటాలుకు 2,060 రూపాయలు, సాధారణ ధాన్యానికి 2,040 రూపాయల చొప్పున మద్దతు ధరలకు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ధాన్యంలో ఇప్పటికే మిల్లర్లు దాదాపు 6 లక్షల టన్నులకు పైగా ధాన్యాన్ని సేకరించడం జరిగినట్లు అంచనా. మరో 7 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులు, ఇంకో 10 లక్షల టన్నుల ధాన్యం రాష్ట్ర అవసరాలకు సరిపోతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపధ్యంలో మిగిలిన ధాన్యం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కాగా 2021-22 యాసంగి సీజను నుండి బాయిల్డ్ బియ్యం సేకరణను కేంద్రం నిలిపివేసింది. కేవలం ముడి బియ్యాన్ని మాత్రమే సేకరిస్తోంది. ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి వాటిని మిల్లులకు మిల్లింగ్ నిమిత్తం పంపుతుంది. మిల్లింగ్ తర్వాత బియ్యం స్టాక్‌ను ఎఫ్‌సిఐకు అప్పగిస్తుంది. ఇందుకుగాను ఎఫ్‌సిఐ రాష్ట్ర ప్రభుత్వానికి కనీస మద్దతు ధరల ప్రకారం అందుకయ్యే మొత్తాన్ని రీయింబర్స్ చేస్తుంది.

ఇందుకుగాను ముడి బియ్యం ఉత్పత్తి అయినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ క్వింటాల్ వరిపై 60 కిలోల వరకూ మాత్రమే రీయింబర్స్‌మెంట్ పొందుతుంది. కేంద్రానికి రా రైస్ సరఫరా చేసిన తర్వాత ధాన్య సేకరణ, మిల్లింగ్, వ్యాట్, మార్కెట్ ఫీజులు, నిర్వహణ ఖర్చులు, గన్నీ బ్యాగ్స్, హమాలీల చార్జీలు, మండి లేబర్ చార్జీలు, ఆర్‌డీ సెస్, బియ్యం సబ్సిడీ తదితర వాటికయ్యే మొత్తాన్ని కేంద్రం రాష్ట్రానికి చెల్లిస్తుంది. యాసంగి సీజన్‌లో ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే నూకలు ఎక్కువగా వస్తాయి. సాధారణంగా క్వింటాలు ధాన్యం మిల్లింగ్ చేస్తే 50 కిలోల బియ్యం, 17 కిలోల నూకలు వస్తాయి. అదే యాసంగి పంట అయితే క్వింటాల్ ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే 34 కిలోల నూకలు వస్తాయి. దీంతో 34 నుండి 36 కిలోల వరకూ మాత్రమే బియ్యం వస్తాయి. బియ్యాన్ని ఎఫ్‌సిఐకు లెవీగా ఇవ్వనుండగా, నూకలను ఏం చేయాలనే దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. దీంతో ప్రతీ క్వింటాలుకు రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు 400 నుండి 500 రూపాయల వరకూ భారం పడే వీలుందని అధికారులు లెక్కకడుతున్నాయి. ఈ విధంగా యాసంగి ధాన్యం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు 3 వేల కోట్ల రూపాయల మేర అదనపు భారం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# పచ్చడి మెతుకులే భారం

### చుక్కలు చూపిస్తున్న సరుకులు

### భయపెడుతున్న మామిడి కాయలు

### సామాన్యులకు దూరంగా ఆవకాయ

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** సాంబారు..పప్పన్నమే కాదు, పచ్చడి మెతుకులు సైతం సామాన్యులకు భారంగా తయారైంది. పేదల నుండి ధనవంతుల వరకూ నోరూరించే మామిడి కాయ పచ్చడి 'ఆవకాయ్ణ లేని ఇల్లు సాధారణంగా ఎక్కడా కనిపించదు. పేదలకు అయితే పచ్చడి మెతుకులే పరమాన్నంగా ఉంటుంది. ఈ నేపధ్యంలో వేసవి కాలం సీజన్ వచ్చిందంటే చాలు మామిడి కాయలతో ఆవకాయ, ఊరగాయ పచ్చళ్ల పైనే అందరి దృష్టి ఉంటుంది. వేసవి సీజనులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా వివిధ రాష్ట్రాల్లో మామిడి కాయ పచ్చడి అంటే ఇష్టపడి మరీ తింటారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తప్పకుండా సీజన్ వారీగా మామిడి కాయ పచ్చళ్లు పడతారు. అయితే ఇప్పుడు మామిడి కాయ పచ్చళ్లు పెట్టాలంటే తలకు మించిన భారంగా మారింది. అన్ని ధరలు పెరిగి పచ్చళ్లు పెట్టాలంటే రెట్టింపు ఖర్చు కావడంతో వామ్మో ఆవకాయ అంటున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోన నలుగురు సభ్యులుండే ఒక కుటుంబం ఏడాది వినియోగానికి సగటున 10 కిలోల వరకూ మామిడికాయ పచ్చళ్లు తయారు చేసుకుని నిల్వ పెట్టుకోవడం జరుగుతుంది. కుల, మతాలకు అతీతంగా, ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా అందరూ మామిడి కాయల పచ్చడిని పెట్టాల్సిందే. అయితే ఈ పచ్చళ్ల తయారీకి ప్రధానమైన మామిడి కాయలతో పాటు, నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం సామాన్యులను భయపెడుతున్నాయి. తయారీకి అవసరమైన సరుకుల ధరలన్నీ మండిపోతున్నాయి. పచ్చడి పెట్టాలంటే వేల రూపాయలు చేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 100 మామిడి కాయలతో పచ్చడి పెట్టాలంటే ప్రస్తుత ధరల ప్రకారం చేతిలో 13 వేల రూపాయలు ఉండాల్సిందే. ఇదే 50 కాయలతో అయితే దాదాపు 6 వేల రూపాయలు తప్పనిసరిగా కావాల్సిందేనని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. దీనికి కారణం అకాల వర్షాలు, వడగళ్ల వానలు, ఈదురు గాలులకు మామిడి కాయలు రాలిపోవడం, చెట్లు విరిగిపోవడం తదితర కారణాలతో పచ్చడి మామిడి కాయల దిగుబడి తగ్గిపోయింది. దీనికితోడు, పచ్చడి తయారీకి అవసరమైన నూనె, కారం తదితర వస్తువుల ధరలు కొండెక్కడమే అని అంటున్నారు. చిల్లరగా నాణ్యమైన పెద్ద సైజు పచ్చడి మామిడికాయలు కిలో ధర హైదరాబాద్ మార్కెట్‌లో 150 నుండి 200 రూపాయలకు పైగా పలుకుతోంది. గత ఏడాది కంటే ఇది రెట్టింపు కావడం విశేషం.?ఇక పచ్చళ్ల తయారీకి సాధారణంగా నువ్వుల నూనె వినియోగిస్తారు. మరి కొందరు అయితే వేరుశెనగ నూనెను కూడా ఉపయోగిస్తున్నారు. ఈ నేపధ్యంలో మామిడి కాయ పచ్చడికి సంబంధించి ప్రత్యేకమైన వేరుశెనగ నూనె లీటరు ధర 300 రూపాయల వరకూ పలుకుతోంది. నువ్వుల నూనె ధర గత ఏడాదితో పోలిస్తే 600 రూపాయలకు పైగా చేరుకుంది. అలాగే నువ్వుల నూనెతోపాటు, ఆవపిండి, మెంతుల పొడి, కారం, ఉప్పు వంటి సరుకుల ధరలు అందుబాటులో లేకుండా పోయాయి. వీటిలో కారం మిరపకాయల రేట్లు చుక్కలు చూపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా మిరపకాయల ధరలు ఘాటెక్కాయి. కేజీ మేలు రకం 750 రూపాయలు పలుకుతోంది. ఇక కారం పొడి ధర అయితే బ్రాండెడ్ కారం కేజీ ప్రస్తుత ధర 810 రూపాయలు ఉంది. వంద కాయల పచ్చడి పెట్టాలంటే మూడున్నర నుండి నాలుగు కేజీల కారం అవసరం. అంటే ఒక్క కారానికే 3 వేల రూపాయలు ఖర్చవుతుంది. అలాగే ఆవపిండి కూడా మూడు కేజీల వరకూ అవసరం. కేజీ 280 రూపాయలు పలుకుతోంది. ఈ లెక్కన మూడు కేజీలకు 800 రూపాయలు అవసరం అవుతాయి. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది మామిడి కాయల పచ్చడి అంటేనే ముఖ్యంగా పేదలు, సామాన్యులు తారెత్తిపోతున్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం, కరెంట్ వైరు తగిలి కానిస్టేబుల్ మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ వర్షంలో జూబ్లీహిల్స్‌లోని చెక్‌పోస్టు వద్ద కరెంట్ వైరు తెగిపడిపోయింది. ప్రమాదవశాత్తు ఈ వైరు తాకడంతో ఓ పోలీస్ కానిస్టేబుల్ మృతి చెందినట్లు సమాచారం. సుచిత్ర, జీడిమెట్ల, సూరారం, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కూకట్‌పల్లి, బోరబండ, మోతీనగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, అమీర్‌పేట,యూసఫ్‌గూడ, పంజాగుట్ట, సోమాజీగూడ,ఖైరతాబాద్, లక్డీకాపూల్, తార్నాక, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, అంబర్‌పేట,కాచిగూడ, గోల్నాక, నల్లకుంట, విద్యానగర్,దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడి వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. పలు కాలనీల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు.

# అత్యంత భద్రత ఉన్న టాప్-5 కార్లు ఇవే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** భారతదేశంలో ఎక్కువ మంది సొంతంగా కార్లను ఉపయోగించడానికి ఇష్టపడుతున్నారు. ఈ కారణంగానే కార్ల అమ్మకాలు క్రమంగా పెరుగుతున్నాయి. అయితే కొనుగోలుదారులు ఎక్కువ సేఫ్టీ ఫీచర్స్ కలిగిన కార్లను ఎంచుకుంటున్నారు. అలాంటి వారికోసం ఆరు ఎయిర్ బ్యాగులు కలిగి తక్కువ ధరకు లభించే టాప్-5 కార్లు ఇవే. హుండాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ కారు ఇందులో డ్రైవర్, ప్యాసింజర్, సైడ్ ఎయిర్ బ్యాగులను పొందుతుంది. కావున భారతదేశంలోని అత్యంత సురక్షితమైన కార్ల జాబితాలో ఇది కూడా ఒకటిగా ఉంది. గ్రాండ్ ఐ10 నియోస్ 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి 83 హెచ్‌పి పవర్, 114 ఎన్ఎమ్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. మారుతి సుజుకికి చెందిన బాలెనొ జీటా, ఆల్ఫా ట్రిమ్లలో ఆరు ఎయిర్ బ్యాగులు ఎయిర్‌బ్యాగులను పొందుతాయి. టయోటా గ్లాంజా ఉత్తర సెఫ్టీ ఫీచర్స్ పొందుతుంది. ఇందులోని జి,వి ట్రిమ్‌లలో ఆరు ఎయిర్ బ్యాగులు ఉంటాయి. ఇందులో 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ 90 హెచ్‌పి పవర్ ఉంటాయి. డిజైన్, ఫీచర్ పరంగా ఉత్తమంగా ఉన్న బాలెనొ పనితీరు పరంగా కూడా మంచి పర్ఫామెన్స్ అందిస్తుంది. అదేవిధంగా ఆరు ఎయిర్ బ్యాగులతో లభించే హుండాయ్ ఆరా ఎస్ఎక్స్(ఒ) ట్రిమ్‌లో మాత్రమే ఆరు ఎయిర్ బ్యాగులు ఉంటాయి. మిగిలిన అన్ని వేరియంట్లు నాలుగు 113 ఎన్ఎమ్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. డిజైన్, ఫీచర్స్ పరంగా చాలా ఉత్తమంగా ఉంటుంది. మన జాబితాలో అత్యంత సురక్షితమైన కార్లలో ఒకటిగా ఆరు ఎయిర్ బ్యాగులు కలిగిన హ్యుండాయ్ ఐ20 ఒకటి. దీని ధర రూ.9.77 లక్షల నుంచి రూ.11.88 లక్షల మధ్య ఉంటుంది. ఆరు ఎయిర్ బ్యాంకులు హ్యుండాయ్ ఐ20 ఆస్టా (ఒ) ట్రిమ్‌లో మాత్రమే ఉంటాయి. ఐ20 రెండు పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్స్ పొందుతుంది. అవి 1.2 లీటర్ పెట్రోల్, 1.0 లీటర్ టర్బో పెట్రోల్, రెండూ మంచి పని తీరును అందిస్తాయి.



# ఐటిలో 65% తగ్గిన రిక్రూట్‌మెంట్

**ముంబై, ఏప్రిల్ 30:** ఐటి ఉద్యోగులకు ఈ యేడాది అంతగా కలిసి రావడం లేదు. గతేడాది సగం నుంచి మొదలైన లేఆఫ్‌లుఅంతం లేకుండా కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్క టెక్ కంపెనీలే కాకుండా వివిధ రంగాల్లోని సంస్థలు ఉద్యోగాల్లో కోతలు విధిస్తున్నాయి. ఓ పక్క లేఆఫ్‌లు, మరో పక్క నియామకాల్లో మందగమనం వెరసి ఉద్యోగార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. గంపెడు ఆశలతో చదువు పూర్తి చేసుకుని బయటకు వస్తున్న విద్యార్థులకు ఏమి చేయాలో అర్థం కావడం లేదు. మూడు టాప్ దేశీయ టెక్ కంపెనీలు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్‌లకు గత ఆర్థిక సంవత్సరం సవాలుగా ఉంది. ఆయా కంపెనీలు నియామకాలను బాగా తగ్గించాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరాలోని లక్షా 97 వేల మంది ఉద్యోగుల చేరికలు 2022-23లో దాదాపు 69వేలకు పడిపోయాయి. అంటే 65శాతం క్షీణత నమోదైంది. 2023 నాలుగవ త్రైమాసికంలో నియామకాల్లో తగ్గుదల స్పష్టంగా కనిపించింది. 2022లో ఇదే సమయంతో పోలిస్తే 98.7శాతం



క్షీణత నెలకొంది. మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్, ఇన్ఫోసిస్‌లు కేవలం 884 మంది ఉద్యోగులను మాత్రమే రిక్రూట్ చేసుకున్నాయి. గతేడాది ఇదే కాలంలో 68వేలకుపైగా సిబ్బంది కొత్తగా ఆయా కంపెనీల్లో చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. నాలుగవ త్రైమాసికంలో 821, పూర్తి యేడాదికి దాదాపు 23వేల మందిని టిసిఎస్ రిక్రూట్ చేసుకుంది. మార్చి చివరి నాటికి 20.1 శాతం అట్రిషన్ రేటు నమోదు చేసింది. ఇన్ఫోసిస్ నియామకాల్లో గతసంవత్సరం దాదాపు 50 శాతం క్షీణత కనిపించింది. 2022లోనికరంగా సుమారు 22వేల మందిని చేర్చుకుంది. రాబోయే త్రైమాసికాల్లో పరిస్థితి మెరుగుపడుతుందని ఆశిస్తోంది. హెచ్‌సిఎల్ రిక్రూట్‌మెంట్ 57శాతం పడిపోయింది. గతేడాది నాలుగవ త్రైమాసికంలో 353 మందిని నియమించుకోగా, యేడాది మొత్తంగా 17వేల మందికి ఉపాధి కల్పించింది.

# ఇన్వెస్టర్స్‌కు స్టాక్ హెచ్చరికలు

**ముంబై, ఏప్రిల్ 30:** ఒడుదుడుకులు కొనసాగినప్పటికీ దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ నెల చివరి ట్రేడింగ్ సెషన్లలో లాభాలతో తమ ప్రయాణాన్ని ముగించాయి. అయితే వచ్చే వారం అమెరికా మార్కెట్లలో జరగనున్న కొన్ని పరిణామాలు ఇండియన్ మార్కెట్లను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చని తెలుస్తోంది. ముఖ్యంగా ఫెడ్ వడ్డీరేట్లను మళ్లీ భారీగా పెంచవచ్చని తెలుస్తోంది. అయితే దీనిని తట్టుకోవడానికి అంతర్జాతీయ మార్కెట్లు సంసిద్ధంగా ఉండాల్సి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనికి తోడు ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు షేర్లు దాదాపు 50శాతం ఆవిరి కావడంతో అధికారులు ట్రేడింగ్ నిలిపివేయడం ఆందోళన కలిగిస్తోంది. బ్యాంకింగ్ రంగంలో ఈ సంక్షోభం ప్రపంచ మార్కెట్లు వణికిపోతున్నాయి. అమెరికా ఫెడ్‌తో పాటు యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కూడా వడ్డీరేట్లను దాదాపు 25 బేసిస్ పాయింట్ల మేర వచ్చే వారం పెంచనున్నట్లు తెలుస్తోంది. గడచిన 40 యేళ్ల కాలంలో ఇంత వేగంగా వడ్డీరేట్లను పెంచడం ఇదే తొలిసారి కావడంతో ఆర్థిక వ్యవస్థలో లిక్విడిటీ క్రంచ్ భారీగా పెరిగింది. అమెరికాకు చెందిన టెక్ దిగ్గజ కంపెనీలు ఉద్యోగుల తొలగింపులను కొనసాగిస్తూనే ఉండడం మరింత కష్టకాలాన్ని సూచిస్తోంది. టెక్నికల్ ఇండికేటర్లను గమనిస్తే మార్కెట్లు ఓవర్ బాట్ జోన్‌లో ఉన్నాయి. మహారాష్ట్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లకు సెలవు. అందువల్ల మార్కెట్లు నేరుగా మంగళవారం తిరిగి తెరుచుకోనున్నాయి.



# మ్యాన్‌కైండ్ ఐపిఓ లిస్టింగ్

**ముంబై, ఏప్రిల్ 30:** ప్రఖ్యాత దేశీయ ఫార్మా దిగ్గజం మ్యాన్‌కైండ్ తన తొలి పబ్లిక్ ఇష్యూని విజయవంతంగా ముగించింది. ఈ క్రమంలో ఐపిఓకి ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందన లభించడంతో 15 రెట్లుపైగా సబ్‌స్క్రైబ్ కావడంతో బలమైన నోట్‌తో ముగిం చింది. ఈ క్రమంలో ఫార్మా దిగ్గజం మే 3న షేర్ అలాట్ మెంట్ చేపట్టనుంది. ఇప్పుడు ఐపిఓలో షేర్ల కోసం అప్లై చేసిన అందరి దృష్టి దీనిపైనే ఉంది. ఈ క్రమంలో ఐపిఓ అర్హత కలిగిన సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందనను పొందింది. ఈ విభాగానికి కేటాయించినదాని కంటే 49.16 రెట్లు ఎక్కు వ బిడ్స్ వచ్చాయి. అలాగే హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్ విభాగానికి రిజర్వ్ చేసిన 3.8 రెట్లు షేర్లను కొనుగోలు చేశా రు. ఇక రిటైల్ ఇన్వెస్టర్ల విషయానికి వస్తే వారికి కేటాయిం చిన మొత్తంలో కేవలం 92శాతం మాత్రమే సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఏప్రిల్ 25 నుంచి 27 వరకు తెరచి ఉన్న ఆఫర్లో మొత్తం 42.95 కోట్ల ఈక్విటీ షేర్లకు బిడ్‌లు వచ్చా యి. సిపిపిఐబి, అబు దాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, గోల్డ్‌మన్ సాక్స్, ఫిడిలిటీ, బ్లాక్‌రాక్, సిఐఎస్, నోము రా వంటి సంస్థలు యాంకర్ రౌండ్‌లో మంచి ఆసక్తిని కనబరిచాయి. మ్యూచువల్ ఫండ్ కంపెనీలు కూడా ఇందులో పాల్గొన్నాయి. కంపెనీ ఐపిఓ బ్యాండ్ ప్రైస్‌ను ఒక్కో షేరుకు రూ.1026-1,080గా నిర్ణయించింది. రూ.4,326 కోట్ల పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ప్రమోటర్లు, ఇన్వెస్టర్ల ఆఫర్ ఫర్ సేల్ వాటాలను విక్రయించడానికి ఏర్పాటు చేసింది. అంటే తాజా ఐపిఓ నుంచి వచ్చే మొత్తం డబ్బు సదరు వాటాదారులకు మాత్రమే వెళ్లనుంది. కంపెనీకి ఐపిఓ ద్వారా ఎలాంటి నిధులు అందబోవు. అందుకే రిటైల్ ఇన్వెస్టర్లు కొంత విముఖత చూపినట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## వాణిజ్యం

# స్టాక్ మార్కెట్లకు జియో ఫైనాన్షియల్స్ !

**ముంబై, ఏప్రిల్ 30:** రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో షేర్లు కలిగిన వారికి గుడ్‌న్యూస్. త్వరలోనే జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లను లిస్ట్ చేయనున్నట్లు తెలిసింది. ఈ దీపావళి నాటికి జియో ఫైనాన్షియల్ షేర్లను లిస్ట్ చేయనున్నట్లు తాజాగా తెలిసింది. ప్రస్తుతం ఇది చాలా చిన్నస్థాయిలోనే వ్యాపారం నిర్వహిస్తోంది. కాకపోతే ముఖేష్ అంబానీ ఏ వ్యాపారంలో అయినా అగ్రస్థానంలో ఉండాలని కోరుకుంటారు. అందుకే ప్రస్తుతం రిలయన్స్‌లో భాగంగా ఉన్న దీన్ని వేరు చేసి మార్కెట్లో లిస్ట్ చేయాలని భావిస్తున్నారు. ప్రతి ఒక్క రిలయన్స్ షేరు ఉన్న వారికి ఒక జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేరు కేటాయించి, మార్కెట్లో లిస్ట్ చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ లోగడే ప్రకటించింది. కాకపోతే అది ఎప్పటిలోగా అన్నది తెలియచేయలేదు. తాజాగా వినిపిస్తున్న సమాచారం మేరకు అక్టోబరు లోపే దీన్ని లిస్ట్ చేయవచ్చని తెలుస్తోంది. జియో లిస్టింగ్ తర్వాత రుణాలు, ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్స్ తదితర సేవల ద్వారా మార్కెట్లో పెద ఎత్తున దూసుకుపోవాలన్న వ్యూహంతో పావులు కదుపుతున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. టెలికంలో జియో విప్లవం సృష్టించిన మాదిరే, జియో ఫైనాన్షియల్ ద్వారా ఆర్థిక సేవల మార్కెట్లోనూ చొచ్చుకు పోవాలనే వ్యూహంతో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.

# లోన్ యాప్స్‌పై గూగుల్ యాక్షన్ షురూ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** దేశంలో ఇటీవల సంచలనం సృష్టించిన కేసుల్లో లోన్ యాప్స్ ఒకటి. పేద, మధ్య తరగతి ప్రజలతో పాటు స్టూడెంట్స్‌ను టార్గెట్‌చేసి పెద్దఎత్తున జరిగిన మోసాలు గతంలో వెలుగుచూశాయి. చైనాకు చెందిన పలు కంపెనీలు ఈ యాప్స్ వెనుక ఉండి చట్ట విరుద్ధంగా పెద్ద మొత్తంలో వడ్డీల వసూళ్లకు పాల్పడ్డాయి. ఎట్టకేలకు ఈ కేసుకు ఆయా ప్రభుత్వాలు కొంతమేరకు కళ్లెం వేయగలిగాయి. దీనికి గూగుల్ కూడా సహకారం అందించింది. టెక్ దిగ్గజం గూగుల్ 2022లో భారతదేశంలో 3,500 కంటే ఎక్కువలోన్ యాప్‌లపై చర్యలు తీసుకుంది. నిబంధనలను ఉల్లంఘించినందుకు వాటిని ప్లే స్టోర్ నుంచి తొలగించింది. ఈ విషయాన్ని ఆ కంపెనీ ఓ బ్లాగ్‌లో వెల్లడించింది. అదే యేడాది 14 లక్షల 30వేల యాప్‌లు గూగుల్ ప్లే స్టోర్‌లో విడుదల కాకుండా నిరోధించింది. 200 మిలియన్ డాలర్ల కంటే విలువైన మోసం, అనుమానాస్పద లావాదేవీలతో కూడిన లక్షా 73వేల ఖాతాలను నిషేధించినట్లు అందులో పేర్కొంది. గూగుల్ తన విధానాలను క్రమం తప్పకుండా సవరిస్తోందని ప్రక్రియలను సమీక్షిస్తూ నిరంతర అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తుందని బ్లాగ్‌లో పేర్కొంది. 2023లో ప్రకటనలు మరియు గోప్యతకు సంబంధించి కఠినమైన నియమాలను రూపొందిస్తున్నట్లు



తెలిపింది. అయితే గతేడాది అక్టోబర్‌లో ఆండ్రాయిడ్ మొబైల్ పరికరాలకు సంబంధించిన పోటీ వ్యతిరేక పద్ధతులకు మరియు పే స్టోర్ ఆధిపత్య స్థానాన్ని దుర్వినియోగం చేసినందుకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ) టెక్ దిగ్గజంపై రెండు జరిమానాలు విధించింది. తన ప్రవర్తనను మార్చుకోవాలని కూడా ఆదేశించింది. స్మార్ట్ మొబైల్ పరికరాల కోసం లైసెన్స్ పొందే ఆపరేటింగ్ సిస్టమ్స్ మార్కెట్‌లలో, ఆండ్రాయిడ్ స్మార్ట్ మొబైల్ ఒఎస్ యాప్ స్టోర్‌ల మార్కెట్‌లో దేశంలో గూగుల్ ఆధిపత్యం చెలాయించినట్లు సిసిఐ తెలిపింది. యాప్ డెవలపర్‌లు తమ క్రియేషన్స్, ఇన్నోవేషన్‌లను మోనటైజ్ చేయడానికి, యాప్‌లో డిజిటల్ సేవలను విక్రయించడం ముఖ్య సాధనంగా ఉంటుందని కమిషన్ వెల్లడించింది.

# చివరి బంతి వరకూ ఉత్కంఠభరితంగా మ్యాచ్



## లాస్ట్‌బాల్‌తో పంజాబ్‌కింగ్స్ గెలుపు

## నాలుగు వికెట్ల తేడాతో సీఎస్కే ఓటమి

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో మరో మ్యాచ్ అభిమానుల్ని ఉత్కంఠకు గురిచేసింది. చెన్నైలోని చేపాక్ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన ఈమ్యాచ్‌లోచెన్నై సూపర్‌కింగ్స్‌పై చివరి బంతికి పంజాబ్‌కింగ్స్ గెలిచింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు వికెట్ల నష్టానికి 200 పరుగులు చేయగా లక్ష్యాన్ని చివరి బంతికి పంజాబ్‌కింగ్స్ ఆరువికెట్ల నష్టానికి 201 పరుగులతోఛేదించింది. సీజన్‌లో ఎనిమిదవ మ్యాచ్ ఆడిన పంజాబ్‌కి ఇది నాలుగో విజయం అయితే చెన్నై సూపర్‌కింగ్స్‌కి మూడో ఓటమి. 201 పరుగుల ఛేదనలో పంజాబ్‌కింగ్‌స మొదటినుంచి దూకుడుగా ఆడింది.ఓపెనర్లు శిఖర్‌ధావన్ 28 పరుగులు ప్రభసిమ్రాన్‌సింగ్ 42పరుగులు తొలివికెట్‌కి 50 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. తర్వాత వచ్చిన లివింగ్ స్టోన్ 40 పరుగులుచేసాడు. మిడిల్ ఓవర్లలో భారీ సిక్సర్లు బాదాడు. శామ్‌కరన్ 29పరుగులుచేయగా జితేశ్ శర్మ 21పరుగులుచేసాడు. బంతులు.పరుగులమధ్య అంతరం తగ్గించేలా హిట్టింగ్‌చేసారు. చివరిలో పంజాబ్ విజయానికి ఆరుబంతుల్లో తొమ్మిది పరుగులు అవసరం అయ్యాయి. ఈ దశలో చివరి ఓవర్‌వేసిన పతిరన బౌలింగ్‌లో జాగ్రత్తగా ఆడిన షారూక్‌ఖాన్ రెండుపరుగులతో నాటౌట్‌గా నిలతిచాడు. సికిందర్ రజా 13 పరుగులుచేసినా నాటౌట్‌గానే నిలిచాడు. వరుసగా ఒకటి, ఎల్‌వన్, రెండు, రెండు మూడు చొప్పున పరుగులుచేసి పంజాబ్‌కు గెలుపును తెచ్చారు. చివరి బంతికి మూడు పరుగులు అవసరం కాగా బ్యాక్‌వర్డ్ స్క్వేర్‌లెగ్ దిశగా బంతిని హిట్‌చేసినరజా షారూ క్‌తోకలిసి చకచకా మూడుపరుగులు చేసాడు. ఆ బంతిని చెన్నై ఫీల్డర్ తీక్షణ బౌండరీ వరకూ వెంటాడుతూ వెళ్లాడు. మ్యాచ్‌లో అంతకుముందు టాస్ గెలిచిన చెన్నై మొదట బ్యాటింగ్ చేసింది. జట్టు ఓపెనర్ దేవాన్ కాన్వె 92 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. చివరిలోక్రీజులోకి వచ్చిన ధోనీ 13 పరుగులేచేసి నాటౌట్‌గా నిలిచాడు. చివరి రెండు బంతులకు సిక్స్‌లు కొట్టాడు. దాంతో చెన్నై 200 పరుగు లమార్క్‌ని చేరుకోగలిగింది. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్, కరన్, రాహుల్ ఛాహర్, సికిందర్‌రజా ఒక్కో వికెట్ తీసారు. 19 ఓవర్లు ముగిసేసరికి పంజాబ్‌కింగ్స్ ఆరువికెట్లకు 192 పరుగులుచేసింది. విజయం కోసం ఆరుబంతుల్లో తొమ్మిదిపరుగులుచేయాలి. చివరి ఓవర్ వేయడానికి జూనియర్ మలింగపతిరణ వచ్చాడు. తొలి బంతికి సికిందర్‌సింగిల్ తీసాడు. రెండో బంతి యార్కర్‌వేయగా భారీ షాట్ ఆడటంతటో షారూఖ్‌ఖాన్ విఫలం అయ్యాడు. లెగ్‌బైరూపంలో ఒకే పరుగు వచ్చింది.మూడో బంతిని స్లోగా వేయడంతో రజా షాట్ కొట్టలేదు. దాంతోమూడో బంతిక ఇపరుగురాలేదు. ఈ సమయంలో మూడు బంతులకు ఏడుపరుగులు అవసరం అవుతుంది. నాలుగు,ఐదు బంతులకు రెండేసి పరుగులుసాధించడంతో చివరి బంతికి విజయం కోసం పంజాబ్ మూడుపరుగులుచేయాలి. ఈసమయంలో పతిరణ షార్ట్‌బాల్‌వేయగా స్క్వేర్‌లెగ్‌దిశగా ఆడిన సికిందర్‌రజా మూడు పరుగులుపూర్తిచేసి పంజాబ్‌కింగ్స్‌కు సూపర్‌విక్టరీని తెచ్చాడు. ఇక ఈ మ్యాచ్‌లో ధోనీ ధనాధన్‌ప్రదర్శన చేసాడేఉ. 20 ఓవర్ తొలి బంతికి రవీంద్రజడేజా ఔట్ అయ్యాక వచ్చిన ధోనీ తొలతిబంతికి పరుగులు చేయలేదు. రెండోబంతికి సింగిల్, చివరిలో రెండు బంతులు బ్యాటింగ్‌చేసే ఛాన్స్‌రాగా సిక్సర్లు మోగించాడు. శామ్‌కరణ్ వేసిన షార్ట్‌పిచ్‌బాల్‌ను పాయింట్ దిశగా సిక్సర్ బాదిన ఆతడు చివరి బంతిన ఇమిడ్‌వికెట్‌మీదుగా భారీ సిక్సర్ సాధించాడు. దాంతో సీఎస్కే 20 ఓవర్లలో 200 పరుగులు రాబట్టింది.

# పవర్‌ప్లేలో హిట్టింగ్ చేయాల్సిందే!

## మరో 15 పరుగులుచేస్తే మెరుగయ్యేది: ధోనీ

**చెన్నై:** బ్యాటింగ్‌లో పది పదిహేను పరుగులు తక్కువ చేయడమే తమ ఓటమిని శాసించిందని చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ చెప్పాడు. పంజాబ్‌కింగ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే నాలుగు వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. ఈమ్యాచ్ తర్వాత తమ ఓటమికి గల కారణాలను ధోనీ వెల్లడించాడు. పవర్‌ప్లేలో తమ బౌలర్లుమెరుగ్గా బౌలింగ్‌చేయాల్సిందన్నాడు. విజయం కోసం అన్నివిధాలుగా సిద్ధం కావాల్సిన అవసరం ఉందని, బ్యాటింగ్ చివరి ఓవర్‌లో పదినుంచి 15 పరుగులు అదనంగాచేయాల్సి ఉందని, అపుడు మా బౌలింగ్‌కు రక్షణ లభించేదనిన స్లో బాల్స్ గ్రిప్ అయ్యాయని, మా బ్యాటర్లు నిలకడగా పరుగులుచేస్తున్నారని అన్నాడు. ఒకటిరెండు బ్యాడ్ ఓవర్లు దొరికి ఉంటే పరిస్థితులకు తగ్గట్లు సరైన బౌలింగ్‌చేయలేదని, సరైన ప్రదేశాల్లో బంతిని హిట్‌చేయలేదన్నాడు. జట్టులో ఉన్న సమస్య తెలుసుకోవాల్సి ఉందని, ప్రణాళిక తప్పా లేదా అమలుచేయడంలో వైఫల్యమా అన్నది గుర్తించాలని, పతిరణ అద్భుతంగా బౌలింగ్‌చేసాడని, పవర్‌ప్లేలోనే కట్టుదిట్టంగా బౌలింగ్ చేయాల్సి ఉందని ధోనీ వ్యాఖ్యానించాడు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14